అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 29-12-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 358 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

ప్రియాంకపై ఈడీ గురి



మనీలాండరింగ్ కేసులో తొలిసారి సోనియా కుమార్తె పేరు

న్యూఢిల్లీ : ఎన్నారై వ్యాపారవేత్త సి.సి థంపీతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తొలిసారిగా కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ పేరును ప్రస్తావించింది. ఈ కేసుకు సంబంధించి గతంలో చార్జ్‌షీట్‌లో ఆమె భర్త రాబర్ట్ వాద్రా పేరును ఈడీ పేర్కొన్నది. "కాంగ్రెస్ ...13లో



డబుల్ ఇంజిన్ అంటే అదానీ..ప్రధానే

రాహుల్ ప్రశ్నించగానే అదానీ ఇంజిన్ షెడ్డుకు పోయింది

- 'భారత్ న్యాయ్ యాత్ర'తో ప్రధాని ఇంజిన్ కూడా పని చేయదు
- మోడీ మెడిసిన్‌కు ఎక్స్‌పైరీ డేట్
- ఆ మందు అస్సలు పని చేయదు : నాగ్‌పూర్ కాంగ్రెస్ ఆవిర్భావ సభలో సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'ప్రతి మందుకూ ఒక ఎక్స్‌పైరీ డేట్ ఉంటుంది. అదేవిధంగా ప్రధాని మోడీ అనే మెడిసిన్‌కు కూడా ఎక్స్‌పైరీ డేట్ అయిపోయింది. రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ మెడిసిన్ ఈ దేశంలో పని చేయదు' అని టీపీసీసీ అధ్యక్షులు, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ 139వ ఆవిర్భావ సభకు హాజరైన రేవంత్ బీజేపీపై నిప్పులు చెరిగారు. నరేంద్ర మోడీ ఎప్పుడూ 'చప్పన్ ఇంచ్ ఛాతీ' అని గొప్పలు చెప్పుకుంటారని, కానీ ఆయన నేతృత్వంలో నడుస్తున్న లోక్‌సభలోనే అగంతకులు ప్రవేశించి హంగామా చేస్తుంటే, ఏమి చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. 'మోడీ జీ....రేపు ఎర్రకోట మీద కాంగ్రెస్ జెండా ఎగరకుండా ఆపడం మీతరం కాదు' అని హెచ్చరించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అదానీ, ప్రధాని తప్ప మరేమీకాదన్నారు. రాహుల్ గాంధీ ఒక్కసారి లోకసభలో ప్రశ్నించగానే అదానీ ఇంజిన్ ఆగిపోయిందన్నారు. రిపేర్ కోసం షెడ్డుకు పోయిందని విమర్శించారు. రాహుల్ ఈ సారి మణిపూర్ నుంచి ముంబాయి వరకు చేపడుతున్న భారత్ న్యాయ్ యాత్రతో ప్రధాని ఇంజిన్ కూడా పని చేయబోదని హెచ్చరించారు. ఆయన చేపట్టే యాత్రతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ...13లో

ఇది ప్రజా ప్రభుత్వం

మా పార్టీలోకి వస్తేనే ఇల్లు ఇస్తామని బెదిరించం



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క

- రాష్ట్ర సంపదను ప్రజలకు అంకితం చేస్తాం
- పథకాల అమల్లో రాజకీయ వివక్ష పాటించం
- అందరికీ ఆరు గ్యారంటీలు ఇస్తాం : డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో ప్రజాపాలన ప్రారంభం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి/ అబ్దుల్లాపూర్‌మెట్

'తమది ఒక వర్గానికో, ఒక వ్యక్తికో సంబంధించిన ప్రభుత్వం కాదు. దొరల ప్రభుత్వం కాదు. మా పార్టీలోకి వస్తేనే ఇల్లు ఇస్తామని బెదిరించే ప్రభుత్వం కాదు. ప్రజల చేత.. ప్రజల కోసం అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం ఇది. రాష్ట్ర సంపదను ప్రజలకు అంకితం చేస్తాం. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజకీయ పక్షపాతమూ పాటించబోం. అర్హులైన ప్రతి ఒక్కరికీ 6 గ్యారెంటీలు కచ్చితంగా అందిస్తాం' అని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామపంచాయతీ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన అభయ హస్తం" ఆరు గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రాష్ట్ర సంపదను ప్రజలకు అంకితం చేసి తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించడమే ప్రజాపాలన ఉద్దేశమని చెప్పారు. గడిచిన దశాబ్ద కాలంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదని అన్నారు. డబుల్ బెడ్రూం ...3లో

దరఖాస్తుదారులందరికీ రశీదు..నెంబర్

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. లబ్దిదారులు ఈ వారం రోజుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా వార్డుల్లో అధికారులకు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు మాట్లాడుతూ.. కుటుంబం నుంచి ఒకే దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించి, రసీదు పొందాలని చెప్పారు. రేషన్ కార్డు ఉంటేనే దరఖాస్తు చేయాలనే నిబంధన లేదు, ఆధార్ కార్డ్ జిరాక్స్ పెట్టి కూడా అప్లై చేసుకోవచ్చని, వదంతులు నమ్మొద్దని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ రశీదు, దరఖాస్తు నెంబర్ భద్రపరచుకోవాలని సూచించారు.

ఒక్కరోజే 702 కేసులు

24 గంటల వ్యవధిలో కోవిడ్‌తో ఆరు మరణాలు

- భారత్‌లో కరోనా ఉధృతి

న్యూఢిల్లీ : భారత్‌లో కరోనా పంజా విసురుతోంది. కేసుల సంఖ్యా పెరుగుతోంది. గురువారం ఒక్కరోజే 702 కరోనా కేసులు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ గురువారం నివేదికలో పేర్కొంది. యాక్టివ్ కేసుల సంఖ్య 4,097కి పెరిగింది. 24 గంటల వ్యవధిలో ఆరు కొత్త మరణాలు నమోదవ్వగా, మహారాష్ట్ర నుంచి ఇద్దరు, కర్నాటక, కేరళ, పశ్చిమబెంగాల్, ఢిల్లీలో ఒక్కొక్కరు చొప్పున చనిపోయారని తెలిపింది.

కొత్త వేరియంట్..వాతావరణ మార్పులతో..

డిసెంబర్ 5 వరకు కేసులు రెండంకెలకు పడిపోయాయని, అయితే కొత్త వేరియంట్ , చల్లని వాతావరణ పరిస్థితుల కారణంగా కేసుల సంఖ్య గణనీయంగా ...13లో

ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ పరీక్షలు

మార్చి 19 వరకు నిర్వహణ

- ఫిబ్రవరి 1 నుంచి ప్రాక్టికల్స్
- అదేనెల 19న పర్యావరణ విద్య పరీక్ష
- టైంటేబుల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వార్షిక పరీక్షలు-2024, ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభమవుతాయి. ఈ పరీక్షలు మార్చి 19 వరకు జరుగుతాయి. జనరల్‌తోపాటు ఒకేషనల్ విద్యార్థులకూ ఇదే షెడ్యూల్ వర్తించనుంది. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 18 వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు ఫిబ్రవరి 29 నుంచి మార్చి 19 వరకు నిర్వహిస్తారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా గురువారం పరీక్షల షెడ్యూల్ ...3లో



దేశ రక్షణే మా ధ్యేయం

కేవలం పదిమంది పెట్టుబడిదారుల కోసమే మోడీ సర్కార్

- పేదల ఆకలి,హక్కులు ఈ సర్కారుకు పట్టవు
- 2024 ఎన్నికల్లో బీజేపీని నిలువరిస్తాం..
- యుద్ధాలు ఆపకపోతే ఆర్థిక మాంద్యం : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

ప్రజాస్వామిక రక్షణ, పౌరహక్కుల కోసం 'ఇండియా' కూటమితో కలిసి 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ గెలుపును అడ్డుకుంటామని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ అధ్యక్షతన సీపీఐ(ఎం) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పాలనలో ఈ దేశంలో 15 నుంచి 20 మంది పెట్టుబడుదారుల ఆస్తులు 16 లక్షల కోట్లకు పెరిగాయన్నారు. అదానీ, రిలయన్స్ పెట్టుబడుదారులు ...13లో



విజయ్‌కాంత్ కన్నుమూత

- నటుడిగానూ, రాజకీయాల్లోనూ తనదైన ముద్ర
- ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

వివరాలు 14లో..

పని చేస్కోండి..

లీకులొద్దు..వ్యతిరేకంగా మాట్లాడొద్దు



- విభేదాలతో అసెంబ్లీ ఎన్నికల్లో నష్టపోయాం..సిట్టింగ్ ఎంపీలకే సీట్లు : బీజేపీ ముఖ్యనేతల అంతర్గత సమావేశంలో అమిత్‌షా దిశానిర్దేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో బీజేపీ ముఖ్య నేతల మధ్య జరుగుతున్న కోల్డ్‌వార్‌పై కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్‌షా ఆగ్రహం వ్యక్తం చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లోని నోవాటెల్ హోటల్‌లో బీజేపీ అగ్రనేతలతో అమిత్‌షా ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికలపై సమీక్షించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎలా పనిచేయాలనే దానిపై దిశానిర్దేశం చేశారు. ఇటీవల సోషల్‌మీడియాలో నేతల మధ్య జరిగిన పోస్టుల వార్‌పై ఆరా తీసి మందలించినట్టు విశ్వసనీయ సమాచారం. ఈటల, బండి, మరికొందరు సీనియర్లకు ఈ సందర్భంగా ఆయన క్లాస్ పీకినట్టు తెలిసింది. నేతల మధ్య విభేదాల వల్లనే అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్రంగా నష్టపోయామనీ, దీనివల్ల 14 శాతం ఓట్లు, ఎనిమిది సీట్లకే పరిమితమయ్యామని మందలించారని ప్రచారం జరుగుతున్నది. ఇకపై నేతలెవ్వరూ పార్టీకి సంబంధించిన ఇంటర్నల్ విషయాలు లీకులివ్వొద్దని ఆదేశాలిచ్చారు. క్రమశిక్షణ దాటితే ఎంతటి ...13లో

దేశమంతటా జనజాగరణ్

- జనవరి 10 నుంచి 20 వరకు ప్రచారోద్యమం 13లో..
- గణతంత్ర దినోత్సవం సందర్భంగా 500 జిల్లాల్లో ట్రాక్టర్ పరేడ్
- ఎంఎస్పీ, రుణమాఫీ, విద్యుత్ బిల్లు రద్దుకు పోరాటాలు తీవ్రతరం : సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు


మళ్లీ స్పైవేర్ నిఘా

రాజకీయ ప్రత్యర్థులు, పాత్రికేయులు, మానవ హక్కుల కార్యకర్తలపై నిఘా పెట్టేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం పెగాసస్ స్పైవేర్‌ను ప్రయోగిస్తోందంటూ గతంలో తీవ్రమైన ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. అయితే వీటిని కేంద్రం అప్పట్లో కొట్టిపారేసింది. అయితే తాజాగా మరోసారి ప్రభుత్వం ఈ తరహా చర్యలకు పాల్పడిందని అమ్నెస్టీ ఇంటర్నేషనల్, వాషింగ్టన్ పోస్ట్ సంయుక్తంగా జరిపిన పరిశోధనలో బయటపడింది. ప్రజాదరణ కలిగిన ఇద్దరు పాత్రికేయులను పెగాసస్ స్పైవేర్ ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం లక్ష్యంగా చేసుకున్నదని ఆ పరిశోధనలో తేలింది. పరిశోధనకు సంబంధించిన నివేదికను గురువారం విడుదల చేశాయి.



సీనియర్ పాత్రికేయులపైనే గురి

- జాబితాలో 'వైర్' వ్యవస్థాపక సంపాదకులు
- అదానీపై వార్తలు అందించే పాత్రికేయులు కూడా...
- మోడీ ప్రభుత్వ నిర్వాకంపై అమ్నెస్టీ నివేదిక



న్యూఢిల్లీ : మోడీ ప్రభుత్వం వచ్చాక..మీడియాపై ఉక్కుపాదం మోపుతోంది. కార్పొరేట్ మీడియాను ప్రోత్సహిస్తూ..తమకు వ్యతిరేకం గా వార్తలు రాసే పత్రికల్ని టార్గెట్ చేస్తోందన్నట్టు బహిర్గతమవుతోంది. తాజాగా పెగాసెస్ స్పైవేర్‌ను ప్రయోగించి..అదానీకి వ్యతిరేకంగా వార్తలు రాసే పాత్రికేయులపై నిఘా పెట్టింది.'ది వైర్' పోర్టల్ వ్యవస్థాపక సంపాదకుడు సిద్ధార్థ వరదరాజన్, 'ది ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్' (ఓసీసీఆర్‌పీ)కు చెందిన ఆనంద్ మంగ్నాలేలకు చెందిన ఐఫోన్లలో అక్టోబర్‌లో స్పైవేర్‌ను అమర్చారని, ఇందుకోసం గుర్తు తెలియని ప్రభుత్వ సంస్థను వాడుకున్నారని అమ్నెస్టీ తెలిపింది. ఇజ్రాయిల్‌లో రూపుదిద్దుకున్న పెగాసస్‌ను వరదరాజన్‌కు వ్యతిరేకంగా ఉపయోగించడం ఇది రెండోసారి. 2021లో సైతం పలువురు పాత్రికేయులతో పాటు వరదరాజన్‌పై కూడా ప్రభుత్వం నిఘా పెట్టి, ఆయన ఫోన్‌లో పెగాసస్ స్పైవేర్‌ను అమర్చింది. కాగా ప్రధాని మోడీకి సన్నిహితుడైన అదానీ వ్యాపార కార్యకలాపాలపై పరిశోధన జరుపుతున్నందునే మంగ్నాలేని లక్ష్యంగా చేసుకున్నారని వాషింగ్టన్ పోస్ట్ పత్రిక తెలిపింది.

అమ్నెస్టీ ఏం చెప్పింది?

'ఆగస్ట్ 23న అదానీకి ...13లో

హెచ్‌ఎండీఏకు నోటీసులు

నవతెలంగాణ-హైదరాబాద్

హైదరాబాద్‌లోని రామాంతపూర్‌లో గల 25 ఎకరాల విస్తీర్ణంలోని పెద్దచెరువు ఎఫ్‌టీఎల్‌ను ఖరారు చేసేందుకు ఇంకెంత కాలం కావాలని ప్రభుత్వ అధికారులను హైకోర్టు ప్రశ్నించింది. రామాంతపూర్ పెద్దచెరువును డంపింగ్ యార్డుగా మారుస్తున్నారనీ, దీని వల్ల నీటి కాలుష్యం ఏర్పడుతుందని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కె.ఎల్ వ్యాస్ 2005లో రాసిన లేఖను హైకోర్టు పిల్‌గా భావించి విచారణ చేస్తోంది. పదేండ్లు కావస్తున్నా ఆఫీసర్లు ఎఫ్‌టిఎల్‌ను నిర్ధారణ చేయకపోవడంతో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. తమ జాప్యం లేదంటూ ప్రభుత్వ శాఖలు ఆరోపణలు చేసుకోవడం శోచనీయమని వ్యాఖ్యానించింది. హెచ్‌ఎండీఏ, ప్రయివేట్ వ్యక్తులను ప్రతివాదులుగా చేర్చింది. వాళ్లందరికీ నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని చీఫ్ జస్టిస్ అలోక్ అరథే, జస్టిస్ అనిల్ కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది.



అటవీ భూముల హక్కుల వివాద కేసులో నోటీసులు

రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని సర్వే నెం. 222/1 నుంచి 222/20 దాకా ఉన్న 383 ఎకరాల అటవీ భూముల హక్కుల వివాదం వ్యాజ్యంలో ప్రయివేటు వ్యక్తులు మహ్మద్ సిరాజుద్దీన్ సహా ఎనిమిది మందికి హైకోర్టు నోటీసులిచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించిన చీఫ్ జస్టిస్ అలోక్ అరథే, జస్టిస్ అనిల్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. మహేశ్వరంలోని 383 ఎకరాల భూమి విషయంలో అటవీ శాఖ జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను సిరాజుద్దీన్ ఇతరులు హైకోర్టులో సవాల్ చేశారు. ముస్లిం ముంతకాబ్ ద్వారా కుటుంబ వారసత్వంగా భూమి వచ్చిందనీ, 1954-55 ఖాస్రా పహాణిలోను, ఇటీవల వచ్చిన ధరణిలోనూ ప్రయివేటు వ్యక్తులకే హక్కులున్నాయని గతంలో సింగిల్ జడ్జి తీర్పు చెప్పారు. ఆ భూములపై హక్కులు ప్రయివేటు వ్యక్తులైన సిరాజుద్దీన్ మరో ఏడుగురికి చెందుతాయనీ, భూసేకరణ చట్టం ప్రకారం పరిహారంగానీ, ప్రత్యామ్నాయ భూమినిగానీ ఇవ్వాలని డీఎఫ్‌ఓ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. దీనిని రద్దు చేయాలంటూ అటవీ శాఖ దాఖలు చేసిన అప్పీల్‌ను బుధవారం డివిజన్ బెంచ్ విచారించింది. 50 ఏండ్లుగా అటవీ శాఖ స్వాధీనంలోనే భూములున్నాయని పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదించారు. సింగిల్ జడ్జి తీర్పు అమలును నిలిపివేయాలని కోరారు. దీనిపై హైకోర్టు యధాతథస్థితి ఉత్తర్వులు జారీ చేయబోయింది. ఈలోగా ప్రయివేటు వ్యక్తుల తరపు సీనియర్ న్యాయవాది వి.రవీందర్‌రావు కల్పించుకుని భూములు అటవీ శాఖ ఆధీనంలో ఉన్నాయనీ, వాటిని మార్చబోమని హామీ ఇచ్చారు. దీంతో మధ్యంతర ఉత్తర్వులు జారీ వ్యవహారంపై కౌంటర్ దాఖలు చేయాలని ఇరుపక్షాలను ఆదేశించింది. విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

కోర్టుకు హాజరైన కలెక్టర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని చెరువుల ఆక్రమణల తొలగింపు. ఇతర అంశాలపై తామిచ్చిన ఉత్తర్వులు అమలు చేయకపోవడానికి కారణాలు వివరించాలన్న గత ఉత్తర్వుల మేరకు హైదరాబాద్ కలెక్టర్ డి.అనుదీప్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ హైకోర్టు హాజరయ్యారు. చెరువు ఆక్రమణలపై నివేదిక సమర్పించడంలో ఆలస్యమైనందుకు వారిద్దరూ బేషరతుగా క్షమాపణలు చెప్పారు. వేరే కారణాల వల్ల విచారణకు హాజరు కాలేకపోతున్నట్టు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అఫిడవిట్ దాఖలు చేశారు.

ఇందుకు అనుమతిచ్చిన హైకోర్టు తదుపరి విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. మిగిలిన ఇద్దరు అధికారులు తదుపరి విచారణకు హాజరుకానక్కర్లేదని చెప్పింది. రెండు జిల్లాల్లోని దుర్గం చెరువు, సున్నం చెరువు, పిరావడిగూడ పెద్దచెరువు, దుండిగల్ దామరచెరువు, గంగారాం పెద్దచెరువు నానక్‌రాంగూడ సమీపంలోని మేడికుంట చెరువు. ఉప్పల్‌లోని నల్లచెరువు హస్మతి పేట చెరువు, ఎల్బీనగర్ బైరామల్‌గూడ చెరువు, పీర్జాదిగూడ చెరువు. శేరిలింగంపల్లి. నల్లగండ చెరువు, గౌలిదొడ్డ చెరువు, దుండిగల్ అంభీర్ చెరువుల్లో ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవటం లేదంటూ 2007లో హైకోర్టుకు లేఖ అందింది. దీనిని పిల్‌గా పరిగణించిన కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరథే, జస్టిస్ అనిల్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం మరోసారి విచారణ చేపట్టింది. తదుపరి విచారణను జనవరి 22కి వాయిదా వేసింది.

గతంలో హైకోర్టు ఆదేశాల మేరకు కోర్టు కమిషనర్‌గా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదిక సమర్పించారు. ఆ నివేదిక ప్రకారం ఎలాంటి చర్యలు తీసుకున్నదీ అధికారులు వివరించకపోవడంతో ధర్మాసనం గతంలో ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఎఫ్‌టీఎల్ నిర్ధారణతోపాటు సరిహద్దులను ఖరారు చేయాలంది. సరిహద్దు రాళ్లను ఏర్పాటు చేయాలని చెప్పింది. రంగారెడ్డి, హైదరాబాద్ కలెక్టర్లు జీహెచ్‌ఎంసీ కమిషనర్లతో కలిసి సంయుక్త నివేదిక సమర్పించాలని 2013లో మరోసారి అదేశించింది. తాజాగా జరిగిన వాదనల తర్వాత ఆక్రమణల తొలగింపు చర్యల నివేదిక పరిశీలన కోసం విచారణను వచ్చే నెల 22వ తేదీకి వాయిదా వేసింది.

సమాచార కమిషనర్ల నియామక కేసు విచారణ వాయిదా

రాష్ట్ర ప్రభుత్వం మారిన నేపథ్యంలో సమాచార హక్కు కమిషనర్ల నియామకానికి కొత్త కమిటీ ఏర్పాటు చేయాల్సి ఉందనీ, అందువల్ల ఆరు వారాల గడువు కావాలని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును కోరింది. సమాచార హక్కు ప్రధాన కమిషనర్‌తో పాటు ఆరుగురు కమిషనర్ల నియామకం చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం.పద్మనాభరెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.

దీనిపై చీఫ్ జస్టిస్ అలోక్ అరాదే, జస్టిస్ జె అనిల్ కుమార్లతో కూడిన ధర్మాసనం విచారించింది. ప్రధాన సమాచార కమిషనర్ పదవికి 40, కమిషనర్ల పోస్టులకు 273 చొప్పున దరఖాస్తులు వచ్చాయనీ, అవన్నీ పరిశీలనలో ఉన్నాయని ప్రభుత్వం చెప్పింది. ఆరు వారాలపాటు వాయిదా వేయాలని కోరడంతో అందుకు హైకోర్టు అనుమతిచ్చింది.

కాంగ్రెస్ గూండాలపై చర్యలు తీసుకోవాలి : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సురేష్ యాదవ్‌పై దాడి చేసిన కాంగ్రెస్ గూండాలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు డీజీపీని ఉద్దేశించి ఆయన ట్వీట్ చేశారు. హామీ ఇచ్చి దళిత బంధు విడుదల చేయని కాంగ్రెస్‌ను ప్రశ్నిస్తే, సిగ్గులేకుండా సురేష్ యాదవ్‌పై దాడి చేశారని తెలిపారు. గురువారం సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆస్పత్రిలో సురేష్ యాదవ్‌ను పరామర్శించారనీ, త్వరలోనే తాను తుంగతుర్తిని సందర్శించి సురేష్‌తో సమావేశమవుతానని కేటీఆర్ తెలిపారు.

ఫామ్ నెం. యుఆర్‌సి-2

సదరు యాక్ట్‌లోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటనకు సంబంధించి ఇస్తున్న ప్రకటన

(కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374 (బి) మరియు కంపెనీస్ (అథారైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1)ను అనుసరించి)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 366 యొక్క ఉప-సెక్షన్ (2)ను అనుసరించి కంపెనీల చట్టం, 2013 యొక్క చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), మానేసర్ యొక్క రిజిస్ట్రార్ వారికి ఇప్పటి నుంచి 15రోజుల తర్వాత మరియు ముప్పై రోజుల గడువు ముగియక ముందు భాగస్వామ్య సంస్థ అయినటువంటి మరియు పరిమిత వాటాలను కల్గివున్న మెసర్స్ సెవెన్ ఎగ్రైన్ గ్లోబల్ ఎల్ఎల్‌పి వారు దరఖాస్తు చేసుకోవాలని భావిస్తున్నారు.

2) ఎల్ఎల్‌పి యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా చూపబడినవి: వెజిటబుల్ మరియు జంతువుల ఆయిల్స్ తయారీ, కొవ్వులు మరియు పంటల ఉత్పత్తి తదితరమైనవి వాణిజ్య నిర్వహణలో భాగంగా నిర్వహించాలి.

3) ప్రతిపాదిత డ్రాఫ్ట్ మెమోరాండమ్ మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌ను కంపెనీ యొక్క కార్యాలయ చిరునామాలో తనిఖీ చేసుకోవచ్చును. చిరునామా: ఫ్లాట్ నెం.207(డి-71), సైనిక్‌పురి, మల్కాజ్‌గిరి, తిరుమలగిరి, హైదరాబాద్-500094, తెలంగాణ.

4) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఈ దరఖాస్తుకు సంబంధించి అభ్యంతరాలున్న ఎవరైనా వ్యక్తి ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి ఇరవై ఒక (21) రోజుల్లోపు రిజిస్ట్రార్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఎ), ప్లాట్ నెం.6,7, 8, సెక్టర్ 5, ఐఎంటి, మానేసర్, గుర్గ్రామ్, హర్యానా-122050 చిరునామాకు లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరాలను తెలియజేయవచ్చును. దీనితో పాటు ఎల్ఎల్‌పి యొక్క రిజిస్టర్డ్ కార్యాలయంలో ఒక కాపీని అందజేయాలి.

తేది:27, డిసెంబర్,2023

దరఖాస్తుదారు యొక్క పేరు(ర్లు)
1. శ్రీ సుజీత్ సాయి బ్రహ్మాది
2. శ్రీమతి సీతికా బ్రహ్మాది

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK)

బ్రాంచి కార్యాలయం : డి.నెం.12-13-416/1, మణి మేన్షన్, 3వ అంతస్తు, వీధి నెం.1, తార్నాక-హైదరాబాద్-500017. టెలీ : 040-27005553 / 76250 79156.
EMail : Taranaka@canfinhomes.com, CIN: L85110KA1987PLC008699

అనుబంధం -IV-A [రూల్ 8(6) కి సంబంధించిన నిబంధనలను చూడండి]

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 8(6) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు నోటీసు

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)" మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్‌కు తనఖా / కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్, తార్నాక బ్రాంచి యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకొని కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ కు చెందిన బకాయి మొత్తమును ఋణగ్రహీతలు : శ్రీ దీపక్ దాష్ & శ్రీమతి సబిత దాష్ (ఋణగ్రహీతలు) గార్ల నుండి తేది.28.12.2023 నాటికి భవిష్య వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలుపుకొని రూ.21,33,093/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ముప్పై మూడు వేల తొంభై మూడు రూపాయలు మాత్రమే) వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నదో, ఏది ఎలా ఉన్నదో మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే" ప్రాతిపదికన తేది.07.02.2024న అమ్ముటకు నిర్ణయించడమైనది.

సదరు ఆస్తి యొక్క రిజర్వు ధర రూ.21,00,000/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల రూపాయలు మాత్రమే) మరియు ధరావత్తు రూ.2,10,000 (అక్షరాల రెండు లక్షల పది వేల రూపాయలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరములు :

తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి సర్కిల్ క్రింద మరియు మండలం, జిహెచ్‌ఎంసీ పరిధి, హరిజన బస్తి, సర్వే నెం.540, 542 & 543, ప్రెమిసెస్ నెం. 25/38/1, బేరింగ్ మున్సిపల్ నెం. 25-24/7/బి 301 (పిటిఐ నెం.1170604957), ప్లాటు నెం.లు.38 & 39 నందు మొత్తం 613 చ॥గ॥లలో 23 చ॥గ॥ల అవిభాజ్యమైన వాటా భూమి కలిగి, 655 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాలతో కలిపి) నిర్మించిన సన్నీ ఎన్‌క్లేవ్-II, మూడవ అంతస్తు, ఫ్లాట్ నెం.301 యావత్తు ఆస్తి. ఫ్లాట్ నకు హద్దులు : తూర్పు: మెట్లు, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.302, ఉత్తరం : కారిడార్ & ఫ్లాట్ నెం.304.

ఏవైన తెలిసిన ఋణ భారాలు : లేవు

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ www.canfinhomes.com వద్ద లభించును. క్రింద తెలిపిన లింకు అనగా ఇందుమూలముగా తెలియజేయడమేమనగా https://canfinhomes.com /SearchAuction.aspx ను రిఫర్ చేయండి.

తేది : 28.12.2023
ప్రదేశం : తార్నాక

సం/-అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

ఫారం నెం.ఐఎన్‌సి-25 A

పబ్లిక్ కంపెనీ నుండి ప్రైవేట్ కంపెనీలోకి మార్చుట కొరకు దినపత్రికలో ప్రచురించదబడు ప్రకటన
కేంద్ర ప్రభుత్వం, రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్ (ఎస్ఇఆర్), హైదరాబాద్, తెలంగాణ వారి సమక్షంలో

కంపెనీల చట్టం, 2013, కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 14 మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 41 విషయంలో

మరియు

వైష్ణోయి కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్, (CIN: U68100TG1970PLC001364) దీని రిజిష్టర్డు ఆఫీసు: ఫ్యాక్టరీ ప్రిమైసెస్, గగన్‌పహాడ్, హైదరాబాద్-బెంగళూరు హైవే (ఎన్.హెచ్.7), హైదరాబాద్, తెలంగాణ- 501323 వద్ద కలిగియున్న విషయంలో .....దరఖాస్తుదారు

ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు మార్పిడికి సంబంధించి కంపెనీ ప్రభావం ఇప్పటకు వీలుకల్పించేందుకు 25.12.2023న నిర్వహించబడిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానం యొక్క నియమాలను అనుసరించి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలోకి మార్పిడి చేయాలనే ఉద్దేశ్యంతో మరియు పై చెప్పిన రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 14 క్రింద రీజినల్ డైరెక్టర్ వారికి దరఖాస్తు చేయుటకు కంపెనీ ఉద్దేశిస్తున్నది.

కంపెనీ యొక్క ప్రతిపాదిత మార్పు/ స్టేటస్‌కు సంబంధించి ప్రభావితం అయ్యే అవకాశంఉన్న ఎవరైనా వ్యక్తి, అతని ఆసక్తి స్వభావం మరియు అభ్యంతరాలకుగల కారణాలను చూపుతూ అఫిడవిట్ మద్దతు ద్వారా అతని అక్షేపణలు మరియు పిటిషన్‌కు అభ్యంతరాలకుగల కారణాలు మరియు ఆసక్తి స్వభావం పేర్కొంటూ దిగువ పేర్కొన్న దరఖాస్తుదారైన కంపెనీకి దీని రిజిష్టర్డు ఆఫీసు చిరునామాకు ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి పద్నాలుగు రోజుల్లోగా రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068 వారికి రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా బట్వాడా చేయవచ్చును.

వైష్ణోయి కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్
ఫ్యాక్టరీ ప్రిమైసెస్, గగన్‌పహాడ్, హైదరాబాద్-బెంగళూరు హైవే (ఎన్.హెచ్.7), హైదరాబాద్, తెలంగాణ-501323

దరఖాస్తుదారు కొరకు మరియు తరఫున
సం/-
రవి ప్రసాద్ యేలిశాల
డైరెక్టర్
డిఐఎన్: 01711023

తేది: 28-12-2023, ప్రదేశం: హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు మావే

- బీజేపీ నేత ఈటల రాజేందర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాల్లో అత్యధిక స్థానాలను తమ పార్టీనే గెలువబోతున్నదని బీజేపీ నేత, మాజీ మంత్రి ఈటల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా కొంగర కలాన్‌లో రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని విష ప్రచారాలు చేసినా ఉత్తర తెలంగాణలో ఏడు స్థానాలు, హైదరాబాద్‌లో గోషామహల్ స్థానాన్ని గెలిచామని తెలిపారు. 2024 ఏప్రిల్‌లో జరిగే ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేస్తామని ప్రజలు స్వచ్ఛందంగా చెబుతున్నారని చెప్పారు. అన్ని వర్గాల వారూ తమ నాయకుడు అని చెప్పుకునే నేత ప్రధాని మోడీనే అన్నారు. వందేండ్లుగా ఎదురుచూస్తున్న అయోధ్య రామమందిరం నిర్మాణం త్వరలో పూర్తి కాబోతున్నదని తెలిపారు. మోడీ ప్రధాని అయ్యాక దేశంలో ఎక్కడా ఏర్పాటు ఉద్యమాలు లేవన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ మోడీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో 17 స్థానాలు గెలిచేలా పనిచేయాలని అమిత్‌షా దిశానిర్దేశం చేశారన్నారు.

జేఏసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా

వంగ నవీన్, కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి





నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

108 ఉద్యోగుల జేఏసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వంగ నవీన్, కేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఎన్నికలతో పాటు ఉద్యోగుల సమస్యలపై చర్చించినట్టు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 108 అంబులెన్స్ సర్వీసుల్లో ఈఎంటీ పైలట్లతో రోజుకు 12 గంటలు పని చేయించుకుంటూ ఆఫ్‌లు, లీవులు ఇవ్వడం లేదని తెలిపారు. ఉద్యోగులకు న్యాయం చేయాలని రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ఈఎంఆర్ఐ యాజ మాన్యం, ఉద్యోగుల జేఏసీతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసినట్టు కమిషనర్ తెలిపారు. సమా వేశానికి ఉద్యోగులు హాజరు కావాలని ఆయన సూచించారు.

గౌరవనీయ జిల్లా జడ్జి గారి కోర్టు సూర్యాపేట జిల్లా సూర్యాపేట తెలంగాణ స్టేట్ నందు

I.A NO 729/22
in
O.S NO 11/2015

కాసర్ల భక్తారెడ్డి .....వాది plaintiff/ పిటీషనర్

మరియు

కాసర్ల సువర్ణారెడ్డి మరియు ఇతరులు .....ప్రతివాదులు defendant/ రెస్పాండెంట్స్

1. పొనుగంటి కౌసల్య R-2
2. చిట్యాల కవిత R-5
3. కాసర్ల లక్ష్మమ్మ R-6
4. కాసర్ల మహేందర్ రెడి R-7
5. కాసర్ల ప్రమోద్ రెడ్డి R-8
6. తీగల మహంతి R-9
7. కసిరెడ్డి సుమతి R-10
8. జయంతి R-11
9. కాసర్ల మానిని రెడ్డి R-13

ఇందుమూలముగా రెస్పాండెంట్ నెంబర్ 2,5,6,7,8,9,10,11,13 గార్లకు తెలియజేయునది ఏమనగా

వాది/ పిటిషనరు అగు కాసర్ల భక్తారెడ్డి గారు పై దావాలో అనగా I A No 729/22 in O S No 11/2015 లో మీరు మరియు ఇతరుల పై రెస్టోరేషన్ పిటిషన్ వేసి యున్నాడు అట్టి పిటిషన్లో మీరు ఉద్దేశపూర్వకంగా నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నారు కావున గౌరవనీయ న్యాయస్థానము గారి ఆదేశం మేరకు మీకు ఈ పేపర్ ప్రకటన మరియు నోటీసు ద్వారా తెలియజేయనైనది సదరు దావా తేదీ 10-1-2024 గా నిర్ణయించనైనది కావున మీరు అందరూ ఆ వాయిదా రోజు ఉదయం10-30 నిమిషములకు గౌరవనీయ జిల్లా జడ్జి గారి కోర్టులో హాజరు కావలసినదిగా ఆదేశించినైనది లేనియెడల మీ పరోక్షంగా కేసు నిర్ణయించబడును కావున ఇందుమూలముగా మీకు తెలియ పరచనైనది

//కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
T. విక్షమయ్య గౌడ్
పిటీషనర్ తరపు న్యాయవాది,
సూర్యాపేట. సెల్: 8985989999

30 నుంచి సర్టిఫికేట్ల వెరిఫికేషన్

- ఎంహెచ్ఎస్ఆర్‌బీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి సంబంధించి ఈ నెల 30 నుంచి సర్టిఫికేట్ల వెరిఫికేషన్ చేపట్టనున్నట్టు మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్ఆర్‌బీ) తెలిపింది. జనవరి ఆరో తేదీ వరకు వెరిఫికేషన్ కొనసాగనున్నది. ప్రొవిజనల్ లిస్ట్‌లో పేర్కొన్న అభ్యర్థులు అవసరమైన సర్టిఫికేట్లతో హాజరు కావాలని కోరింది. మరిన్ని వివరాల కోసం బోర్డు వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించింది.

సోషల్‌మీడియాలో అసత్యప్రచారాన్ని ఖండిస్తున్నాం : జీఏడీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో సోషల్‌మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని జీఏడీ అధికారులు ఖండించారు. 'రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ఎవరైనా ఇబ్బందుల పాలు చేసినా, అసభ్యకరంగా మాట్లాడినా, దురుసుగా ప్రవర్తించినా, ఉద్యోగి విధులకు అటంకం కలిగించినా, ఉద్యోగులపై చేయి చేసుకున్నా ఐపీసీ సెక్షన్ల కింద చర్య తీసుకోబడును' అనే విధంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హెచ్చరించినట్టు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని జీఏడీ అధికారులు వివరణ ఇచ్చారు.

A.P. Raja Rajeswari Mahila Co-op. Urban Bank Ltd., Ameerpet, Hyderabad (Regd.No.TA-1425).

ELECTION NOTICE

Election to the posts of (11) Managing Committee Members of the Society to be held on 12-01-2024 and the detailed Election Programme is shown below.

S.No	Programme	Date	Time	Venue
1	Filing of Nominations	02-01-2024 03-01-2024 04-01-2024	11 AM to 3:00 PM	A.P. Raja Rajeswari Co-op. Urban Bank Ltd., 7-1-70, Arunodaya Apartment, Daram Karan Road, Ameerpet, Hyderabad
2	Scrutiny of Nominations	05-01-2024	11 AM onwords	
3	Withdrawal of Nominations	06-01-2024	Up to 5PM	
4	Date of Poll	12-01-2024	9 AM to 4 PM	Mahila Dakshata Samiti, Auditorium, 1-56/B/2, Gangaram, Chandanagar

For further details contact the under signed.
Hyderabad,
Date: 28-12-2023

Sd/- K.Shriram
Deputy Registrar/Election Officer.
Mobile No.7981751840.

SBI ట్రెస్సెడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్ — **డిమాండ్ నోటీసు**

రెండో అంతస్తు, టిఎస్ఆర్‌టిసి బిల్డింగ్, కమ్యూటర్స్ అమెనిటీ సెంటర్, కోటి, హైదరాబాద్-500095, టెలిఫోన్: 040-2465 1352/1325, ఇ-మెయిల్ : sbi.05172@sbi.co.in

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని రూల్ (3) ప్రకారం

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/హామీదారులు బ్యాంక్ నుంచి పొందిన రుణాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ కారణం వల్ల వారి యొక్క రుణాలకు సంబంధించిన ఖాతాలను నాన్ పెర్ఫార్మింగ్ అస్సెట్స్(ఎన్‌పిఎ)గా వర్గీకరించడం జరిగింది. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం చివరిగా తెలిసిన వారి యొక్క చిరునామాలకు నోటీసులు పంపడం జరిగింది. అయితే, అవి బట్వాడా కాకుండానే కార్యాలయానికి తిరిగి వచ్చినందున బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం తెలియజేస్తున్నాం.

రుణగ్రహీతలు/హామీదారుల యొక్క పేరు	ఆస్తుల యొక్క వివరాలు/ ఎన్‌ఫోర్స్ చేయాల్సిన సెక్యూర్డ్ ఆస్తుల యొక్క చిరునామా	నోటీసు తేది	ఎన్‌పిఎ తేది	బకాయి ఉన్న మొత్తం (నోటీసు తేదీ నాటికి)
1) శ్రీ షేక్ ఇబ్రహీమ్, తండ్రి: శ్రీ షేక్ హుస్సేన్, ఫ్లాట్ నెం.జి-2, గ్రౌండ్ ఫ్లోర్, రెసిడెన్షియల్ కాంప్లెక్స్ నెం.6-279/26, కాకతీయ నగర్, చింతల్, కుతుబుల్లాపూర్ గ్రామం, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500055. మరో చిరునామా: ఫ్లాట్ నెం.06-279/26 నుంచి 29/203, రెండో అంతస్తు, "కాకతీయ రెసిడెన్సీ" కుతుబుల్లాపూర్ గ్రామం, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500055.	స్థిరాస్తుల యొక్క ఈక్విటబుల్ మార్ట్‌గేజ్, ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.06-279/26 నుంచి 29/203, రెండో అంతస్తు, "కాకతీయ రెసిడెన్సీ" ఇంటి నెం.6-279/26, 6-279/28& 6-279/29, ప్లాట్ నెంబర్లు 26,27,28& 29, సర్వే నెంబర్లు 41,42,43 & 46, కాకతీయ నగర్, కుతుబుల్లాపూర్ గ్రామం, కుతుబుల్లాపూర్ జీహెచ్‌ఎంసీ సర్కిల్ & కుతుబుల్లాపూర్ మండలం, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500055. స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: మెట్లు, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై	23.11.2023	13.10.2023	రూ. 23,93,884/- తేది:23-11-2023 నాటికి భవిష్య వడ్డీ మరియు ఇన్సిడెంటల్ వ్యయాలను, కాస్ట్స్ కలుపుకొని

ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నోటీసులు పంపించేందుకు అవసరమైన చర్యలన్నీ తీసుకోబడినవి. పైన పేర్కొన్న రుణగ్రహీత(లు) మరియు /లేదా వారి యొక్క హామీదారుడు/లుకు (ఎక్కడైతే వర్తిస్తుందో వారు) మరోసారి తెలియజేయడమేమనగా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుంచి 60రోజుల్లోపు చెల్లించాలని, ఒకవేళ బకాయిలు తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే 60రోజుల నిర్దిష్ట గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 14 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయనైనది.

తేది:28-12-2023, ప్రదేశం : హైదరాబాద్ — అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బహిరంగ ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, ఆఫీస్ నెం.201-బి, రెండో అంతస్తు, రోడ్ నెం.1, ప్లాట్ నెం.-బి3, వైఫై ఐటి పార్క్, వాగ్లే ఇండస్ట్రియల్ ఎస్టేట్, థానె (వెస్ట్)-400604.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు బ్యాంక్ నుంచి పొందిన రుణాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా వారి యొక్క రుణాలను నాన్ పెర్ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించడం జరిగింది. సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం బ్యాంక్ వారి వద్ద ఉన్న వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసులు పంపడం జరిగింది. సంబంధిత దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు సమాచారం ఇచ్చే ఉద్దేశంతో ఈ బహిరంగ ప్రకటన ద్వారా రుణగ్రహీతలకు తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుడు పేరు/ (లోన్ అకౌంట్ నెంబర్) & చిరునామా	ఎన్‌ఫోర్స్ చేయాల్సిన సెక్యూర్డ్ ఆస్తి వివరాలు	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	విజయ్ కుమార్ సుమన్‌దేవి/ సుమన్‌దేవి/ (LBJBL00006001931 / LBJBL00006091792) & ఇంటి నెం.158/2, రేంజ్ ఏరియా, ఎయిర్ ఫోర్స్ స్టేషన్, బేగంపేట్, తిరుమలగిరి, తెలంగాణ, హైదరాబాద్-500011.	ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.03, ఎల్‌బి నెం.681, ఖాస్రా నెం.7/24 యొక్క భాగం, పిహెచ్ నెం.14, నానక్ నగర్, మానెగావ్, రాంఝి, లాలా లజిపత్‌రాయి వార్డు 70, సాయి ధామ్ దగ్గర, జబల్‌పూర్-482005.	నవంబర్ 08,2023 రూ. 31,46,911/-	24-08-2023

సబ్‌స్టిట్యూటెడ్ విధానాల ద్వారా నోటీసులు పంపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. పైన పేర్కొన్న రుణగ్రహీత/లు)/ మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (వర్తింపదగినట్లయితే) ఇందుమూలంగా కోరడమేమనగా నోటీసు ప్రకటన తేదీ నుంచి బకాయి ఉన్న మొత్తాన్ని 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయనైనది.

తేది: 29 డిసెంబర్, 2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

బహిరంగ ప్రకటన

ICICI Home Finance రిజిష్టర్డు ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఇ), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400059
బ్రాంచ్ చిరునామా: 1వ అంతస్తు, ఆఫీసు నెం.16-11-20/7/ఎ, టి.వి.టవర్ ఎదురుగా, మలక్‌పేట్, హైదరాబాద్-500036
బ్రాంచ్ చిరునామా: గ్రౌండ్ ఫ్లోర్, ఉషాకిరణ్ కాంప్లెక్స్, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్-500003

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి") నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఎ తేది
1.	సంక సంజయ్ కుమార్ (రుణగ్రహీత), సంక క్రిష్ణ మోహన్ (సహ-రుణగ్రహీత), ఇ.నెం.12 3 18 19 20, కొండపల్లి వారి వీధి మండపేట, రాజమండ్రి, రామచంద్రాపురం, ఆంధ్రప్రదేశ్-533287. LHDSK00001505503.	ఇ.నెం.9 1 311 ఇ.నెం.9 1 311, హరిదాస్ పుర, లాంగర్ హౌస్, గోల్కొండ, ఎస్‌ఒ, హైదరాబాద్, తెలంగాణ-500008. సరిహద్దులు: ఉత్తరం: బి.యాదయ్య ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: లేన్, పడమర: లేన్.	19-12-2023 Rs. 51,56,651/-	09/12/2023
2.	లేట్ పిలిప్ కష్యప్ అశోక్ కుమార్ (రుణగ్రహీత), రుబిని కష్యప్ (చట్టబద్ధ వారసులు-భర్త లేట్ పిలిప్ కష్యప్ అశోక్ కుమార్) (సహ-రుణగ్రహీత), 19 1 221 1, దూద్‌బౌలి, హైదరాబాద్, హైదరా బాద్, హైదరాబాద్, తెలంగాణ-500064 LHSEC00001543914.	ఇ.నెం.19 1 300 మరియు 19 1 301, చాతక్‌పుర, దూద్ బౌలి, హైదరాబాద్, హైదరాబాద్ ఎస్‌ఒ హైదరాబాద్, తెలంగాణ-500064. సరిహద్దులు: ఉత్తరం: 12అ.వెడల్పు లేన్, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: పొరుగువారి ఇల్లు, నెం.91-1, పడమర: పొరుగువారి ఇల్లు నెం.91-1.	16-12-2023 Rs. 33,36,368/-	09/12/2023
3.	షేక్ అన్వర్ బాషా (రుణగ్రహీత), షాహీన్ బాను (సహ-రుణగ్రహీత), 12-2-112/బి1 జెబా కాలనీ, అలాఫ్ ప్లాజా, హుమాయున్ నగర్, హైదరాబాద్-500028. NHHYD00000741719.	మున్సిపల్ నెం.12-2-112, అలాఫ్ ప్లాజా, మురాద్ నగర్, హైదరాబాద్-500028, హుమాయున్ నగర్, ఆంధ్రప్రదేశ్- 500028 వద్దగల ఆవరణలోని 705చదరపు గజాల విస్తీర్ణపు పూర్తి స్థలానికిగాను 40 చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోపాటు (ఉమ్మడి ఏరియాతోకలిపి) 1100 చ.అ.ల విస్తీర్ణంగా తెలిసిన రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.201 మొత్తం భాగం (సేల్ డీడ్ నెం.3652/2008 ప్రకారం): సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.203, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, మెట్లు & లిఫ్ట్.	19-12-2023 Rs. 1,54,65,656/-	01/01/2011

నోటీసు సరిగా బట్వాడాఅగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: డిసెంబర్ 29, 2023
ప్రదేశం: హైదరాబాద్, హుమాయునగర్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

RAMKY INFRASTRUCTURE LIMITED

CIN: L74210TG1994PLC017356
Regd. Off: 15th Floor, Ramky Grandiose, Sy. No. 136/2&4, Gachibowli, Hyderabad -500032, Telangana. Phone: 040-23015000
Email: investors@ramky.com, Website: www.ramkyinfrastructure.com

పోస్టల్ బ్యాలెట్ నోటీసు మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం పకటన

ప్రియమైన సభ్యులకు,

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108 నుంచి 110కు అనుగుణంగా మరియు కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్,2014లోని రూల్ 20 నుంచి 22కు అనుగుణంగా (ద పోస్టల్ బ్యాలెట్ రూల్స్) మరియు దీనితో పాటుగా చదవదగిన జనరల్ సర్క్యులర్ నెం. 14/2020, తేది.08 ఏప్రిల్, 2020 మరియు 17/2020, తేది.13 ఏప్రిల్, 2020, నెం.22/2020, తేది:15,జూన్,2020, నెం.33/2020 తేది.28, సెప్టెంబర్, 2020, 39/2020, తేది:31,డిసెంబర్,2020 మరియు దీనితో పాటుగా చదవదగిన సంబంధిత సర్క్యులర్స్, జనరల్ సర్క్యులర్ నెం.10/2021, తేది:23,జూన్,2021, జనరల్ సర్క్యులర్ నెం.20/2021, తేది:8,డిసెంబర్,2021, జనరల్ సర్క్యులర్ నెం.3/2022, తేది:5,మే,2022, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్స్, (లిస్టింగ్ రెగ్యులేషన్స్) మరియు వర్తింపదగిన చట్టాలు, రూల్స్ మరియు రెగ్యులేషన్స్ ప్రకారం కంపెనీ వారు కంపెనీ యొక్క రిజిస్టర్‌లో పేర్లు నమోదై ఉన్నవారికి మరియు/లేదా 22,డిసెంబర్,2023, శుక్రవారం నాటికి డిపాజిటరీల ద్వారా నిర్వహించే లబ్ధిదారులైన యజమానుల జాబితాలో ఉన్నవారికి 28,డిసెంబర్,2023 తేదీన పోస్టల్ బ్యాలెట్ నోటీసును ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా డిస్పాచ్ చేయబడింది, ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా వాటాదారుల యొక్క సమ్మతి కోసం పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా నిర్వహించబడును.

క్ర.సం.	తీర్మానం రకం	తీర్మానం
1	ప్రత్యేక తీర్మానం	మెటీరియల్ సబ్సిడీలో స్టేక్ విక్రయం యొక్క సమ్మతి
2	ప్రత్యేక తీర్మానం	కంపెనీ యొక్క స్వతంత్ర్య డైరెక్టర్‌గా శ్రీ ఈశ్వర్ రెడ్డి పుర్మండ్ల వారిని నియమించడం

కంపెనీ వారు కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ వారిని ఇ-ఓటింగ్ నిర్వహణ నిమిత్తం సభ్యుల కోసం ఏర్పాటు చేయడం జరిగింది. ఇ-ఓటింగ్ కోసం పోస్టల్ బ్యాలెట్ నోటీసు ద్వారా అనుసరించాల్సిన పద్ధతి వివరించడం జరిగింది. రిమోట్ ఇ-ఓటింగ్ విధానం శుక్రవారం, 29,డిసెంబర్,2023, ఉ.గం.9-00 కు ప్రారంభమై శనివారం, 27,జనవరి,2024 సా.గం.5-00 వరకు నిర్వహించబడును. ఇ-ఓటింగ్ విధానం 27,జనవరి,2024 తర్వాత అనుమతించబడదు.

సభ్యుల యొక్క రిజిస్టర్‌లో పేర్లు నమోదై ఉన్న వాటాదారులు లేదా లబ్ధిదారులైన యజమానుల జాబితాలో పేర్లు నమోదై ఉన్నవారు, డిపాజిటరీల ద్వారా రిజిస్టర్‌లో నమోదై ఉన్నవారంతా శుక్రవారం, 22, డిసెంబర్,2023 ("కటాఫ్ తేదీ") నాటికి నమోదై ఉన్నవారంతా రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు నమోదు చేసేందుకు అర్హులు. సభ్యుల యొక్క ఓటింగ్ హక్కులు వారి ద్వారా వాటాలు కల్గివున్న వారి ద్వారా కంపెనీ యొక్క షేర్ క్యాపిటల్ ద్వారా కటాఫ్ తేదీ నాటికి నమోదై ఉన్నవారికి కల్పించబడుతుంది.

కంపెనీ/డిపాజిటరీల వద్ద సభ్యులు ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ ఐడీలు రిజిస్టర్ చేసుకోలేకపోయారో వారంతా పోస్టల్ బ్యాలెట్ నోటీసును పొందేందుకు investors@ramky.com వద్ద వారి యొక్క అభ్యర్థన పంపించాలి, కంపెనీ యొక్క వెబ్‌సైట్ www. ramkyinfrastructure.com వద్ద పోస్టల్ బ్యాలెట్ నోటీసు పొందవచ్చును. కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ https://evoting.kfintech.com వెబ్‌సైట్ వద్ద పొందవచ్చును మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్స్ యొక్క వెబ్‌సైట్ వద్ద బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.comవద్ద మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్ www.nseindia.comవద్ద పొందవచ్చును.

ఇ-ఓటింగ్ విధానం గురించి ఉత్పన్నమయ్యే ప్రశ్నలు లేదా సందేహాల కోసం సభ్యులంతా ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్ కోసంhttps://evoting.kfintech.com/public/Faq.aspx వద్ద సందర్శించాలి.

రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించిన వివరాల కోసం, దయచేసి పోస్టల్ బ్యాలెట్ నోటీసును రిఫర్ చేయాలి. రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించిన అన్ని రకాల సందేహాలను, ఫిర్యాదులను కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్; సెలీనియం బిల్డింగ్, టవర్-బి, ప్లాట్ నెం.31&32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, శేరిలింగంపల్లి, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ, ఇండియా-500032 వద్ద సంప్రదించాలి లేదా einward.ris@kfintech.com వద్ద ఇ-మెయిల్ చేయాలి లేదా 1-800-309-4001 (టోల్ ఫ్రీ) వద్ద సంప్రదించాలి.

పోస్టల్ బ్యాలెట్ యొక్క ఫలితాలను ఆదివారం, 28,జనవరి,2024 తేదీన ప్రకటించబడును. స్క్రుటినైజర్ రిపోర్టుతో పాటుగా ఫలితాలను కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.ramkyinfrastructure.comవద్ద స్టాక్ ఎక్స్ఛేంజెస్ యొక్క వెబ్‌సైట్ వద్ద అనగా ఎక్కడైతే కంపెనీ యొక్క ఈక్విటీ వాటాలు నమోదై ఉంటాయో వాటి వద్ద మరియు www.bseindia.com మరియు www.nseindia.com వెబ్‌సైట్ల వద్ద ఫలితాలను ఉంచబడును.

For Ramky Infrastructure Limited
సం/-
వై.ఆర్.నాగరాజా
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00009810

తేది:28-12-2023,
ప్రదేశం: హైదరాబాద్.

నేషనల్ కంపెని లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో

కంపెనీల చట్టం, 2013 విషయంలో
మరియు
వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు వారి సంబంధిత వాటాదారులు
మరియు రుణదాతలతో వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్కీమ్ ఆఫ్ అమల్గామేషన్ విషయంలో
సిపి (సిఎఎ) నెం.70/హెచ్‌డిబి/2023
C/w
సిపి (సిఎఎ) నెం.38/హెచ్‌డిబి/2023

వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U72300TG2005PTC132325
రిజిష్టర్డు ఆఫీసు: 1263/ఎ, జూబ్లీహిల్స్, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500033
ప్రస్తుతం: ఇ.నెం.6-3-569, 4వ అంతస్తు, ఆర్‌టిఏ ఆఫీసు ఎదురుగా, బిఎండబ్ల్యు షోరూమ్ పైన,
ఖైరతాబాద్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500082.
.......పిటిషనర్ కంపెనీ నెం.1/ ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ

వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U72200TG2006PTC051001
రిజిష్టర్డు ఆఫీసు: వెల్స్ ఫార్గో సెంటర్, బిల్డింగ్ 1ఏ, దివ్యశ్రీ ఎన్ఎస్ఎల్ సెజ్ సర్వే నెం.66/1,
రాయిదుర్గం గ్రామం, శేరిలింగంపల్లి, హైదరాబాద్, తెలంగాణ-500032
.......పిటిషనర్ కంపెనీ నెం.2/ ట్రాన్స్‌ఫెరీ కంపెనీ

పకటన

వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో వెల్స్ ఫార్గో ఇంటర్నేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క స్కీమ్ ఆఫ్ అమల్గామేషన్ మంజూరు కోసం కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 230 మరియు 232 క్రింద పిటిషన్ 17.10.2023న పిటిషనర్లచే సమర్పించబడినది మరియు సదరు పిటిషన్ 24.11.2023న అడ్మిషన్ కొరకువచ్చింది మరియు 10.01.2024న గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారి సమక్షంలో విచారించుటకు నిర్ణయించారు.

సదరు పిటిషన్‌కు మద్దతిస్తున్న లేదా వ్యతిరేకిస్తున్న ఎవరైనా వ్యక్తి, అతని/ఆమె పూర్తి పేరు మరియు చిరునామాతో అతని/ఆమె లేదా అతని/ఆమె అడ్వకేట్ ద్వారా సంతకంచేయబడిన వ్రాతపూర్వకంగా సదరు ఉద్దేశ్యపు నోటీసును, పిటిషన్ విచారించుటకు నిర్ణయించిన తేదీకి రెండు (2) రోజుల ముందుగా ఆలస్యం కాకుండా పిటిషనర్స్ అడ్వకేట్‌కు చేరునట్లుగా పంపించాలి. పిటిషన్‌ను వ్యతిరేకిస్తూన్న అతను/ఆమె, అభ్యంతరాలకుగల కారణాలు లేదా అఫిడవిట్ యొక్క కాపీని సదరు నోటీసుతో దాఖలు చేయవలెను. పిటిషన్ యొక్క కాపీ క్రింది సంతకందారుచే సమర్పించబడును, దానిని అవసరంఉన్నా ఎవరైనా వ్యక్తి, అందుకోసం నిర్ణీత చార్జీల చెల్లింపుపై పొందవచ్చును.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 28 డిసెంబర్, 2023

సాజి పి జాన్
ఎస్‌పిజె లీగల్, అడ్వకేట్స్
యూనిట్ నెం.306, 3వ అంతస్తు, #30, ప్రెస్టీజ్ మెరిడియన్ II, ఎంజి రోడ్, బెంగళూరు-560 001.
ఫోన్: +91 9845209798; ఇ-మెయిల్: saji@spjlegal.com

నన్ను మేడం అని పిలవొద్దు..

సీతక్క.. అంటేనే ఇష్టం..!

పదవులు శాశ్వతం కాదు.. విలువలు ముఖ్యం : ప్రజాపాలన ప్రారంభోత్సవంలో సీతక్క



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

"నన్ను మేడం అనొద్దు.. సీతక్క అనే పిలవాలి. అలా పిలిస్తేనే నాకిష్టం.. మేడం అంటే.. దూరం అయిపోతం. సీతక్క అంటేనే మీ అక్క, మీ చెల్లిలాగా కలిసి పోతాం.." అని పంచాయతీరాజ్, మహిళా, శిశుసంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. పదవులు శాశ్వతం కాదని.. విలువలు ముఖ్యమని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం జామ్ని గ్రామంలో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి వారి కష్టసుఖాలు తెలుసుకున్నారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఇది గడీల పాలన కాదని..గల్లీ బిడ్డల పాలనని గుర్తు చేశారు. అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని, పేదరికాన్ని తరమికొట్టాలంటే సంక్షేమ పథకాలతో పాటు స్వయం ఉపాధి మార్గాలు చూపించాల్సిన అవసరం ఉందని చెప్పారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ పిల్లలను ఉన్నతంగా చదివించాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను పక్కాగా అమలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా, జైనథ్ ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, జెడ్పీటీసీ అరుంధతి, డీఆర్డీఓ కిషన్ పాల్గొన్నారు.



ప్రజాపాలనకు బారులు తీరిన ప్రజలు

దరఖాస్తుల కోసం జనం పడిగాపులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమానికి మొదటి రోజు జనం పోటెత్తారు. ఉదయం నుంచే గ్రామ, వార్డు సభల వద్ద ప్రజలు బారులు తీరారు. చాలా ప్రాంతాల్లో అనుకున్న స్థాయిలో దరఖాస్తులు అందుబాటులో లేక ఇబ్బందులు తలెత్తాయి. ఇదే అవకాశంగా తీసుకున్న కొంతమంది దళారులు, జీరాక్స్ సెంటర్ల యజమానులు దరఖాస్తు ఫారాలను బ్లాక్‌లో విక్రయించారు. ఒక్కో ఫారంను రూ.50 నుంచి రూ.100 రూపాలకు అమ్మారు. చాలా కౌంటర్ల వద్ద ఇదే పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని పట్టించుకునే వారు లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో పేదలు వాటినే కొనుక్కున్నారు. హైదరాబాద్‌లోని శేరిలింగంపల్లి, చందానగర్ తదితర ప్రాంతాల్లో సహనం కోల్పోయిన ప్రజలు ఆందోళనకు దిగారు. దరఖాస్తుల్లో ప్రభుత్వం నిర్దేశించిన రైతు భరోసా, మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రేషన్ కార్డులు కాకుండా ఇతర సమస్యలపై కూడా ప్రజలు ఆర్జీలు సమర్పించారు.



(ఫైల్)

నేడు మేడిగడ్డకు మంత్రుల బృందం

- కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో బాగంగా ఏర్పాటు చేసిన మేడిగడ్డ బ్యారేజ్‌ను మంత్రుల బృందం శుక్రవారం సందర్శించనుంది. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో మేడిగడ్డ చేరుకుంటారు. అనంతరం బ్యారేజ్ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తారు. ప్రాణహిత, కాళేశ్వరం ప్రాజెక్టుల వివరాలు, కాళేశ్వరం కట్టడం వల్ల జరిగిన లాభ, నష్టాలు, ప్రాజెక్టు వ్యయం, కొత్త ఆయకట్టు, స్థిరీకరణ ఆయకట్టు వివరాలు, నిర్వహణకు అవసరమైన విద్యుత్ తదితర అంశాలను ఈ సందర్భంగా వెల్లడించనున్నారు. మేడిగడ్డ పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా అధికారులతో సమీక్షించనున్నారు. అనంతరం అన్నారం బ్యారేజ్ ను సందర్శించి ఏర్పడ్డ బుంగలను పరిశీలిస్తారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో సంబంధమున్న అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు, నిర్మాణ సంస్థలు, సబ్ కాంట్రాక్టర్లు ఈ కార్యక్రమానికి హజరు కానున్నారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కవరేజ్ కోసం హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా మీడియా బృందాన్ని సైతం తీసుకు పోతున్నారు.

ఇది ప్రజా ప్రభుత్వం



తెలంగాణ బిడ్డలై ఉండి అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ 6 గ్యారంటీలు పొందడానికి దరఖాస్తు చేసుకోవచ్చు : భట్టి

(మొదటి పేజీ తరువాయి)

ఇండ్లు ఇస్తామని చెప్పి ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కూడా ఇవ్వకుండా పేదలను మోసం చేసిందన్నారు. రెండు పడక గదుల ఇండ్ల కోసం పేదలు కండ్లు కాయలు కాచేలా, చెప్పులు అరిగేలా తిరిగారన్నారు. గడిచిన పదేండ్లలో రాష్ట్ర ప్రజలు నీళ్లు, నిధులు, నియామకాలు పొందలేదని చెప్పారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడానికి తమ ప్రభుత్వం ప్రజల చెంతకే వెళ్లి ఆరు గ్యారంటీలు అమలు చేయడానికే ప్రజాపాలన కార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు. తెలంగాణ బిడ్డలై ఉండి అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ 6 గ్యారంటీలు పొందడానికి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక స్థితిగతులు, జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ కర్తవ్యమన్నారు. జనవరి 6 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, వంద కుటుంబాలకు ఒక కౌంటర్ పెట్టి దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ప్రజల దగ్గరకే వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రజాపాలన తెలంగాణలో మొదలైందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు కావొద్దని కోరుకుంటున్న బీఆర్ఎస్ కలలను నిజం కానివ్వబోమన్నారు.

దిగ్విజయంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పేరిట తాను పాదయాత్ర చేసిన సమయంలో మహిళలు సమస్యలు చెప్పుకున్నారని వివరించారు. రెవెన్యూ, పోలీస్ వ్యవస్థలతో పాటు ప్రతి సంస్థ, వ్యవస్థ తమ కోసమే ఉందన్న భావన ప్రతి పౌరుడిలో మెలిగే విధంగా ఇందిరమ్మ రాజ్యపాలన ఉంటుందన్నారు. నాడు పాదయాత్రలో భాగంగా అబ్దుల్లాపూర్‌మెట్‌కు వచ్చిన సందర్భంగా ఇండ్లు లేని పేద ప్రజలు తనను కలిశారని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి లబ్దిదారుడికీ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం చేస్తామని చెప్పామని, మాట ప్రకారం నేడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకునే వారికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్టు వెల్లడించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం ముగిసిన గంట లోపులోనే అదే ప్రాంగణంలో రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించడానికి ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించి దిగ్విజయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 10 లక్షల రూపాయలకు పెంచడం వల్ల పేద మధ్యతరగతి వర్గాలకు ఎంతో మేలు జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ హన్మంతు, స్పెషల్ ఆఫీసర్ శృతి ఓజా, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు, జిల్లా పరిషత్ సీఈఓ దిలీప్ కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ప్రభాకర్, సీపీఓ సౌమ్య, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావు, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డి, ఎంపీడీఓ మమత బాయి, గ్రామ సర్పంచ్ కిరణ్, ఎంపిపి రేఖ మహేందర్, జెడ్పీటీసీ బింగిదాస్ పాల్గొన్నారు.

చనిపోయిన వ్యక్తి ఖాతాలో నుంచి డబ్బులు డ్రా

- బ్యాంకు సిబ్బందిని నిలదీసిన రైతులు

నవతెలంగాణ-లింగంపేట్

ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తి బ్యాంకు ఖాతాలో నుంచి డబ్బులు డ్రా చేయడంతో పలువురు రైతులు బ్యాంకును ముట్టడించి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఎదుట గురువారం రైతులు బైటాయించారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని పోల్కంపేట్ గ్రామానికి చెందిన తలారి కిష్టయ్య అనే వ్యక్తి గతేడాది అనారోగ్యంతో మృతి చెందారు. కాగా మూడు రోజుల క్రితం కిష్టయ్య ఖాతా నుంచి రూ.4900లను ఇతరులు డ్రా చేశారు. అయితే బ్యాంక్‌లోన్ లేనట్టు గత మార్చి మూడో తేదీన ఎన్‌వోసీ ఇచ్చిన అధికారులు.. తాజాగా పంట రుణం ఉన్నట్టు అక్టోబర్‌లో రూ.26,970 బ్యాంక్ ఖాతాలోకి జమ చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్‌ఓసీ ఇచ్చిన అధికారులు తిరిగి వ్యవసాయ రుణం వసూలు చేయడంపై కుటుంబ సభ్యులు బ్యాంకు సిబ్బందిని ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడినట్టు వారు వెల్లడించారు.

రుణమాఫీ వర్తించినప్పటికీ రైతుల ఖాతాల్లో జమ చేయకుండా నిర్లక్ష్యం వహించారని రైతులు ఆరోపించారు. కొత్త రుణాల కోసం రైతులు అడిగితే ఇవ్వడం లేదని, బ్రోకర్‌లను ఆశ్రయిస్తేనే ఇస్తున్నారని మండిపడుతూ బ్యాంక్ మేనేజర్ అర్యరాజ్‌తో పాటు సిబ్బందిని రైతులు నిలదీశారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన అధికారులు రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బ్యాంక్ అధికారులు సరైన సమాధానం చెప్పకపోవడంతో బ్యాంకు తెరవకుండా రైతులు అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న లింగంపేట్ ఎస్ఐ ప్రభాకర్ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు. అనంతరం ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్‌కు ఫిర్యాదు చేశారు. బ్యాంక్ మేనేజర్‌పై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

(టైంటేబుల్)ను విడుదల చేశారు. ఈ పరీక్షలు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. వచ్చేఏడాది ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు ఇంటర్ జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలుంటాయని వివరించారు. ప్రతి రోజూ రెండువిడతల్లో ఈ పరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి విడత, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రెండో విడత ప్రాక్టికల్ పరీక్షలుంటాయని తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలను ప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 16న ఒక్కరోజే ఆ ప్రాక్టికల్ పరీక్షను నిర్వహిస్తామని షెడ్యూల్‌లో తెలిపారు. అదేనెల 17న ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నైతికత, మానవ విలువలు రాతపరీక్షఉంటుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 19న ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పర్యావరణ విద్య పరీక్షను నిర్వహిస్తామని తెలిపారు.

ఇంటర్ పరీక్షల టైంటేబుల్
(ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు)

తేదీ	మొదటి సంవత్సరం	తేదీ	ద్వితీయ సంవత్సరం
28.02.2024 (బుధవారం)	సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1	29.12.2024 (గురువారం)	సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2
1.03.2024 (శుక్రవారం)	ఇంగ్లీష్ పేపర్-1	2.03.2024 (శనివారం)	ఇంగ్లీష్ పేపర్-2
4.03.2024 (సోమవారం)	మ్యాథమెటిక్స్ పేపర్-1ఎ, బాటనీ పేపర్-1, పొలిటికల్ సైన్స్ పేపర్-1,	5.03.2024 (మంగళవారం)	మ్యాథమెటిక్స్ పేపర్-2ఎ, బాటనీ పేపర్-2, పొలిటికల్ సైన్స్ పేపర్-2,
6.03.2024 (బుధవారం)	మ్యాథమెటిక్స్ పేపర్-1బి జువాలజీ పేపర్-1 హిస్టరీ పేపర్-1	7.03.2024 (గురువారం)	మ్యాథమెటిక్స్ పేపర్-2బి జువాలజీ పేపర్-2 హిస్టరీ పేపర్-2
11.03.2024 (సోమవారం)	ఫిజిక్స్ పేపర్-1 ఎకనామిక్స్ పేపర్-1	12.03.2024 (మంగళవారం)	ఫిజిక్స్ పేపర్-2 ఎకనామిక్స్ పేపర్-2
13.03.2024 (బుధవారం)	కెమిస్ట్రీ పేపర్-1 కామర్స్ పేపర్-1	14.03.2024 (గురువారం)	కెమిస్ట్రీ పేపర్-2 కామర్స్ పేపర్-2
15.03.2024 (శుక్రవారం)	పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1 బ్రిడ్జ్ కోర్స్ మ్యాథ్స్ పేపర్-1 (బైపీసీ విద్యార్థులకే)	16.04.2024 (శనివారం)	పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2 బ్రిడ్జ్ కోర్స్ మ్యాథ్స్ పేపర్-2 (బైపీసీ విద్యార్థులకే)
18.03.2024 (సోమవారం)	మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-1 జాగ్రఫీ పేపర్-1	19.03.2024 (మంగళవారం)	మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-2 జాగ్రఫీ పేపర్-2



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథి

భారత చరిత్రను కాపాడాల్సిన బాధ్యత.. నేటి చరిత్రకారులదే

- న్యూఢిల్లీ జేఎన్‌యూ చరిత్ర విభాగ విశ్రాంత ఆచార్య మృధులా ముఖర్జీ
- కేయూలో ప్రారంభమైన 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సమావేశాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

భారతదేశ చరిత్రను కాపాడాల్సిన బాధ్యత నేటి చరిత్రకారులపై ఉందని న్యూఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ చరిత్ర విభాగం విశ్రాంత అచార్యులు మృధులా ముఖర్జీ అన్నారు. 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సమావేశాలు.. డిసెంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు కాకతీయ విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశ చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తుందన్నారు. నిజాన్ని రక్షించాలని, సెక్యులర్, సోషలిస్ట్, ప్రజాస్వామ్య మౌలిక భావనలను కాపాడుకోవాలని తెలిపారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో భారత దేశ చారిత్రక మూలాలు దెబ్బ తినకుండా భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత చరిత్రకారుల భుజస్కంధాలపై ఉందన్నారు. 1984లో తన పరిశోదన "ప్రాజెక్ట్ ఆన్ ఫ్రీడం స్ట్రగుల్" కోసం నగరానికి వచ్చిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ ప్రాంత ప్రజల పోరాట పటిమ, త్యాగం, వీరత్వాన్ని కొనియాడారు.

అనంతరం ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ జనరల్ ప్రెసిడెంట్, జేఎన్‌యూ విశ్రాంత ఆచార్యులు ఆదిత్య ముఖర్జీ మాట్లాడుతూ.. చరిత్ర తుంగలో తొక్కబడుతుందని, నెహ్రూను చాలా కఠోరంగా చూపిస్తున్నారని అన్నారు. నెహ్రూను భారతదేశ ప్రజల మనస్సుల నుంచి చెరిపేసేలా అసత్యాలు ప్రచారం చేయడం సరికాదన్నారు. దేశ విభజన, పాకిస్తాన్, చైనా సమస్య, వ్యవసాయ సంక్షోభం, కాశ్మీర్ సమస్యతో పాటు ఇటీవల కాలంలో విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు, రాజ్యాంగ సవరణ, ప్రజాస్వామ్యానికి ప్రశ్నార్థకాలుగా మారాయని ఆరోపించారు. సభాధ్యక్షులు ఆచార్య తాటికొండ రమేష్ మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయ వేదికగా 30 ఏండ్ల కిందట నిర్వహించిన ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌ను గుర్తు చేస్తూ, తన హయంలో మరొక్కసారి నిర్వహించటం గౌరవంగా భావిస్తున్నానన్నారు.

ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సెక్యులర్, ఫెడరల్, ప్రజాస్వామ్య విలువల రక్షణకు కృషి చేస్తూ చరిత్ర అధ్యాయానికి, భావ సంఘర్షణలకు, విజ్ఞాన మార్పిడికి ఒక ప్రధాన వేదికగా నిలుస్తుందన్నారు. శాస్త్రీయత, మతం పరస్పర వైరుధ్యాలను కలిగి ఉంటాయన్నారు. ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ సెక్రటరీ ప్రొఫెసర్ ఎస్ఎ.నదీం రేజావి మాట్లాడుతూ.. నియంతృత్వ, మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ ఎలా పోరాడిందో వివరించారు. ఈ సందర్భంగా ప్రముఖ చరిత్ర కారులు రామచందర్ గుహకు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు ప్రకటించారు. ఏడుగురి ఉత్తమ పుస్తకాలకు, 10 ఉత్తమ పత్రాలకు అవార్డులు, నగదు బహుమతిని ప్రకటించారు. ఈ సందర్భంగా 81వ కాంగ్రెస్ సమావేశాల పుస్తకాల సంపుటిని ఆవిష్కరించారు.

రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు స్వాగత ఉపన్యాసం చేశారు. లోకల్ హిస్టరీ కాంగ్రెస్ సెక్రటరీ ఆచార్య టి.మనోహర్ వందన సమర్పణ చేశారు. 1030కి పైగా పత్రాల సమర్పణ జరిగిందని, 1200 మంది ప్రతినిధులు దేశవ్యాప్తంగా హాజరుకాగా ఇద్దరు విదేశీ ప్రతినిధులు మహమ్మూద్ అహ్మద్ (ఉజ్బెకిస్తాన్), రీతు కందూరి (అమెరికా సంయుక్త రాష్ట్రాల) నుంచి హాజరైనట్టు నిర్వాహకులు తెలిపారు.


ప్రభుత్వరంగంలో విద్య ఉంటేనే విప్లవాత్మక మార్పులు

విద్యా ప్రయివేటీకరణతో పెరుగుతున్న అంతరాలు

- సర్కారు బడుల్లో ప్రీప్రైమరీ తరగతులను ప్రారంభించాలి
- పట్టణాల్లో కొత్త పాఠశాలలను తెరవాలి: చర్చాగోష్టిలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వరంగంలోనే విద్యారంగం ఉండాలనీ, అప్పుడే విప్లవాత్మకమైన మార్పులు రావడం సాధ్యమవుతుందని తెలంగాణ పౌరస్పందన వేదిక (టీపీఎస్‌వీ) రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. టీపీఎస్‌వీ ఆధ్వర్యంలో 'ప్రభుత్వ బడులు నిలబడాలి- చదువులో అంతరాలు పోవాలి'అనే అంశంపై గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో చర్చాగోష్టి నిర్వహించారు. అధ్యక్షత వహించిన నర్సిరెడ్డి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో విద్యాప్రయివేటీకరణ ఎక్కువగా ఉందన్నారు. సర్కారు బడుల్లో ఉచిత విద్య అందుతుండగా, ప్రయివేటు బడుల్లో ఏడాదికి రూ.20 వేల నుంచి రూ.ఆరు లక్షల వరకు వసూలు చేసే పరిస్థితి ఉందని వివరించారు. దీంతో అందరికీ ఒకేరకమైన విద్య అందడం లేదన్నారు. ఫలితంగా ఆ రంగంలో అంతరాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయివేటు విద్యారంగం సమాజానికి మంచిది కాదన్నారు. ప్రభుత్వ, మండల పరిషత్, గిరిజన సంక్షేమ పాఠశాలలను కనీసం 75 నుంచి వంద మంది విద్యార్థులుండేలా రీఆర్గనైజ్ చేయాలని కోరారు. తరగతికొక గది, టీచర్, పాఠశాలకొక ప్రధానోపాధ్యాయుడు, సర్వీసు పర్సన్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైన చోట విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రీప్రైమరీ తరగతులను ప్రారంభించాలనీ, లేకుంటే సర్కారు బడులు నిలబడబోవని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకోసం ఇద్దరు ఉపాధ్యాయులను ప్రత్యేకంగా నియమించాలన్నారు. ప్రాథమికోన్నత పాఠశాల (యూపీఎస్)ల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటోందనీ, అవసరమైన చోట వాటిని ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలనీ, లేనిచోట ప్రాథమిక పాఠశాలలుగా డీగ్రేడ్ చేయాలని చెప్పారు. ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయాలనీ, కంప్యూటర్ విద్యకోసం ప్రత్యేక టీచర్‌ను నియమించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలపై పర్యవేక్షణ నిరంతరం కొనసాగించేందుకు మండల విద్యాధికారులు (ఎంఈవో), ఉప విద్యాధికారులు (డిప్యూటీఈవో) పోస్టులను మంజూరు చేసి వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కొత్త జిల్లాలకు డీఈవో పోస్టులను మంజూరు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలనీ, అవసరమైతే విద్యావాలంటీర్లను నియమించాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీల్లో అవసరమైన చోట కొత్త ప్రభుత్వ పాఠశాలలను తెరవాలని సూచించారు. బస్తీ దవాఖానాల తరహాలో కాకుండా అన్ని హంగులతో బడులను ప్రారంభించాలన్నారు. మధ్యాహ్న భోజనం బిల్లులను ప్రతినెలా ఐదో తేదీలోగా ఏజెన్సీలకు ఇవ్వాలని చెప్పారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు చొరవ చూపితే ప్రభుత్వ పాఠశాలలను బాగుచేసుకోవచ్చని అన్నారు. హక్కులతోపాటు విద్యావిధానానికి సంబంధించిన అంశాలపై, బోధనపై కేంద్రీకరించి పనిచేయాలని సూచించారు. ఉపాధ్యాయులతోపాటు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కామన్ స్కూల్ విధానం కోసం పోరాడాలన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం బోధనేతర అంశాలైన ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలపై దృష్టిసారించాలని సూచించారు. సిలబస్‌లో అశాస్త్రీయ అంశాలను చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. గత పాలకుల హయాంలో విద్యారంగం నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బాగుచేస్తామంటూ కాంగ్రెస్ ప్రకటించిందనీ, దీన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.



ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలి : రాధేశ్యాం

ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని టీపీఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రాధేశ్యాం చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వల్ల ప్రయివేటు విద్యాసంస్థలకే మేలు జరుగుతున్నదని అన్నారు. ఆ నిధులతో ప్రభుత్వ విద్యాసంస్థల్లో వసతులను మెరుగుపర్చే అవకాశముందన్నారు. కేరళ, ఢిల్లీ, తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్‌లో ప్రభుత్వ విద్యారంగం బాగుందన్నారు. రాష్ట్రంలోనూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు పాలకులు దృష్టిసారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె లక్ష్మణ్‌రావు, హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఎంఏ సమ్మద్, మేడ్చల్ అధ్యక్షులు పి సురేష్, సలహాదారులు మస్తాన్‌రావు, జతిన్‌తోపాటు వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సంపాదకీయం

గాజాలో దాడుల విస్తరణ!

గాజాలో ఇజ్రాయిలీ దళాల నరమేథం 83వ రోజుకు చేరింది. బుధవారం నాటికి 21,110 మంది పాలస్తీనియన్లు మరణించగా 55,243 మంది గాయపడ్డారు. వీరిలో మూడింట రెండువంతులకు పైగా పిల్లలు, మహిళలే ఉన్నారు. అనేక వేల మంది ఆచూకీ లేదు. ఇప్పటికిప్పుడే దాడులు ముగిసే అవకాశం లేదని కొన్ని నెలలపాటు కొనసాగవచ్చని ఇజ్రాయిల్ దళాల ప్రధాన అధికారి హర్జీ జెలెవీ, దాడులను మరింతగా విస్తరిస్తామని మంత్రి బెన్నీ గాంట్జ్ ప్రకటించాడు. వర్తమాన కాల హిట్లర్ నెతన్యాహు అని టర్కీ అధినేత ఎర్డోగన్ వర్ణించాడు.గాజాలో పరిస్థితి విషమిస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ మరోసారి హెచ్చరించింది. అయినప్పటికీ అపర మానవతావాద కబుర్లు చెప్పే అమెరికా, ఇతర పశ్చిమదేశాలు దుర్మార్గాన్ని ఆపేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఇంకా ఎగదోసేందుకు చూస్తున్నాయి. హమాస్ సాయుధులను పూర్తిగా అంతం చేసేందుకు తమ దగ్గర ఇంద్రజాల పరిష్కారాలు లేవని, వారు పౌరదుస్తుల్లో ఉంటున్నందున వారందరినీ చంపామని తాము చెప్పటం లేదని హర్జీ జెలెవీ చెప్పటం, ఇప్పటి వరకు 500 మంది వరకు ఇజ్రాయిలీ సైనికులు మరణించటం, 2066 మంది తీవ్రంగా గాయపడినట్లు వచ్చిన వార్తలు అక్కడి తీవ్ర ప్రతిఘటనకు అద్దం పడుతున్నాయి. ఈ సంఖ్యలను తక్కువగా చూపి తమ పౌరులను ఇజ్రాయిల్ పాలకులు తప్పుదారి పట్టిస్తున్నారు. తరతరాలుగా దాడుల మధ్య పుట్టి, దాడుల్లో పెరిగి దాడుల్లోనే మరణిస్తున్న పాలస్తీనియన్లు తమ మాతృభూమి కోసం ఎన్నిత్యాగాలకైనా సిద్ధపడుతున్నారన్నది స్పష్టం. ఇజ్రాయిల్ దళాలు కూల్చివేస్తున్న భవనాల శిధిలాల వెనుక ఏ అరబ్బు దేశభక్తుడు ఉన్నాడో, ఎక్కడ ఏ బాంబు ఉందో అన్నట్లుగా యూదు దురహంకారులు భయపడుతున్నారు. ఒక భవనాన్ని కూల్చివేశామంటే అది తమ సైనికులకు ప్రమాదకారిగా తయారవుతున్నదని సైనిక అధికారే చెప్పాడు.తమ లక్ష్యాన్ని సాధించేందుకు, బందీలుగా ఉన్నవారిని విడిపించుకొనేందుకు శక్తివంతంగా మిలిటరీ, మోసకారి పద్ధతుల్లో కూడా పని చేస్తున్నామని అన్నాడు. మిలిటరీకి చేయాల్సింది చేయటం లేదని ఏకంగా ఆ దేశ ఆర్థికమంత్రి నిర్ బార్కట్ చెప్పటం సైనికుల కుటుంబాల్లో తలెత్తుతున్న ఆగ్రహాన్ని చల్లార్చేందుకే అన్నది స్పష్టం.తమ దేశం సురక్షితమైన నెతన్యాహు హస్తాల్లో ఉందన్న ఇజ్రాయిలీల భ్రమలు ఎంతోకాలం కొనసాగవు. సాధారణ పౌరుల నుంచి ఇప్పటికే ఒత్తిడి పెరుగుతోంది.అక్టోబరు ఏడున ఇజ్రాయిల్‌పై హమాస్ దాడి గురించి గూఢచారి శాఖకు ముందే తెలిసినప్పటికీ పట్టించుకోలేదని తాజాగా మీడియా పేర్కొన్నది. ఇదే నిజమైతే అతగాడి రాజకీయ భవిష్యత్ అనిశ్చితం కావటమేగాక విచారణను ఎదుర్కొన్నా ఆశ్చర్యం ఉండదని విశ్లేషకులు చెబుతున్నారు. మిలిటరీకి పెరుగుతున్న నష్టాలు, మిగిలిన బందీల విడుదలకు చర్యలు తీసుకోకపోవటంతో జనం నుంచి రోజురోజుకూ ఒత్తిడి పెరుగుతోంది.



ఒకవైపు హమాస్ సాయుధులను ఎప్పటిలోగా అదుపు చేస్తారో తెలియని స్థితి. రెండో వైపు దాడుల ఖర్చు పెరుగుతున్నది. పశ్చిమ దేశాలు భారీ మొత్తాల్లో సాయం చేస్తున్నప్పటికీ ఎంత కాలం, ఎంత మేర అన్నది వాటి ముందున్న ప్రశ్న. ఇజ్రాయిల్‌ను పెంచి పోషించి ఇప్పటికే మధ్య ప్రాచ్య దేశాలు కొన్నింటిని అమెరికా అదుపులోకి తెచ్చుకుంది. గాజాను సర్వనాశనం చేసినందువల్ల వారికి వచ్చే అదనపు లబ్ది ఏమీ ఉండదు. మిలిటరీ ఖర్చు ఊహించినదాని కంటే ఎక్కువగా ఉంది. హమస్‌పై ప్రారంభించిన దాడుల ఖర్చు ఇప్పటికి 13.8బిలియన్ డాలర్లుగా అంచనా వేయగా దానిలో ఉత్తర, దక్షిణ సరిహద్దు ప్రాంతాల్లో ఇజ్రాయిల్ పౌరుల తరలింపునకే 9.6 బి.డాలర్లు అవుతుందట. మారణహోమం సందర్భంగా యూదుల పట్ల హిట్లర్ అనుసరించిన వైఖరికీ ఇప్పుడు అరబ్బుల పట్ల నెతన్యాహు చేస్తున్నదానికి ఎలాంటి తేడా లేదని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ బుధవారం నాడు తమ పార్లమెంటులో చేసిన వ్యాఖ్య నూటికి నూరుపాళ్లు నిజం. హిట్లర్ జర్మనీ, ఆక్రమిత ప్రాంతాల్లో నాజీ శిబిరాలను నిర్వహిస్తే ఇజ్రాయిల్ నేడు గాజాను అలాంటి దుర్మార్గాల కేంద్రంగా మార్చివేసింది. అంతర్జాతీయ చట్టాలు, సాంప్రదాయాలను ఉల్లంఘించి యుద్ధ నేరాలకు పాల్పడుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి పౌరులను తరిమికొట్టటం, ఐరాస కేంద్రాలతో సహా ఆసుపత్రులు, విద్యా సంస్థలు, నిర్వాసిత శిబిరాల మీద వైమానిక, టాంకులతో దాడులు జరపటం నాజీల దుర్మార్గాల కంటే తక్కువేమీ కాదు. ప్రధాని నెతన్యాహు, మంత్రులు, మిలిటరీ, పౌర అధికార యంత్రాంగాన్ని, వారికి నిస్సిగ్గుగా మద్దతు ఇస్తున్న పశ్చిమ దేశాల నేతలను యుద్ధ నేరగాళ్లుగా ప్రకటించి విచారణ జరపాల్సి ఉంది. ఇందుకోసం అంతర్జాతీయంగా శాంతి శక్తులు మరింతగా డిమాండ్ చేయాల్సి ఉంది.

మారణహోమం సందర్భంగా యూదుల పట్ల హిట్లర్ అనుసరించిన వైఖరికీ ఇప్పుడు అరబ్బుల పట్ల నెతన్యాహు చేస్తున్నదానికి ఎలాంటి తేడా లేదని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ బుధవారం నాడు తమ పార్లమెంటులో చేసిన వ్యాఖ్య నూటికి నూరుపాళ్లు నిజం. హిట్లర్ జర్మనీ, ఆక్రమిత ప్రాంతాల్లో నాజీ శిబిరాలను నిర్వహిస్తే ఇజ్రాయిల్ నేడు గాజాను అలాంటి దుర్మార్గాల కేంద్రంగా మార్చివేసింది. అంతర్జాతీయ చట్టాలు, సాంప్రదాయాలను ఉల్లంఘించి యుద్ధ నేరాలకు పాల్పడుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి పౌరులను తరిమికొట్టటం, ఐరాస కేంద్రాలతో సహా ఆసుపత్రులు, విద్యా సంస్థలు, నిర్వాసిత శిబిరాల మీద వైమానిక, టాంకులతో దాడులు జరపటం నాజీల దుర్మార్గాల కంటే తక్కువేమీ కాదు.

దేశ ప్రేమికుల్ని ఎగతాళి చేస్తున్న దేశద్రోహులు



డాక్టర్ దేవరాజు మహారాజు

'బీజేపీకి మెజార్టీ ఉన్నందువల్ల పార్లమెంట్‌ను రద్దు చేసి ప్రెసిడెంట్స్ రూల్ లాంటిది పెట్టినా పెడతారు. ఈ దిశగా వారు రాజ్యాంగాన్ని సవరించినా ఆశ్చర్యపోనక్కర లేదు. మనుషులంతా సమానం కాదనీ, పుట్టుకను బట్టి మనుషులను చీల్చిన మూడు వేల ఏండ్ల నాటి వారసత్వాన్ని కొనసాగిస్తున్న వారు దేశంలో అధికారంలో ఉన్నారు. పైగా వారిది సనాతన ధర్మ సంప్రదాయం అని చెప్పుకుంటున్నారు. వారు పవిత్ర గ్రంథాలుగా చెప్పుకునేవన్నీ అమానవీయ విలువలకు పట్టం కట్టేవే. ఇలాంటి వారు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలందరికీ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అందాలని చెప్పిన ఈ దేశ రాజ్యంగానికి విలువనిస్తారా? భారతదేశాన్ని ఆధునిక ప్రపంచంలోకి నడిపించిన మన రాజ్యాంగాన్ని దాని విలువల్ని నిలబెడతారా?- అని అనుమానపడాల్సి వస్తోంది. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఈ దేశ పౌరులకు పూర్తిగా అర్థమైంది. దీన్ని ఇలాగే కొనసాగిస్తే దేశంలో రాబోయేది ఇక ఫాసిజమే!

- లోక్‌సభ పూర్వ సెక్రటరీ జనరల్ పి.డి.టి. ఆచారి

హోంమంత్రిగా ఉన్నప్పుడు ఆరెస్సెస్‌ను నిషేధించిన భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ 'హిందూ రాష్ట్రం' గురించి ఏమన్నారో చూడండి-"నా దృష్టిలో భారతదేశం హిందూదేశంగా మారదు. హిందూ మతమే భారత దేశం కాదు. మైనార్టీలు కూడా మన దేశంలో నివసిస్తున్నారని, వారి భద్రతకు ఏర్పాట్లు చేయడం మన కర్తవ్యమని గుర్తుంచుకోవాలి! ఈ దేశం అందరిది. అది ఏ మతం వారైనా, ఏ కులం వారైనా అందరూ ఈ దేశ పౌరులే! పాకిస్థాన్ అనుసరిస్తున్న మార్గాన్ని మనం అనుసరించలేం. మన లౌకిక లక్ష్యాలు రక్షించబడాలని- మనం గుర్తుంచుకోవాలి! ఇక్కడ ప్రతి ముస్లిం, ప్రతి క్రిస్టియన్ ఇంకా ఇతర మైనార్టీలు తాము ఇక్కడ సురక్షితంగా ఉన్నామని, భారతీయపౌరులుగా సమాన హక్కులు కలిగి ఉన్నామనీ విశ్వసిస్తున్నారు. ఈ విషయం మనం గుర్తుంచు కోవడంలో విఫలమైతే, దీనికి విస్తృత ప్రచారం ఇవ్వడంలో విఫలమైతే, అది మన వారసత్వానికీ, దేశానికీ ఘోర అవమానం జరిగినట్టే"-అని అన్నారు సర్దార్ పటేల్.

ఈ రోజు దేశద్రోహులు అధికారంలోకి వచ్చారు కాబట్టి, దేశ ప్రేమికుల్ని ఎగతాళి చేస్తున్నారు. ముస్లింలయినందు వల్ల వారిని రెండవస్థాయి పౌరులుగా చూస్తున్నారు. మాట్లాడితే ఈ దేశంలోని ముస్లింలంతా పాకిస్థాన్ వెళ్ళి పోవాలని ఆదేశాలిస్తున్నారు. ముస్లింల ఇళ్ళ మీదికి బుల్‌డోజర్లు పంపుతున్నారు. దేశభక్తి గురించి మహోపన్యా సాలిచ్చే ఈ దేశద్రోహులకు తెలియని విషయాలు చాలా ఉన్నాయి. తెలిసినా, తెలియనట్టే ప్రవర్తిస్తుంటారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో అసలే పాలుపంచుకోని ఆరెస్సెస్ వారికి దేశభక్తి గురించి మాట్లాడే అర్హత ఉందా? ఆలోచించండి! భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎనిమిది లక్షల మంది ముస్లింలు తమ ప్రాణాల్ని నజరానాగా సమర్పించారని వీరికి తెలుసా? ఈ విషయం ఏ ముస్లిం రచయితో రాయలేదు. తారాచంద్ అనే చరిత్రకారుడు రాశాడు. ఈయన అలహాబాదు విశ్వవిద్యాలయానికి 1940లలో వైస్ ఛాన్సలర్‌గా పని చేశారు. బ్రిటీష్ వారి ఈస్ట్‌ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా తొలి యుద్ధం చేసిన వాడు సిరాజుద్దౌలా. ఒకప్పటి బెంగాల్ నవాబు. రెండో యుద్ధం చేసిన వాడు మరో బెంగాల్ నవాబు మీర్ ఖాసిం. దేశ చరిత్రలో "క్విట్ ఇండియా" (భారత్ ఛోడో ఆందోళన్) ఒక మహోన్నత పోరాటం. దాన్ని ప్రతిపాదించిన వాడు ముస్లిం. యూసుఫ్ మెహర్ అలీ. ఒక సోషలిస్ట్ నాయకుడు. 1942లో బొంబాయి మేయర్‌గా పనిచేశాడు. ఎరవాడ సెంట్రల్ జైలులో, జైలు జీవితం గడిపాడు. 'సైమన్ గో బ్యాక్' - నినాదం ఇచ్చింది కూడా ఈ యూసుఫ్ మెహర్ అలీయే.

'జై హింద్' నినాదాన్ని హిందుత్వవాదులు స్వంతం చేసుకోవడానికి తాపత్రయపడుతున్నారు గానీ, ఆ నినాదాన్ని రూపొందించింది మన హైదరాబాదు వాడైన అబీద్ హుస్సేన్ సఫ్రానీ. సాఫ్రాన్ అంటే కాషాయ రంగు. హిందువులకు ప్రియమైన ఆ రంగును తన పేరు చివర తగిలించుకుని, పరమత సహనంలోని ఔన్నత్యాన్ని చాటి చెప్పిన వాడు. 1857లో ప్రథమ స్వాతంత్ర్యోద్యమాన్ని ప్రారంభించిన వాడు ముస్లిం- చివరి మొఘల్ చక్రవర్తి బహద్దూర్ షా జఫర్! కొందరు తప్పుగా మంగల్ పాండే అని ప్రచారం చేస్తున్నారు. 1917లో గాంధీజీ ప్రాణాల్ని కాపాడింది కూడా ఒక ముస్లిమే- గాంధీజీ బీహార్ చంపారన్‌లో ఉన్నప్పుడు సూప్‌లో విషం కలిపి, ఆయనతో తాగించి చంపాలని బ్రిటిష్ వారు కుట్ర చేశారు. అప్పుడు అక్కడ వంటవాడిగా ఉన్న బతక్ మియా అన్సారీ తెగించి, గాంధీజీకి చెప్పి, తాగకుండా అడ్డుకోగలిగాడు. వారు చేస్తున్న కుట్ర బయట పెడితే గనక, తనను తన కుటుంబాన్ని సర్వనాశనం చేస్తామని బ్రిటీష్ వారు బెదిరించినా కూడా బతక్‌మియా అన్సారీ తెగించి అలా చేయడమంటే మాటలు కాదు గదా? ఎంత తెగువ, ఎంత ధైర్యం, ఈ దేశం మీద ఎంతప్రేమ ఉండాలీ?

భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారులకు అండమాన్‌లోని- కాలాపానీ-సెల్యులర్ జైలులో అత్యంత కఠినమైన శిక్షలు విధించే వారు. అలా శిక్షలు అనుభవించిన దేశభక్తులలో తొంబై అయిదు శాతం మంది ముస్లింలేనన్నది మరువకూడదు. భారతరత్న అబ్దుల్ కలాం ఆజాద్ కూడా భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నందుకు నాటి బ్రిటీష్ ప్రభుత్వం ఆయనను 14 ఏండ్లు జైల్లో పెట్టింది. ఇలాంటి వివరాలు దేశ ప్రజల్లో చాలా మందికి తెలియకపోవచ్చు. తరాలు మారాయి. జీవనశైలి మారింది. వందేళ్ల క్రితం ఏం జరిగిందో తెలుసుకోవాల్సిన అవసరమేమిటీ? అని కొంతమంది అనుకోవచ్చు. నిజాలు, వాస్తవాలు కావాలనుకున్నవారు తెలసుకోవాలి. అబద్ధపు బతుకు బతకాలనుకుంటే ఏమీ తెలుసుకోనక్కరలేదు. వివేచనతో వాస్తవాలు గ్రహించాలనుకుంటే మాత్రం ఆనాటి ఆ త్యాగమూర్తులను స్మరించుకోవాలి. లేకపోతే అబద్ధపు కథలు చెప్పి, బూటకపు మాటలతో బురిడి కొట్టించే పార్టీలు, నాయకులు మన చుట్టే ఉన్నారు. ముఖ్యంగా సమకాలీన సమాజంలో ఎల్లవేళలా జాగరూకతతో ఉండాల్సిన అవసరం ఇప్పుడు వచ్చింది గనక-తప్పక తెలుసుకుంటూ ఉండాలి!


నిజాయితీ, ఆత్మగౌరవం అంటే ఏమిటో తెలుసుకోవడానికి ఒక చిన్న కథను పరిశీలిద్దాం-ఒక ఎడారి ప్రాంతపు వ్యాపారి తను సుఖంగా ప్రయాణాలు చేయడానికి ఒక ఒంటెను కొనాలనుకున్నాడు. ఒక వ్యక్తి దగ్గర బేరమాడి ఒంటెను కొన్నాడు. ఇంటికి వెళ్లి ఒంటెను శుభ్రంగా కడగమని పనివాడికి చెప్పాడు. పనివాడు ఒంటెను కడుగుతుంటే దాని వీపు మీద నుండి చిన్న సంచి కింద పడింది. పనివాడు అది తీసుకువెళ్ళి తన యజమానికి ఇచ్చాడు. యజమాని ఆ చిన్న సంచి విప్పి చూశాడు. ఆశ్చర్యంగా అందులో రత్నాలు ధగధగా మెరిసిపోతూ కనిపించాయి. "ఇది వెంటనే తీసుకువెళ్ళి మనకు ఒంటెను అమ్మిన వ్యక్తికి ఇచ్చేయాలి" అన్నాడు యజమాని.

"హుజూర్-ఇది ఎవరూ చూడలేదు కదా? మీరే ఉంచేసుకోవచ్చు-ఉంచేసుకోండి!"- అన్నాడు పనివాడు.

"నాకు చెపుతున్నావ్ కానీ, ఆ పని నువ్వెందుకు చేయలేదూ? ఈ సంచి నీకు దొరికినట్టు నాకు తెలియదు కదా?" - అన్నాడు యజమాని.

"అయ్య బాబోయ్! మీకు అలా ఎలా ద్రోహం చేస్తాను హుజూర్? నేను మీ ఉప్పు తిని బతుకుతున్న వాణ్ణయ్యా!"- అన్నాడు పనివాడు.

"నువ్వు-నన్నే మోసం చేయలేక పోయావు...బావుంది! కానీ-మరి నేనూ? నన్ను నేను ఎలా మోసగించుకోనూ?"



Abid Hasan Safrani, INA Soldier

అన్నాడు యజమాని.కొంత అర్థమయ్యీ, కొంత అర్థంకాక తెల్లముఖం వేశాడు పనివాడు.

రత్నాలున్న చిన్న సంచిని తీసుకెళ్ళి వ్యాపారి, ఒంటెను అమ్మిన వ్యక్తికి అందజేశాడు. అతని ముఖం నవ్వుతో విప్పారింది.

"మిమ్మల్ని చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉంది. నావి నాకు తిరిగి ఇచ్చేశారు. ఈ రోజుల్లో మీలాంటి వారు ఉండడం చాలా అరుదు-సంతోషంగా ఒక మాట చెపుతున్నాను వినండి! ఇందులోంచి మీకు నచ్చిన రత్నాలు తీసుకొండి. నేనిచ్చే బహుమతి అనుకోండి!" అన్నాడు ఒంటెను అమ్మిన వ్యక్తి.

"రెండు తీసుకునే మీకు ఇచ్చానండి" అని అన్నాడు వ్యాపారి. ఒంటెను అమ్మిన వ్యక్తి అతని వైపు అనుమానంగా చూసి, రత్నాలు లెక్కబెట్టుకున్నాడు. అన్నీ సరిగానే ఉన్నాయనుకుని.

అదేమిటీ? మీరేమీ తీసుకోలేదు కదా? అన్నీ సరిగానే ఉన్నాయి"-అన్నాడు.

"అయ్యా! నేను తీసుకున్నవి - నా నిజాయితీ- నా ఆత్మగౌరవం! ఆ రెండు రత్నాలు నా దగ్గరే పెట్టుకుని, మీ రత్నాలు మీకు ఇచ్చేశా" అన్నాడు వ్యాపారి. నిజాయితీపరుడి విలువను అర్థం చేసుకోవాల్సిందే తప్ప, డబ్బుతో, సంపదతో, రత్నాలతో కొలవలేం! ఇలాంటి కథలు మన దేశంలో అధికారంలో ఉన్న ఆరెస్సెస్, బీజేపీకి నచ్చవు. ఎందుకంటే వారికి నిజాయితీ, ఆత్మగౌరవాలు అక్కరలేదు. వాటిని తీసుకెళ్ళి కార్పోరేట్లకు అప్పగించి, ప్రజల్ని పీడిస్తుం టారు. ఒకప్పుడు ఇదే ఆరెస్సెస్, ఇదే భారత ప్రభుత్వంతో ఎందుకు నిషేధించబడిందో ఆత్మవిమర్శ చేసుకోరు!

హోంమంత్రిగా ఉన్నప్పుడు ఆరెస్సెస్‌ను నిషేధించిన భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ 'హిందూ రాష్ట్రం' గురించి ఏమన్నారో చూడండి- "నా దృష్టిలో భారతదేశం హిందూ దేశంగా మారదు. హిందూ మతమే భారత దేశం కాదు. మైనార్టీలు కూడా మన దేశంలో నివసిస్తున్నారని, వారి భద్రతకు ఏర్పాట్లు చేయడం మన కర్తవ్యమని గుర్తుంచుకోవాలి! ఈ దేశం అందరిది. అది ఏ మతం వారైనా, ఏ కులం వారైనా అందరూ ఈ దేశ పౌరులే! పాకిస్థాన్ అనుసరిస్తున్న మార్గాన్ని మనం అనుసరించలేం. మన లౌకిక లక్ష్యాలు రక్షించబడాలని-మనం గుర్తుంచుకోవాలి! ఇక్కడ ప్రతి ముస్లిం, ప్రతి క్రిస్టియన్ ఇంకా ఇతర మైనార్టీలు తాము ఇక్కడ సురక్షితంగా ఉన్నామని, భారతీయపౌరులుగా సమాన హక్కులు కలిగి ఉన్నామనీ విశ్వసిస్తున్నారు. ఈ విషయం మనం గుర్తుంచు కోవడంలో విఫలమైతే, దీనికి విస్తృత ప్రచారం ఇవ్వడంలో విఫలమైతే, అది మన వారసత్వానికీ, దేశానికీ ఘోర అవమానం జరిగినట్టే"-అని అన్నారు సర్దార్ పటేల్. దేశ సమగ్రతకు పాటు పడిన దృఢ సంకల్పుడాయన! ఉక్కు మనిషి !! అందవల్ల ప్రస్తుతం బీజేపీతో పోరాడవల్సింది, అధికారం కోసం కాదు - దేశ సమగ్రతకోసం అని ప్రధాన విపక్షాలన్నీ ఏక కంఠంతో అంటున్నాయి. "భారత్ జోడో-నఫ్రత్ ఛోడో"- అని దేశ ప్రజలంతా అంటున్నారు.

భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారులకు అండమాన్‌లోని- కాలాపానీ-సెల్యులర్ జైలులో అత్యంత కఠినమైన శిక్షలు విధించే వారు. అలా శిక్షలు అనుభవించిన దేశభక్తులలో తొంబై అయిదు శాతం మంది ముస్లింలేనన్నది మరువకూడదు. భారతరత్న అబ్దుల్ కలాం ఆజాద్ కూడా భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నందుకు నాటి బ్రిటీష్ ప్రభుత్వం ఆయనను 14 ఏండ్లు జైల్లో పెట్టింది. ఇలాంటి వివరాలు దేశ ప్రజల్లో చాలామందికి తెలియకపోవచ్చు. తరాలు మారాయి. జీవనశైలి మారింది. వందేళ్ల క్రితం ఏం జరిగిందో తెలుపుకోవాల్సిన అవసరమేమిటీ? అని కొంత మంది అనుకోవచ్చు. నిజాలు, వాస్తవాలు కావాలనుకున్నవారు తెలుసుకోవాలి. అబద్ధపు బతుకు బతకాలనుకుంటే ఏమీ తెలుసుకోనక్కరలేదు. వివేచనతో వాస్తవాలు గ్రహించాలనుకుంటే మాత్రం ఆనాటి ఆ త్యాగమూర్తులను స్మరించుకోవాలి. లేకపోతే అబద్ధపు కథలు చెప్పి, బూటకపు మాటలతో బురిడి కొట్టించే పార్టీలు, నాయకులు మన చుట్టే ఉన్నారు.

- సుప్రసిద్ధ సాహితీ వేత్త, జీవశాస్త్రవేత్త (మెల్బోర్న్ నుంచి)

మెయిల్ @ నవతెలంగాణ

తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. ఇది హర్షించదగిన విషయమే. కానీ అధికారులు, ప్రభుత్వ పెద్దలు ఎక్కడా పర్యవేక్షించిన దాఖలాలు లేవు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెరిగిన ప్రయాణీకులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచకపోగా, అనేక చోట్ల ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులను తగ్గించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా దూర ప్రాంతాలకు ఆర్టీసీ బస్సుల్లో వెళ్లే ప్రయాణికులు గంటల తరబడి బస్టాండ్‌లలో వేచి ఉండాల్సి వస్తుంది. దీన్ని సరిదిద్దకుంటే భవిష్యత్‌లో మహాలక్ష్మి పథకం ఆభాసుపాలు కాక తప్పదు.ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ ఆర్టీసీకి గొప్ప పేరుంది. అత్యధికంగా ఈ బస్సుల్లోనే ప్రయాణిస్తుంటారు. ఈ సంస్థ 6,479 స్వంత, 2,618 అద్దె బస్సులతో కలిపి మొత్తము 9,097 బస్సులను నడుపుతోంది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 21 డివిజన్లలో 99 బస్‌డిపోల్లో అన్ని స్థాయిల్లో 44,648 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. మహాలక్ష్మి స్కీమ్‌ను ప్రారంభించక ముందు 69 శాతం ఆక్యుపెన్సీ రెషియాతో బస్సులు నడుస్తుండగా..ప్రస్తుతం 90 శాతానికి పెరిగింది. సగానికి పైగా డిపోల్లో వంద శాతం అక్యుపెన్సీతో ప్రయాణికులు వెళ్తున్నారు.

ఉచిత ప్రయాణంపై పర్యవేక్షణేదీ?

గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల్లోని మహిళలు మహాలక్ష్మి పథకాన్ని వినియోగించుకుంటున్నారు. గతం కన్నా ఇరవై శాతానికి పైగా ప్రయాణీకుల సంఖ్య పెరగడం ఇందుకు నిదర్శనం. సగటున రోజుకు 35 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకున్నట్లు ఆర్టీసీ ఎండి సజ్జనార్ ప్రకటించారు. ఆర్టీసీలో ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగినప్పటికీ, ఒక్క బస్సును కూడా పెంచలేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా రోజు వారి ప్రయాణం చేసే విద్యార్థులు, ఉద్యోగులు, చిరు వ్యాపారులు తంటాలు పడుతున్నారు. వీకెండ్, సోమ వారాలు.. ఇతర సెలవు రోజుల్లో ఉద్యోగులు, విద్యార్థులు స్వస్థ లాలకు ఆర్టీసీ బస్సులో రావాలంటే జంకే పరిస్థితి నెలకొంది. ఎక్స్‌ప్రెస్ బస్సులు తగ్గించడం, సూపర్ లగ్జరీ బస్సులు సరిపోక పోవడంతో హైదరా బాద్ నుండి స్వస్థలాలకు వచ్చి వెల్లడం ఫజిల్‌గా మారింది. కరీంనగర్ రీజియన్ పరిధిలో 11 డిపోల్లో 207 ఎక్స్‌ప్రెస్ బస్సులుండగా గతంలో వందకు పైగా హైదరాబాద్‌కు వేసే వారు.. వాటి సంఖ్యను తగ్గించడం వల్ల ప్రస్తుతం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. హైదరాబాద్ రూట్లలో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో వెళ్లాల్సి ఉన్న ప్రయాణికులకు బస్సులు దొరకని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయంపై బస్టాండ్‌లోని మేనేజర్, ఇతర సిబ్బంది నుండి ప్రయాణికులకు స్పందన కరువవుతోంది. బస్టాండ్‌లో ఎక్స్ ప్రెస్ బస్సుల సమయ వేళలను ప్రదర్శించడం లేదు. సూపర్ లగ్జరీ బస్సులో వెళ్లేవారు అడ్వాన్స్ బుక్ చేసుకుంటున్నారు. ఇందుకు ఒక టికెట్‌పై అద నంగా సుమారు 30 నుండి 40 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నది ఆర్టీసీ.

మహాలక్ష్మి పథకంలో మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి రీయింబర్స్‌మెంట్ చెల్లింపుపై రాష్ట్ర ప్రభుత్వం నుండి క్లారిటీ లేదు. గత ప్రభుత్వ మాదిరిగానే రాయితీలు ఇవ్వకుండా ఎగవేస్తాయా అన్న ఆందోళనలో ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారనడంలో సందేహం లేదు. అయితే దీనిపై స్పష్టత ఇస్తే బాగుంటుందని సిబ్బందితో పాటు ప్రజలు కూడా కోరుతున్నారు. బస్సుల్లో మహిళల తాకిడి ఎక్కువ కావడంతో అనేక చోట్ల ప్రయాణికులతో డ్రైవర్లు, కండక్టర్లు కొంత ఘర్షణ పడుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఆర్టీసీ సిబ్బంది కూడా సరిపోక పోవడంతో బస్టాండ్‌లలో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాలకు గురౌతున్నారు. మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి పక్షం రోజులు గడిచినా సంబంధిత మంత్రిత్వ శాఖ, ఉన్నత అధికారులు సమీక్షించలేదనే విమర్శలు వస్తున్నాయి. ఉచిత బస్సు సౌకర్యంతో ప్రయాణికులు పెరిగే అవకాశం ఉందనేది ముందుగానే ప్రభుత్వానికి తెలుసు. అయినప్పటికీ ముందస్తు చర్యలేవీ చేపట్టకపోవడం వల్ల ప్రయాణికుల నుండి వ్యతిరేకత వస్తోంది. డిసెంబర్ 31, సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రయాణికుల ఇబ్బందులు మరింత పెరిగే అవకాశాలున్నాయి. దీన్ని బట్టి ఇప్పటికైనా సంబంధిత మంత్రి, ఆర్టీసీ అధికారులతో కలిసి ప్రయాణికుల ఇబ్బందులపై చరించాల్సిన అవసరం ఉన్నది. అలాగే ప్రయాణికులకు సరిపడా కొత్త బస్సులను కొనుగోలు చేస్తే తప్ప ఈ సమస్యకు పరిష్కారం దొరకదు.

- చిలగాని జనార్ధన్, 8121938106



ఆయుధ ఒప్పందం

స్వార్థం, లాభం చేతుల్లో చిక్కి
శాంతిని దూరంగా చీకట్లో నెట్టేసి
రాజకీయ నీడలో
ఆయుధ ఒప్పందం
నిశ్శబ్దంగా జరిగిపోయింది.

తుపాకులు, ఇతర యుద్ధ సామాగ్రీ
అమ్ముడుపోతాయి
చేతులు మారి తిరుగుతున్న ఆయుధాలు
ఇప్పుడు బహిరంగ రహస్యం.

కొందరి డబ్బు
ఆయుధాలు కొని
యుద్ధానికి ఆజ్యం పోస్తుంది.

ఎందరో అమాయకులు
యుద్ధానికి మూల్యం చెల్లిస్తారు.

యుద్ధం
ఆయుధాల పవర్ గేమ్ కాదు.

యుద్ధం తరువాతే
ఆర్తనాదాల శబ్దం
రణభేరిని మించి మోగుతుంది.

- కుడికాల వంశీధర్
9885201600

కేరళ గవర్నర్ దిక్కుమాలిన చర్యలు

ప్రజాస్వామిక నిబంధనలను గవర్నరు తుంగలో తొక్కారు. యూనివర్శిటీ ప్రతిపాదించిన పేర్లను తిరస్కరిస్తూ, ఇద్దరు మినహా అన్ని సెనేట్ సీట్లను సంఘపరివార్‌కు చెందిన వ్యక్తులతో నింపేశారు. గవర్నర్ నామినేట్ చేసిన వారిలో ఆరెస్సెస్ అధ్యాపక పరిషత్ ఆఫీస్ బేరర్లు అయిన ఉపాధ్యాయులు ఉన్నారు. పాత్రికేయులు, క్రీడలు, న్యాయవాదులు, సాంస్కృతిక వ్యవహారాల కేటగిరీలలో కూడా ఆరెస్సెస్, బీజేపీకి చెందిన పురుషులు, మహిళలను నియమించారు. మరీ దారుణమైన విషయమేమిటంటే హ్యుమానిటీస్, సైన్స్, ఆర్ట్స్, స్పోర్ట్స్ విభాగాల్లో మెరిట్ ప్రాతిపదికన యూనివర్సిటీ ఎంపిక చేసి పంపిన నలుగురు విద్యార్థుల స్థానంలో ఆరెస్సెస్ అనుబంధ విద్యార్థి విభాగమైన ఏబీవీపీకి చెందిన నలుగురు విద్యార్థులను గవర్నరు నామినేట్ చేయడం.

ప్రతిపక్షపాలిత రాష్ట్రాల్లోని గవర్నర్లు కేంద్రంలోని పాలక పార్టీ రాజకీయ ఎజెండాను ముందుకు తీసుకెళ్లే సాధనాలుగా వ్యవహరిస్తున్నారు. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యకలాపాలు నెరవేరకుండా ఇబ్బందులు పెట్టడమే పనిగా పెట్టుకున్నారు. కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్ పాత్ర తీవ్ర విఘాతం కలిగించేది గాను, అసహ్యకరంగాను ఉంది. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన ఎనిమిది బిల్లులను ఆయన ఆమోదం తెలపడం కానీ, బిల్లులను పున:పరిశీలన కోసం అసెంబ్లీకి తిరిగి పంపడం కానీ చేయకుండా అలానే తొక్కిపట్టి ఉంచుతున్నారు. వీటిలో రెండు బిల్లులను రెండేళ్లుగా ఆయన వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను తొక్కిపట్టుకు కూర్చొన్న పంజాబ్ గవర్నర్ నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు స్పందిస్తూ, గవర్నర్‌కు అలాంటి హక్కు లేదని స్పష్టం చేసింది.

ఇదే అంశంపై కేరళ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు, దీనిపై ఒక నివేదిక ఇవ్వాలని రాజ్‌భవన్ కార్యదర్శిని ఆదేశించింది. ఇంతలో గవర్నరు ఒక బిల్లుకు ఆమోదం తెలిపి, మిగతా ఏడు బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 300 ప్రకారం, కొన్ని బిల్లులను మాత్రమే రాష్ట్రపతికి పంపవచ్చు కాబట్టి ఇది ఒక మోసపూరిత చర్య. ఈ బిల్లులను రాష్ట్రపతికి పంపడం ద్వారా, వాటిని శాశ్వతంగా పాతర వేయడానికి వీలు కల్పించడమే. రాష్ట్రపతికి నివేదించిన బిల్లులకు మోక్షం ఎప్పుడు లభిస్తుందో తెలీదు. ఇందుకు సంబంధించి రాజ్యాంగంలో నిర్దిష్ట కాలపరిమితి ఏదీ లేనందున వాటిని నిరవధికంగా నిలిపివేయబడతాయి.

ఇటువంటి చర్యల ద్వారా అసెంబ్లీ శాసన నిర్మాణ అధికారాలను అడ్డుకోవడంతో పాటు, ఖాన్ ఇప్పుడు ఆరెస్సెస్- బీజేపీ సిబ్బందితో విశ్వవిద్యాలయ నిర్ణయాధికార సంస్థలను నింపేందుకు బరితెగించారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ హోదాలో గవర్నర్ విశ్వవిద్యాలయ సెనేట్‌లో నిర్దిష్ట సంఖ్యలో నామినేటెడ్ సీట్లను భర్తీ చేయాల్సి ఉంటుంది. కేరళ యూనివర్శిటీ విషయానికి వస్తే, 23 మంది నామి నేటెడ్ సభ్యులలో, 17 మందిని ఛాన్సలర్, ఆరుగురిని రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేసింది. 17 నామినేటెడ్ సీట్లలో ఇద్దరు హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, నలుగురు ప్రతిభావంతులైన విద్యార్థులు, పరిశోధనా సంస్థల ప్రతినిధులు, సాంస్కృతిక సంస్థలు, మీడియాకు చెందినవారు ఉన్నారు. సాధారణంగా, నామినేషన్ ప్రతిపాదనలను విశ్వవిద్యాలయం పంపుతుంది. అలా వచ్చిన జాబితాను ఛాన్సలర్ ఆమోదిస్తారు. ప్రత్యేకించి ఈ విషయంలో యూనివర్సిటీలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులనే వర్శిటీ అధికారులు ప్రతిపాదించడం జరిగింది.



అయితే, ఈ కేసులో ఛాన్సలర్‌గా, అన్ని సంప్రదాయాలు, ప్రజాస్వామిక నిబంధనలను గవర్నరు తుంగలో తొక్కారు. యూనివర్శిటీ ప్రతిపాదించిన పేర్లను తిరస్కరిస్తూ, ఇద్దరు మినహా అన్ని సెనేట్ సీట్లను సంఘపరివార్‌కు చెందిన వ్యక్తులతో నింపేశారు. గవర్నర్ నామినేట్ చేసిన వారిలో ఆరెస్సెస్ అధ్యాపక పరిషత్ ఆఫీస్ బేరర్లు అయిన ఉపాధ్యాయులు ఉన్నారు. పాత్రికేయులు, క్రీడలు, న్యాయవాదులు, సాంస్కృతిక వ్యవహారాల కేటగిరీలలో కూడా ఆరెస్సెస్, బీజేపీకి చెందిన పురుషులు, మహిళలను నియమించారు. మరీ దారుణమైన విషయమేమిటంటే హ్యుమానిటీస్, సైన్స్, ఆర్ట్స్, స్పోర్ట్స్ విభాగాల్లో మెరిట్ ప్రాతి పదికన యూనివర్సిటీ ఎంపిక చేసి పంపిన నలుగురు విద్యార్థుల స్థానంలో ఆరెస్సెస్ అనుబంధ విద్యార్థి విభాగమైన ఏబీవీపీకి చెందిన నలుగురు విద్యార్థులను గవర్నరు నామినేట్ చేయడం. కాలికట్ యూనివర్శిటీ సెనేట్‌కు కూడా అదే పద్ధతిలో నామినేట్ చేశారు. ఇక్కడ కూడా ఆరెస్సెస్, బీజేపీకి చెందిన వారే నామినేట్ అయ్యారు.

కేరళలోని ఉన్నత విద్యాసంస్థలను కాషాయీకరించేందుకు గవర్నరు ఈ విధంగా బరితెగించడాన్ని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ), యువజన, ఉపాధ్యాయ సంఘాలు, లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ తీవ్రంగా నిరసించాయి. కాలేజీలు, యూనివర్సిటీ క్యాంపస్‌లలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన విద్యార్థుల ఆందోళనలు ఉధృతమయ్యాయి. నలుగురు ఏబీవీపీ విద్యార్థులను సెనేట్‌కు ఎంపిక చేసిన గవర్నరు చర్యపై హైకోర్టు ఇప్పటికే స్టే విధించింది. విద్యార్థుల నుంచి పెద్దయెత్తున నిరసనలు వ్యక్తమవడంపై గవర్నర్ అసహనంతో రగిలిపోయారు. తన దురుసు ప్రవర్తనతో ఘర్షణలు సృష్టించేందుకు యత్నించారు. ఆర్ఎస్ఎస్ ప్రాయోజిత ట్రస్ట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు కాలికట్ యూనివర్శిటీని సందర్శిస్తానని ఆయన ప్రకటించారు. నగరంలోని ప్రభుత్వ అతిథి గృహంలో కాకుండా క్యాంపస్‌లోని యూనివర్శిటీ గెస్ట్‌హౌస్‌లో బస చేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. విద్యార్థులు నిరసన తెలిపితే వారిని ముఖ్యమంత్రి పంపిన క్రిమినల్స్ అంటూ వారిని దుర్భాషలాడనారంభించారు. గెస్ట్‌హౌస్‌లో బీజేపీ నేతలతో సమావేశమైన అనంతరం ఆయన రాజ్‌భవన్ ద్వారా ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు, అందులో "రాష్ట్రంలో రాజ్యాంగ యంత్రాంగం పతనానికి ఇది నాంది" అని పేర్కొన్నారు. కొద్దిరోజుల క్రితం ఆయన రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీని ప్రకటించే విషయం గురించి మాట్లాడారు.

ఉన్నత విద్యను కాషాయీకరించేందుకు గవర్నరు చేస్తున్న యత్నాలకు వ్యతిరేకంగా భారతీయ విద్యార్థి ఫెడరేషన్, ఇతర ప్రజాస్వామిక సంస్థలు నిరంతర పోరాటం సాగిస్తుండగా, కాంగ్రెస్, దాని అనుబంధ విద్యార్థి సంఘం అత్యంత గర్హనీయమైన వైఖరిని తీసుకున్నాయి. నామినేటెడ్ సీట్లను ఆరెస్సెస్‌తో భర్తీ చేసిన గవర్నర్ చర్య తప్పు అని కేరళ స్టూడెంట్స్ యూనియన్ (కెఎస్‌యు) కానీ, కాంగ్రెస్ పార్టీ కానీ ఇప్పటివరకు ఖండించిన పాపాన పోలేదు.. వారి గుడ్డి మార్క్సిస్ట్ వ్యతిరేక వైఖరి ఆరెస్సెస్ సిబ్బంది ఉన్నత విద్యలో చొరబాటును, దాని వల్ల ఉన్నత విద్యకు ఎదురయ్యే ముప్పును విస్మరించేలా చేస్తుంది. ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ప్రవర్తన రాజ్యాంగబద్ధమైన ఆ పదవిలో ఉండే వ్యక్తి పాటించాల్సిన నియమ నిబంధనలన్నిటినీ ఉల్లంఘించేదిగా ఉంది. ముఖ్యమంత్రి పైనా, రాష్ట్ర ప్రభుత్వం పైనా ఆయన చేస్తున్న బెదిరింపులు, దూషణలను కేరళ ప్రజలు సహించరు. గవర్నర్ దిక్కుమాలిన చర్యలను ఉపయోగించుకుని రాష్ట్రంలో తన ప్రభావాన్ని పెంచుకోవచ్చని బీజేపీ భావిస్తే అంత కంటే దారుణమైన పొరపాటు ఇంకొకటి ఉండదు.

ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ప్రవర్తన రాజ్యాంగబద్ధమైన ఆ పదవిలో ఉండే వ్యక్తి పాటించాల్సిన నియమ నిబంధనలన్నిటినీ ఉల్లంఘించేదిగా ఉంది. ముఖ్యమంత్రిపైనా, రాష్ట్ర ప్రభుత్వం పైనా ఆయన చేస్తున్న బెదిరింపులు, దూషణలను కేరళ ప్రజలు సహించరు. గవర్నర్ దిక్కుమాలిన చర్యలను ఉపయోగించుకుని రాష్ట్రంలో తన ప్రభావాన్ని పెంచుకోవచ్చని బీజేపీ భావిస్తే అంతకంటే దారుణమైన పొరపాటు ఇంకొకటి ఉండదు.

(పీపుల్స్ డెమొక్రసీ సంపాదకీయం)

రాజరాజేశ్వర కాటన్ పరిశ్రమలో అగ్నిప్రమాదం



- సుమారు రూ.60 లక్షల పత్తి దగ్ధం

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా ములుగు మండలం జాకారం సమీపంలోని శ్రీ రాజరాజేశ్వర కాటన్ ఇండస్ట్రీలో ఎయిర్ కంప్రెషర్‌లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు ఎగిసిపడి సుమారు రూ.60 లక్షల విలువచేసే పత్తి కాలిపోయి తీవ్ర నష్టం వాటిల్లింది. ఇండస్ట్రీ యజమానులు, సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం మధ్యాహ్నం 12.30 గంటలకు జిన్నింగ్ మిల్లు నడుస్తున్న క్రమంలో మిల్లులోని ఎయిర్ కంప్రెషర్‌లో షార్ట్ సర్క్యూట్ వచ్చి మంటలు ఎగసిపడ్డాయి. ఆ మంటలు పత్తిపై పడి అంటుకొని పొగ రావడంతో యజమానులు అప్రమత్తమయ్యారు. అప్పటికే మిల్లులో సుమారు రూ.2 కోట్ల విలువైన పత్తి నిలువ చేసి ఉంది. యజమానులు, సిబ్బంది అప్రమత్తమై మిల్లులో ఏర్పాటుచేసిన ఫైర్ సేఫ్టీ సాయంతో మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తూ వెంటనే ములుగు, పరకాల, నర్సంపేట ఫైర్ స్టేషన్లకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న ఫైర్ ఇంజన్లు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. దాంతో సుమారు రూ.1.40 కోట్ల విలువగల పత్తిని కాపాడుకోగలిగామని ఇండస్ట్రీ మేనేజింగ్ పార్ట్‌నర్ కూకట్ల సత్యనారాయణ తెలిపారు. మిల్లులోని ఫైర్ సేఫ్టీ, ఫైర్ ఇంజన్లు సకాలంలో అందకుంటే ఇంకా భారీ నష్టం జరిగేదని యజమానులు తెలిపారు.

బస్సులో మంటలు

- 13 మంది సజీవ దహనం
- మధ్యప్రదేశ్‌లో ఘటన

భోపాల్ : మధ్యప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. 30-35 మంది ప్రయాణికులతో గుణ నుంచి ఆరోన్ వెళ్తున్న బస్సులో బుధవారం అర్ధరాత్రి ప్రమాదం చోటుచేసుకుంది. దుహాయి లోయలో బస్సు రోడ్డు పక్కగా నిలిచి ఉన్న డంపర్ ట్రక్కును ఢీకొట్టింది. ఆగి ఉన్న ట్రక్కును వేగంగా వచ్చి ఢీ కొనడంతో బస్సులో మంటలు చెలరేగాయని గుణ పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) విజయ్ ఖత్రి తెలిపారు. కొందరు ప్రయాణికులు బస్సు నుంచి దూకి ప్రాణాలు కాపాడుకోగా, మరికొందరు బస్సులో చిక్కుకుని సజీవ దహనమయ్యారని ఎస్పీ తెలిపారు. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్, డంపర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక శాఖ, రాష్ట్ర విపత్తు సహాయక దళం సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశాయి.

ఆస్పత్రులకు తరలింపు..

సుమారు 14 మందిని గుణ జిల్లా ఆస్పత్రిలో చేర్చగా.. 13 మంది మరణించినట్టు జిల్లా కలెక్టర్ తరుణ్ రాఠీ తెలిపారు. బస్సులో తీవ్రంగా కాలిపోయిన 11 మృతదేహాలు, బయట రెండు మృతదేహాలు లభ్యమయ్యాయి. మతదేహాలను ఇంకా గుర్తించాల్సి ఉంది. మతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించే ముందు డీఎన్ఏ పరీక్ష నిర్వహిస్తున్నామని కలెక్టర్ తరుణ్ రాఠీ తెలిపారు.

రూ. 4 లక్షల ఎక్స్ గ్రేషియా

మతుల కుటుంబాలను, క్షతగాత్రులను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ పరామర్శించారు. అనంతరం, మతుల కుటుంబాలకు రూ.4 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఆర్టీవో అనుమతి, ఇన్సూరెన్స్ లేకుండా బస్సు నడుపుతున్నందున నిర్లక్ష్యంగా వ్యవహరించిన గుణ ప్రాంతీయ రవాణా కార్యాలయం (ఆర్టీవో) అధికారి రవి బరేలియా, గుణ మున్సిపల్ కార్పొరేషన్ అధికారి వీడీ కత్రోలియాలను సస్పెండ్ చేస్తూ గురువారం ఆదేశాలు జారీ చేశారు.

తొలిరోజు 7,46,414 అభయహస్తం దరఖాస్తులు

- సీఎస్ శాంతి కుమారి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజా పాలన ప్రారంభమైన మొదటి రోజు గురువారం రాష్ట్ర వ్యాప్తంగా 7,46,414 దరఖాస్తులను స్వీకరించినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి 2,88,711 దరఖాస్తులు, పట్టణ ప్రాంతాల నుంచి 4,57,703 దరఖాస్తులు స్వీకరించామని వెల్లడించారు. ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణపై ఆమె గురువారం జిల్లా కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రతీ కేంద్రంలోనూ సరిపడా ఆరు గ్యారెంటీల అభయహస్తం దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. అభయహస్తం ఫారాలు ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ సభలకు వచ్చే వారికి కనీస మౌలిక సదుపాయాలైన మంచినీటి వసతి కల్పించడంతో పాటు క్యూ లైన్లు పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతీ వంద మందికి ఒక కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజా పాలనలో స్వీకరించిన ప్రతీ దరఖాస్తుకు ప్రత్యేక నెంబర్ ఇవ్వాలని మరోసారి స్పష్టం చేశారు. ఫారాలను నింపడానికి, ఇతర అవసరాలకుగాను ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్, పంచాయితీ రాజ్ శాఖల ముఖ్య కార్యదర్శులు దాన కిషోర్, సందీప్ సుల్తానియా పాల్గొన్నారు.

బీజేపీ చీఫ్‌ను మార్చేందుకే.!

- హైదరాబాద్‌కు అమిత్‌షా రాక
- కారు దిగేందుకు 15 మంది ఎమ్మెల్యేలు సిద్ధం
- 15 ఎంపీ స్థానాలు మా లక్ష్యం నేను పోటీలో లేను
- మంత్రివర్గ విస్తరణలో సీఎం నిర్ణయమే ఫైనల్ : ఇష్టాగోష్టిలో కాంగ్రెస్ నేత మధుయాష్కీగౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డిని బాధ్యతలను తప్పించేందుకే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హైదరాబాద్‌కు వచ్చారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీగౌడ్ ఎద్దేవా చేశారు. ఈ విషయాన్ని ఓ కేంద్రమంత్రి స్వయంగా తనకు చెప్పారని అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి కిషన్‌రెడ్డి మరోసారి గెలించేందుకే అసద్ బాయ్ అంటూ ఎంఐఎం నేతలను ప్రసన్నం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌కు చెందిన 15 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఆయినా ఎ తమాపార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందనే ఉద్దేశంతో వలసలను ప్రోత్సహించడం లేదన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 15 సీట్లలో గెలుపే లక్ష్యంగా పని చేస్తోందన్నారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మధు యాష్కీ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మంత్రి వర్గ విస్తరణకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయమే ఫైనల్ అన్నారు. అందులో అధిష్టానం జోక్యం ఉండబోదని చెప్పారు. ఎల్బీనగర్‌లో తనను ఓడించేందుకు కూడా కొంత మంది కుట్ర చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పీసీసీ అధ్యక్షపదవి కోసం రెడ్డి సామాజిక తరగతికి చెందిన నాయకులు పోటీ పడుతున్నారని వివరించారు. ఎన్నికల సమయంలో పాదయాత్ర చేయాలంటూ అధిష్టానం తనను ఆదేశించిందన్నారు. రేవంత్, భట్టితోపాటు తానూ చేస్తే మూడో వ్యక్తి అయ్యేవాడినని చెప్పారు. ముగ్గురం మూడు దిక్కులకు పోయినట్టు ఉండేదని చెప్పారు. 'బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలు ప్రపంచంలో మార్మోగాయి. ఆస్కార్ స్టేజ్ దాకా వెళ్లాయి. కానీ, ప్రపంచ సినీ ఇండస్ట్రీ రంగంలో హైదరాబాద్ పిక్చర్‌లోనే లేదు. గోవా ఫిలిమ్ ఫెస్టివల్ ఎప్పుడూ జరుగుతుంటుంది. ఒకప్పుడు హైదరాబాద్ ఫిలిం ఫెస్టివల్ జరుగుతుండే.. కానీ, ఇప్పుడది జరగట్లేదు. పూర్తిగా డెడ్ అయింది.' అని ఆవేదన వ్యక్తం చేశారు. వారి అక్రమాస్తులను రక్షించుకునేందుకే పార్టీలు మారుతున్నారని చెప్పారు. వారికి పార్టీలతో సంబంధం లేదని మధుయాష్కీ ఈసందర్భంగా వ్యాఖ్యానించారు.

తగ్గుతున్న పీఎం-కిసాన్ లబ్ధిదారులు

తాజాగా 34 లక్షల మందిని చేర్చిన కేంద్రం

- ఎన్నికల ముంగిట రాజకీయ ప్రయోజనం పొందే ప్రయత్నం



న్యూఢిల్లీ : ఇటీవలి కాలంలో పీఎం-కిసాన్ లబ్ధిదారుల సంఖ్య బాగా తగ్గిపోతోంది. గత సంవత్సరం ఏప్రిల్-జూలై మధ్యకాలంలో లబ్ధిదారుల సంఖ్య 10.47 కోట్లు ఉండగా ఇప్పుడది 8.12 కోట్లు మాత్రమే ఉంది. అంటే లబ్ధిదారుల సంఖ్య 20% తగ్గిందన్న మాట. దీంతో కేంద్ర ప్రభుత్వం ఉలిక్కి పడి తక్షణ చర్యలకు ఉపక్రమించింది. మోడీ ప్రభుత్వం గత నెల 15వ తేదీన వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించిన విషయం తెలిసిందే. అప్పటి నుండి పీఎం-కిసాన్‌లో కొత్తగా 34 లక్షల మంది రైతులను లబ్ధిదారులుగా చేర్చింది. గత లోక్‌సభ ఎన్నికలకు ముందు మోడీ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సాధ్యమైనంత ఎక్కువ మంది రైతులను లబ్ధిదారులుగా చేర్చి రాజకీయ ప్రయోజనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది.

యూపీ రైతులే ఎక్కువ

పీఎం-కిసాన్‌లో కొత్తగా చేరిన లబ్ధిదారుల్లో అత్యధికంగా 8.50 లక్షల మంది ఉత్తరప్రదేశ్‌కు చెందినవారే. రాజస్థాన్‌కు చెందిన 2.39 లక్షలు, మణిపూర్‌కు చెందిన 2.27 లక్షలు, జార్ఖండ్‌కు చెందిన 2.2 లక్షలు, మహారాష్ట్రకు చెందిన 1.89 లక్షల మంది రైతులు ఈ పథకంలో కొత్తగా చేరారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముగిసే లోగా లబ్ధిదారుల సంఖ్య 8.75 కోట్లకు చేరుతుందని పథకాన్ని అమలు చేస్తున్న కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది.

లోక్‌సభ ఎన్నికలకు మరో ఆరు నెలల సమయం ఉందనగా మోడీ ప్రభుత్వం ఈ యాత్రను ప్రారంభించింది. ఇది జనవరి 26వ తేదీ వరకూ కొనసాగుతుంది. ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలలో గరిష్ట సంఖ్యలో లబ్ధిదారులను చేర్చడం ఈ యాత్ర ముఖ్యోద్దేశం. చివరిసారిగా గత నెల 15న పీఎం-కిసాన్ లబ్ధిదారులకు ప్రభుత్వం చెల్లింపులు జరిపింది. దేశంలోని 8.12 కోట్ల మంది రైతులు రెండు వేల రూపాయల చొప్పున అందుకున్నారు. కొత్తగా లబ్ధిదారులుగా చేర్చిన 34 లక్షల మంది రైతులకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసే లోగా తదుపరి వాయిదా మొత్తం... అంటే రెండు వేల రూపాయలు చెల్లిస్తారు.

తగ్గుతూనే ఉంది

ఆగస్ట్-నవంబర్ మధ్య కాలంలో పథకం లబ్ధిదారుల సంఖ్య గత మూడేళ్లలో ఎన్నడూ లేనంతగా తగ్గిపోవడంతో ప్రభుత్వం నష్ట నివారణ చర్యలకు పూనుకుంది. గత ఏడాది ఏప్రిల్-జూలై మధ్యకాలంలో గరిష్టంగా 10.47 కోట్లు ఉన్న లబ్ధిదారుల సంఖ్య ఆగస్ట్-నవంబర్ నాటికి 8.57 కోట్లకు, 2022 డిసెంబర్-2023 మార్చి నాటికి 8.12 కోట్లకు తగ్గిపోయిందని వ్యవసాయ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ ఇటీవల లోక్‌సభకు తెలియజేశారు. ఈ సంవత్సరం ఏప్రిల్-జూలై మధ్యకాలంలో లబ్ధిదారుల సంఖ్య స్వల్పంగా పెరిగి 8.57 కోట్లకు చేరినప్పటికీ మళ్లీ తగ్గిపోయిందని చెప్పారు.

చెల్లింపులూ తగ్గాయి

లబ్ధిదారుల సంఖ్య తగ్గడంతో రైతులకు చెల్లింపులు కూడా తగ్గాయి. 2021-22లో అత్యధికంగా రూ.67,121 కోట్ల మేర చెల్లింపులు జరగగా గత సంవత్సరంలో రూ.58,258 కోట్లకు తగ్గిపోయాయి. ఈ ఆర్థిక సంవత్సరం నవంబర్ 22వ తేదీ వరకూ రూ.38,660 కోట్లను ప్రభుత్వం రైతులకు చెల్లించింది. రైతులు తమ ఆధార్ నెంబర్లను బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం చేయాలని నిబంధన విధించడం వల్లనే లబ్ధిదారుల సంఖ్య తగ్గిందని తోమర్ చెబుతున్నారు.

2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆ ఏడాది ఫిబ్రవరి 24న ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. దీని కింద అర్హులైన రైతు కుటుంబాలకు ఏడాదికి మూడు విడతలలో మొత్తం ఆరు వేల రూపాయలు చెల్లిస్తారు. ఈ మొత్తాన్ని నేరుగా వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేస్తారు.

చదువుతో పాటు ఆటల్లోనూ మేటి.. గురుకులాలు

- ఇంటర్నేషనల్ స్థాయికి ప్రోత్సాహం : డిప్యూటీ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి
- రాష్ట్ర స్థాయి గిరిజన గురుకులాల బాలికల క్రీడా పోటీలు ప్రారంభం
- నాలుగు జోన్ల నుంచి 1200 మంది విద్యార్థినులు హాజరు



నవతెలంగాణ-ఇల్లందు

రాష్ట్రంలోని గురుకులాల విద్యార్థినీ, విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ మేటని గిరిజన గురుకులాల డిప్యూటీ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలోని సుదిమల్ల గిరిజన గురుకుల బాలికల కళాశాలలో గురువారం డిసెంబర్ 28 నుంచి 31వ తేదీ వరకు తెలంగాణ 7వ రాష్ట్ర స్థాయి గిరిజన గురుకులాల బాలికల క్రీడా పోటీలు ప్రారంభించారు. తొలుత జెండా వందనం నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ టీ.వెంకటేశ్వరరాజు అధ్యక్షతన, ప్రిన్సిపాల్ అరుణకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో 1200 మంది విద్యార్థినులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన బాలుర రాష్ట్రస్థాయి క్రీడలు కాటారంలో జరుగుతున్నట్టు తెలిపారు. ఇటీవల జోనల్ స్థాయిలో క్రీడలు నిర్వహించామని, అందులో ప్రతిభ కనబరిచిన మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థినీ, విద్యార్థులకు 7వ రాష్ట్ర స్థాయి బాలికల క్రీడా పోటీలకు అవకాశం కల్పించామన్నారు. మెరుగైన ఫలితాలు కనబరిచిన వారికి ఇంటర్ సొసైటీ లీగ్‌లో అవకాశం కల్పిస్తామని తెలిపారు. అన్ని విధాల తర్ఫీదు ఇప్పించి గురుకులాలను రాష్ట్రస్థాయితో పాటు ఇంటర్నేషనల్ స్థాయికి ప్రోత్సహిస్తామన్నారు. కాగా, క్రీడా పోటీలను అండర్ 14, అండర్ 17, అండర్ 19 వారీగా నిర్వహిస్తున్నారు. కబడ్డీ, వాలీబాల్, కోకో, టెన్నికాయిట్, హాకీ, క్యారమ్స్, బాల్ బ్యాడ్మింటన్, బాక్సింగ్, హ్యాండ్ బాల్, 100 మీటర్స్, 200 మీటర్స్, 1500 మీటర్స్, లాంగ్ జంప్, హై జంప్, 600 మీటర్స్ రిలే, 400 మీటర్స్ రిలే వివిధ విభాగాలకు సంబంధించిన క్రీడలను గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన గురుకులాల ఓఎస్‌డీ శ్రీనివాస్ కుమార్, స్పోర్ట్స్ ఆఫీసర్ రవి కుమార్, వివిధ జిల్లాలకు చెందిన రీజనల్ కో ఆర్డినేటర్స్, గిరిజన గురుకుల కళాశాల, పాఠశాలల ప్రిన్సిపల్స్, సుమారు వందమంది పీఈటీ, పీడీలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విచారణ పేరుతో దాడికి పాల్పడ్డారు..

- మానవ హక్కులు వేదిక

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని నిజాంపేట నివాసి ప్రణీత్ అనే వ్యక్తిపై విచారణ పేరుతో పోలీసులు దాడికి పాల్పడ్డారని మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి సంజీవ్, హైదరాబాద్ కార్యదర్శి రోహిత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23న కేపీహెచ్‌బీ పోలీసు స్టేషన్‌లో విచారణ పేరుతో ప్రణీత్‌పై థర్డ్ డిగ్రీ ప్రయోగించారనీ, నోటికి వచ్చినట్టు దుర్భాషలాడారని తెలిపారు. ప్రయివేటు బ్యాంకులో పనిచేస్తున్న ఆయన్ను భార్యా భర్తల తగాదాలో అరెస్టు చేసి తీవ్ర చిత్రహింసలకు గురిచేశారని పేర్కొన్నారు. ఈ విషయమై అడిషనల్ డీసీపీ ఆధ్వర్యంలో వేసిన కమిటీ విచారణ పారదర్శకంగా జరపాలని డిమాండ్ చేశారు.

దేశాన్ని ఐక్యం చేసిన కాంగ్రెస్

- మహేష్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దేశంలో ప్రజలందరినీ ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్ర్యం తేవడంలో కాంగ్రెస్ కీలకపాత్ర పోషించిందని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ గుర్తు చేశారు. స్వతంత్ర పోరాటంలో ఎంతో మంది తమ కుటుంబాలను, ఆస్తులను త్యాగం చేశారని తెలిపారు. ఏండ్ల తరబడి జైళ్లలో మగ్గి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజలు తీవ్రమైన పేదరికంలో ఉన్నారని తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ జెండాను ఎగురవేశారు. 50 ఏండ్లపాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక పరిపుష్టి గల దేశంగా భారత్ తీర్చిదిద్దిందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, నాయకులు జి నిరంజన్, కోదండరెడ్డి, మెట్టుసాయికుమార్, ఏఐసీఎస్ జాయిట్ సెక్రటరీ గాండ్ల మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల వెల్లువ



మొదటిరోజే కేంద్రాల్లో భారీగా లబ్ధిదారులు

- ప్రజల సందేహాలు.. అధికారుల నివృత్తి
- అక్కడక్కడా సమస్యలు
- కిక్కిరిసిన 'ఆధార్' కేంద్రాలు
- దరఖాస్తు ఫారంల కొరత
- మీసేవ, జిరాక్స్ సెంటర్లకు గిరాకీ



నవతెలంగాణ - విలేకరులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా చేపట్టిన 'అభయహస్తం' దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా గురువారం ప్రారంభమైంది. జిల్లాల వ్యాప్తంగా ఆయా నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ పరిధిలోని డివిజన్లలో కార్పొరేటర్లు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరు గ్యారంటీల కోసం అర్హులు పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. మహాలక్ష్మి, గ్యాస్ పథకాలకు ఉదయం నుంచే బారులు తీరారు. ఎక్కువ మంది మహిళల నుంచి స్పందన లభించింది. లబ్ధిదారులకు కొన్నిచోట్ల దరఖాస్తు చేసుకోవడంలో సందేహాలు రాగా అధికారులు నివృత్తి చేశారు. దరఖాస్తు కేంద్రాలను ప్రత్యేక అధికారులతోపాటు ప్రజాప్రతినిధులు సందర్శించి ప్రక్రియను పర్యవేక్షించారు. కాగా, దరఖాస్తుల కొరత చాలా తీవ్రంగా కనబడింది. కొన్ని చోట్ల అధికారులు దరఖాస్తు ఫారాలను జిరాక్స్ కూడా తీసుకోవడంతో కొంతవరకు సమస్య పరిష్కారం అయ్యింది. ఈ దరఖాస్తు ఫారాలను పూరించి ఆధార్ కార్డులను తప్పకుండా జత చేయాల్సి ఉన్నందున ఆధార్ కార్డుల్లో తప్పులు, చేర్పులు, మార్పులు చేయించుకోవడానికి ప్రజలు ఆధార్ కేంద్రాలకు బారులుతీరారు. దరఖాస్తు ఫారంలో కొత్త రేషన్ కార్డుల ప్రస్తావనే లేకపోవడంతో ప్రజలు అసంతృప్తికత వ్యక్తంచేశారు. ఈ విషయమై అధికారులను ఆరా తీసినా.. వారు సైతం తెలవదన్నారు. అభయహస్తం దరఖాస్తులు తీసుకోవడానికి వెళ్లిన వారికి సంబంధిత బాధ్యులు ఎక్కడ ఆధార్‌కార్డు ఉంటే అక్కడే దరఖాస్తు చేసుకోవాలని చెబుతుండడంతో నగరవాసులు విస్తుపోయారు.

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ వార్డులో ఏర్పాటు చేసిన దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని జిల్లా మంత్రి శ్రీధర్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులందరికీ సంక్షేమ ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. కామారెడ్డి జిల్లావ్యాప్తంగా 54 గ్రామపంచాయతీల్లో నిర్వహించిన కార్యక్రమంలో 17,001 దరఖాస్తులు, 80 మున్సిపల్ వార్డుల్లో 4918 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా 21,914 దరఖాస్తులు వచ్చినట్టు కలెక్టర్ తెలిపారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 112 గ్రామపంచాయతీల్లో, నాలుగు మున్సిపల్ కేంద్రాల పరిధిలోని 146 సెంటర్‌లు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తు ఫారాలు నింపేందుకు అవగాహన లేక పలువురు ఇబ్బందులు పడ్డారు. వాటిని నింపేందుకు అంగన్‌వాడీలను, ఆశాలను కేటాయిస్తున్నట్టు అధికారులు



తెలిపినా.. పలు సెంటర్‌లలో అధికారుల కొరతతో.. వారే దరఖాస్తులు స్వీకరించాల్సి వచ్చింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రజాపాలన దరఖాస్తులు మొదటి రోజు 83 గ్రామ పంచాయతీలు, 23 మున్సిపాలిటీ వార్డులో గ్రామ సభల ద్వారా 52880 కుటుంబాల నుంచి 25087 దరఖాస్తులు స్వీకరించినట్టు కలెక్టర్ ప్రియాంక అలా తెలిపారు. ఖమ్మం జిల్లాలో కలెక్టర్ వీపీ గౌతమ్ ఖమ్మం నగరం, నేలకొండపల్లి, ముదిగొండ మండలాల్లో పర్యటించారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా తుంగతుర్తి మండలంలోని మారుమూల తండాల్లో అధికారులు ఉదయమే ఆయా గ్రామాలకు చేరుకొని.. 6 గ్యారంటీలు కావాలంటే ప్రభుత్వం ఇచ్చిన దరఖాస్తులను పూర్తి చేసి ఇవ్వాలని గ్రామస్తులకు తెలిపారు. రెండు రోజుల ముందే దరఖాస్తులు ఇస్తే వాటికి కావలసిన ధ్రువపత్రాలతో పాటు ఫొటో కూడా జత చేసి ఇచ్చేవారమని ఇదే రోజు వచ్చి దరఖాస్తులను నింపి ఇవ్వాలంటే ఎట్లా సాధ్యమవుతుందని లబ్ధిదారులు అధికారులను నిలదీశారు. దాంతో పూర్తి చేసిన దరఖాస్తులను 6 తేదీ లోపు అందజేయాలని అధికారులు తెలిపారు. నల్లగొండ పట్టణంలోని 20వ వార్డు, పెద్ద బండ పరిధి మిర్యాలగూడ రోడ్డులోని 5వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాత, కొత్త గ్రూపుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది.

హైదరాబాద్‌లో..

గ్రేటర్ హైదరాబాద్‌లోని 150 వార్డుల్లో ఏర్పాటుచేసిన 600 కేంద్రాల్లో.. 1.98 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల పరిధిలో సుమారు 108 సెంటర్లలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అభయ హస్తం దరఖాస్తులు 28,612 రాగ సాధారణ దరఖాస్తులు 3431 వచ్చాయి. మొత్తం 32043 వచ్చినట్టు ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ దత్తాత్రేయ దొంత్రే తెలిపారు. రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ పాల్గొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 4,427 దరఖాస్తులు రాగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో 2677 దరఖాస్తులు వచ్చాయి. ఇక రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ సర్కిల్‌లో 4 డివిజన్లు ఉండగా మొత్తం ప్రజావాణి దరఖాస్తులు 5771 రాగా అదనపు దరఖాస్తులు 901 వచ్చాయి.

దరఖాస్తు ఫారాలకు యమ గిరాకీ

అభయహస్తం దరఖాస్తు ఫారాలు సరిపడా అందజేయడంలో అధికారులు విఫలమవడంతో జిరాక్స్, మీసేవా కేంద్రాలకు గిరాకీ పెరింగింది. ఇక్కడ రూ.50 నుంచి రూ.100లకు విక్రయిస్తున్నారు. ఇదిలావుంటే జిరాక్స్ సెంటర్లలో తీసుకున్న దరఖాస్తులు చెల్లుబాటు అవుతాయా.. కావా.. అన్న సందేహాలు సైతం వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంలో వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా స్పష్టత నిచ్చారు. జిరాక్స్ సెంటర్‌లో విక్రయించే దరఖాస్తులను సైతం స్వీకరిస్తామన్నారు.

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ప్రజలందరికీ దరఖాస్తు ఫారంలో అందజేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని తెలిసింది. బాబుల్‌రెడ్డినగర్, లక్ష్మీ కూడా, హైదర్‌గూడా, మార్కండేయ నగర్, మైలార్‌దేవ్‌పల్లి, పద్మశాలిపురం, బుద్వేల్, అత్తాపూర్ ప్రాంతాల్లో దరఖాస్తుల కొరత చాలా తీవ్రంగా కనబడింది. హైదర్‌గూడ సెంటర్ వద్ద ఉదయం నుంచి దరఖాస్తు ఫారం కోసం ప్రజలు పెద్ద సంఖ్యలో క్యూ లైన్‌లో ఉన్నా అక్కడ ఫారాలు రాలేవు. ఒకరి వద్దనున్న దరఖాస్తు ఫారాలను తీసుకునే క్రమంలో చిరిగిపోయాయి. దాంతో అధికారులు, స్థానికులకు వాగ్వాదం చోటుచేసుకుంది. అక్కడే ఉన్న పోలీసులు పరిస్థితిని చక్కదిద్దారు. కొన్ని ప్రాంతాల్లో దరఖాస్తు ఫారాలు రూ.30 నుంచి రూ.50ల వరకు అమ్ముతున్నారని స్థానికులు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనూ పలు చోట్ల ఫారాల కొరత ఏర్పడింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని విద్యానగర్, రణదివెనగర్ కాలనీల్లో ప్రజాపాలన సెంటర్‌కు దాదాపు 200 మంది లబ్ధిదారులు రాగా కేవలం 50 దరఖాస్తు ఫారాలను మాత్రమే పంపిణీ చేశారు. సరిపోక ఒక్కో ఫారాన్ని రూ.10 నుంచి రూ.20 చెల్లించి ప్రజలు కొనుగోలు చేశారు.

జత చేయాల్సిన పత్రాల్లో గందరగోళం

దరఖాస్తుకు ఆధార్, రేషన్ కార్డు మాత్రమే జతపరిచాల్సి ఉండగా అవగాహన లేకపోవడంతో ఇతర కరెంట్ బిల్లు, గ్యాస్ బుక్, బ్యాంకు అకౌంట్, కుల ధ్రువీకరణ తదితర పత్రాలు జిరాక్స్ తీయించి జత చేశారు. జిరాక్స్ సెంటర్లలో ఇష్టారీతిన డబ్బులు వసూలు చేశారని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేయడం కన్పించింది. ఉదయం 7గంటల నుండే ఆశాలు, అంగన్వాడీలు, మెప్మా తదితర సిబ్బంది విధుల్లో ఉన్నారు. వరంగల్ జిల్లా 49వ డివిజన్‌లో 'ప్రజాపాలన' కేంద్రాన్ని ఏర్పాటు చేయకుండా, ఈ డివిజన్‌కు సంబంధించిన కేంద్రాన్ని 59వ డివిజన్‌లోని వాటర్ ట్యాంక్ వద్ద ఏర్పాటు చేయడంపై కార్పొరేటర్ మానస రాంప్రసాద్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంపై అభ్యంతరం వ్యక్తం చేసినా అధికారులు పట్టించుకోలేదని వాపోయారు.

సొంత ఊళ్లోనే దరఖాస్తు చేయాల్నా..?

పిల్లల చదువులు, ఉద్యోగాల కోసం సొంత గ్రామాలను వదిలి నగరాలకు వలస వచ్చిన వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. హైదరాబాద్, వరంగల్, హన్మకొండ, కాజీపేట తదితర నగరాల్లో అద్దెకుంటున్న వారి ఆధార్ కార్డులు సొంత గ్రామాల్లో ఉన్నాయి. కానీ రేషన్ మాత్రం నగరంలోనే తీసుకుంటున్నారు. అభయహస్తం దరఖాస్తుల్లో ఆధార్‌కార్డులు ఎక్కడుంటే అక్కడే తీసుకోమని చెబుతుండటంతో ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలనేది ప్రశ్నార్థకంగా మారింది. పల్లెల నుండి వచ్చి నగరాల్లో అద్దెకుంటున్న వారికి గృహజ్యోతి పథకం కింద లబ్ధి పొందాలంటే ఎలా సాధ్యం అని అద్దె ఇండ్లలో ఉంటున్న వారు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	64,250	▲ 430
22 క్యారెట్లు	58,900	▲ 400
కిలో వెండి	81,000	▲ 300



చికెన్ ధరలు హైదరాబాద్

బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 90
రిటైల్ (లైవ్)	రూ. 112
స్కిన్‌తో	రూ. 162
స్కిన్‌లెస్	రూ. 185

బిజినెస్

సమస్యలతో విద్యారంగం సతమతం

ఇబ్బందుల్లో 'సంక్షేమ', గురుకుల, కేజీబీవీ విద్యార్థులు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగర ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు





నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం సమస్యలతో సతమతమవుతున్నదని, ప్రధానంగా సంక్షేమ వసతిగృహాలు, గురుకుల, కేజీబీవీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు సమర్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లెనిన్ గువేరా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచి నట్టు ప్రకటించినా అమలు కావడం లేదన్నారు. ఏడాది నుంచి హాస్టల్స్ మెస్ బిల్లులు పెండింగ్ ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, కేజీబీవీ, సంక్షేమ వసతిగృహాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. నాలుగేండ్ల నుంచి సుమారు రూ.7,792కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్‌మెంట్స్ విడుదల చేయలేదని, హాస్టల్స్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీల ఊసేలేదని అన్నారు. మహాలక్ష్మీ పథకంలో భాగంగా విద్యార్థులందరికీ ఉచిత బస్ సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్రంలో పేద విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చొరవ చూపాలని ఎమ్మెల్యేలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రమ్య, జిల్లా ఉపాధ్యక్షుడు స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రశాంత్, నాయకులు విగ్నేష్, రాజేష్, భగత్ హస్మీ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

'శ్రీ చైతన్య'లో విద్యార్థిని ఆత్మహత్య



నవతెలంగాణ-బోడుప్పల్

శ్రీచైతన్య కళాశాల హాస్టల్‌లో ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి పీఎస్ పరిధిలోని కళాశాలలో గురువారం జరిగింది. మేడిపల్లి సీఐ పి.సైదులు తెలిపిన వివరాల ప్రకారం..వనపర్తి పట్టణానికి చెందిన బి.ఒరయ్య కుమార్తె వర్ష(17) పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో ఉన్న శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. గురువారం హాస్టల్ బాత్‌రూంలో ఆమె ఉరేసుకుంది. తోటి విద్యార్థినులు గమనించి యాజమాన్యానికి చెప్పారు. కళాశాల యాజమాన్యం మేడిపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసులు కళాశాలకు వెళ్లి పరిశీలించి.. విద్యార్థిని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మానసిక ఒత్తిడి, తల్లిదండ్రులకు దూరంగా ఉండలేకపోవడంతో ఆత్మహత్య చేసుకున్నట్టు కళాశాల యాజమాన్యం చెబుతోంది. శ్రీచైతన్య డీన్ మమత వేధింపులు భరించలేక ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని టీవీఎస్ విద్యార్థి సంఘం నాయకులు హరీశ్‌గౌడ్, శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని, దీనికి బాధ్యత వహిస్తూ యాజమాన్యం డీన్ మమతను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. దీనిపై ఇంటర్మీడియట్ బోర్డు ఒక కమిటీ వేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

దక్షిణ మధ్య రైల్వేలో ఉత్తమ డివిజన్ సికింద్రాబాద్

- డివిజనల్ రైల్వే మేనేజర్ భర్తేశ్‌కుమార్ జైన్
- రైల్వే సేవా పురస్కారాల ప్రదానం



నవతెలంగాణ-బేగంపేట్

ఉద్యోగులు, సిబ్బంది అంకితభావం.. సమిష్టి కృషి వల్లే దక్షిణ మధ్య రైల్వేలో సికింద్రాబాద్ ఉత్తమ డివిజన్‌గా నిలిచిందని సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ భర్తేశ్‌కుమార్ జైన్ అన్నారు. 68వ రైల్వే వారోత్సవాల్లో భాగంగా గురువారం సికింద్రాబాద్‌లోని రైల్ కళారంగ్ ఆడిటోరియంలో 'రైల్వే సేవా- పురస్కారాలు-2023' ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దక్షిణ మధ్య రైల్వేలో సికింద్రాబాద్ డివిజన్ ప్రయాణికులు, సరుకు రవాణాలో ముందంజలో ఉండటం, ఆదాయం పెంపులో పెరుగుదల, ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టడం తదితర అన్ని విభాగాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిందని తెలిపారు. అందుకు కారకులైన సిబ్బంది, ఉద్యోగులను ప్రశంసించారు. అనంతరం విభాగాల వారీగా, వ్యక్తిగతంగా ప్రతిభ కనబరిచిన సిబ్బందికి మెడల్స్‌ను, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాలిని జైన్, ఏడీఆర్ఎంలు జి.సుబ్రమణ్యం, రాజీవ్ కుమార్, గోపాల్, ఎస్ఈపీఓ అభిలాశ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోరుకున్న విద్య చదువుకునే స్వేచ్ఛ ఉండాలి

విద్యార్థుల ఇష్టాలను పరిగణనలోకి తీసుకోవాలి

- అందరికి విద్యనందించటంలో ఓపెన్ వర్సిటీ పాత్ర కీలకం: యూజీసీ చైర్మెన్ జగదీష్ కుమార్





నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యార్థులకు తాము కోరుకున్న విద్యను అభ్యసించే స్వేచ్ఛ ఉండాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) చైర్మెన్ జగదీష్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఒక కోర్సును ఎంపిక చేసుకున్న తర్వాత తమ అభీష్టం మేరకు మరో కోర్సులోకి వెళ్లేందుకు ఆసక్తి చూపించే విద్యార్థుల ఇష్టాలను విద్యాలయాలు పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. ఒకే సమయంలో పలు కోర్సులను చదివే ప్రతిభ కలిగిన విద్యార్థులను ఆ దిశగా ప్రోత్సహించాలి. రెగ్యులర్ విద్యార్థులు ఓపెన్ విద్యా విధానంలోకి, అదే విధంగా ఓపెన్ విద్యా విధానంలోని వారు రెగ్యులర్ విద్యార్థులుగా మారేందుకు అవకాశమివ్వాలని సూచించారు. ఉన్నత విద్యలో సంస్కరణలు, 2017 యూజీసీ రెగ్యులేషన్స్ అమల్లోకి వచ్చాక చాలా మార్పులు వచ్చాయని ఆయన చెప్పారు.

గురువారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 25వ స్నాతకోత్సవంలో జగదీష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 43 మందికి గోల్డ్ మెడల్స్‌ను, 31,729 మందికి డిగ్రీ, డిప్లొమా పట్టాలను ఆయన అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన మారుమూల గ్రామీణ ప్రాంతాల వారు, గృహిణులు, ఆటోడ్రైవర్లు, ఖైదీలు పట్టాలు తీసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా అనేక యూనివర్సిటీల స్నాతకోత్సవాల్లో తాను పాల్గొన్నప్పటికీ, ఇంతటి వైవిధ్యం ఎక్కడా చూడలేదని తెలిపారు. ఇలాంటి వారు విద్యావంతులైతే వారి సామాజిక, ఆర్థిక పరిస్థితిలో మార్పు వస్తుందని తెలిపారు. తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఓపెన్ యూనివర్సిటీ మారుమూల ప్రాంతాల వారికి నాణ్యమైన విద్యను అందిస్తుండటాన్ని ఆయన అభినందించారు. అపజయాలకు కుంగిపోవ-నవసరం లేదనీ, అక్కడి నుంచే విజయానికి బాటలు వేసుకోవాలని జగదీష్ కుమార్ ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు.

పౌరాణిక గాథలో భగీరథుడు గంగను భూమికి రప్పించేందుకు ప్రదర్శించిన పట్టుదల మాదిరి ప్రతి విద్యార్థి తపనను కలిగి ఉండాలని సూచించారు. ప్రపంచంలో ఉద్యోగాల కల్పన పరిస్థితులు మారిపోయాయని చెప్పారు. ఏ యూనివర్సిటీ నుంచి పట్టా తీసుకున్నాం.. ఏ విధానంలో విద్యనభ్యసించామనే విషయాలను ఇప్పుడు ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. జ్ఞానం, నైపుణ్యం ఉన్నాయా? లేదా అనే విషయాలకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. ముందుముందు ఎలాంటి ఉద్యోగాల కల్పన ఉంటుందో చెప్పలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రతి విద్యార్థి నిరంతరం అభ్యాసన, కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడంపై దృష్టి సారించాలని సూచించారు. యూజీసీ ఆమోదం పొందిన యూనివర్సిటీల్లోనే చేరాలని కోరారు.

గవర్నర్ సందేశం

నూతనంగా పట్టాలు తీసుకున్న విద్యార్థులకు రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ శుభాకాంక్షలు తెలిపారు. అనివార్య కారణాలతో తాను నేరుగా స్నాతకోత్సవానికి హాజరు కాలేకపోతున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు గవర్నర్ పంపిన సందేశాన్ని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె.సీతారామారావు చదివి వినిపించారు. ప్రముఖ విద్యావేత్త వి.ఎస్.ప్రసాద్‌కు డాక్టర్ ఆఫ్ లెటర్స్‌తో ప్రశంసా పత్రాన్ని జగదీష్ కుమార్ అందజేశారు. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, డైరెక్టర్లు, డీన్స్, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన ఎస్‌బిఐ జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్



హైదరాబాద్ : ఆల్ ఇండియా ఎస్‌బిఐ ఇంటర్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఐదు రోజుల పాటు సాగిన పోటీల ముగింపు కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం నిర్వ హించారు. విజేతలకు బహుమ తులను ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథితు లుగా ఎస్‌బిఐ ముంబయి కార్పొరేట్ సెంటర్ సిడిఒ అండ్ డిఎండి (హెచ్‌ఆర్) ఒపి మిశ్రా, హైదరా బాద్ సర్కిల్ సిజిఎం రాజేష్ కుమార్, అమరావతి సర్కిల్ సిజిఎం నవీన్ చంద్ర ఝా హాజ రయ్యారు. ఎస్‌బిఐ బెంగళూరు సర్కిల్ మెరుగైన ప్రతిభను కనబర్చి అగ్రస్థానం లో నిలిచింది. రన్నరప్‌గా హైద రాబాద్ సర్కిల్ బృందం నిలి చింది. మొత్తం టర్నోమెంట్ కాంపిటీటివ్ స్పిరిట్‌తో జరిగిం దని నిర్వాహకులు తెలిపారు. చివరి రోజు అద్భుతమైన డ్యాన్స్, ఇతర కల్చరల్ కార్యక్ర మాలతో టోర్నీని ముగించారు.

మంత్రి పొంగులేటికి టిగ్లా శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాస్‌రెడ్డిని తెలంగాణ ఇంటర్మీ డియెట్ గవర్న మెంట్ లెక్చరర్ల అసోసియేషన్ (టిగ్లా)అధ్యక్షులు మైలారం జంగయ్య ,ప్రధాన కార్యదర్శి మాచర్ల రామకృష్ణ గౌడ్ నేతృత్వంలో గురువారం హైదరాబాద్‌లోని సచివాలయ ంలో కలిసి శుభాకాంక్షలు తెలి పారు. అంతకు ముందు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజాను మర్యాద పూర్వకంగా కలిసి అభినందన లు ప్రకటించారు. ప్రభుత్వ కాలేజీల బలోపేతం కోసం చర్యలు తీసుకోవా లని కోరారు. టిగ్లా జాయింట్ సెక్రెటరీలు బండారి లక్ష్మయ్య, మంజు నాయక్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిల్ల పరశురాములు, నాయకులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మునిగిపోతున్న నావ : ఎంపీ లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో బీఆర్ఎస్ మునిగిపోతున్న నావ అని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో బీజేపీ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, లోక్‌సభ ఎన్నికల కసరత్తుపై ప్రధానంగా సమావేశంలో చర్చించామని తెలిపారు. తెలంగాణలో ఏడు నుంచి 14కు ఓట్ల శాతం పెరిగిందని తెలిపారు. ఎనిమిది సీట్లే గెలిచినప్పటికీ నైతికంగా తాము విజయం సాధించామన్నారు. కేసీఆర్ పట్ల ప్రజలు విసుగుచెంది తగిన బుద్ధి చెప్పారని చెప్పారు. అయితే, బీఆర్ఎస్‌పై ఉన్న వ్యతిరేకతతో కాంగ్రెస్ లాభపడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా మునిగిపోయే నావే అన్నారు. పదేండ్లలో కేసీఆర్ కుటుంబ ఆస్తులు పెరిగాయి తప్ప ప్రజల జీవన ప్రమాణాలు మారలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై గ్రామస్థాయి వారీగా సమీక్షలు జరుపుతున్నామని తెలిపారు. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల సమరశంఖాన్ని హోంమంత్రి అమిత్‌షా మోగించారన్నారు. మూడోసారి మోడీనే ప్రధాని చేయాలనే సంకల్పంతో ప్రజలున్నారని చెప్పారు. ఇటీవల ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో తెలంగాణ మినహా మిగతావాటన్నింటిలోనూ బీజేపీనే పైచేయి సాధించిందన్నారు. తెలంగాణలో 2019లో 20 శాతం ఓట్ల శాతంతో నాలుగు ఎంపీ స్థానాలు గెలుచుకున్నామనీ, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 30 శాతం ఓట్లతో 10కిపైగా స్థానాలు గెలుస్తామని నొక్కి చెప్పారు. తమకు ఎస్సీ వర్గీకరణ, బీసీ సీఎం హామీలు తమకు కలిసొచ్చాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామన్నారు.

విజయకాంత్ మరణంపట్ల కేసీఆర్ సంతాపం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రముఖ తమిళ నటుడు డీఎండీకే పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విజయకాంత్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. నటుడిగా కళారంగానికీ, రాజకీయ వేత్తగా ప్రజలకు, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. విజయకాంత్‌తో కుటుంబసభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

బంగారం ధరలు భగభగ

- మరో రూ.450 పెరుగుదల



న్యూఢిల్లీ : బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. వరుసగా ధరలు పెరుగుతూ.. నూతన రికార్డ్ స్థాయికి ఎగిశాయి. గురువారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల పసిడిపై రూ.450 పెరిగి రూ.64,300కు చేరింది. అంతర్జాతీయంగా నెలకొన్న పరిణామాలతోనే ధరలు పెరుగుతున్నాయని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ పేర్కొంది. ఇంతక్రితం డిసెంబర్ 4న బంగారం ధర రూ.64,300గా నమోదయ్యింది. ఆ తర్వాత ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. బుధవారం సెషన్‌లో 63,850 వద్ద ముగిసింది.

22 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.400 పెరిగి రూ.58,900గా నమోదయ్యింది. తాజాగా కిలో వెండిపై రూ.400 తగ్గి రూ.79,500గా పలికింది. ఇంతక్రితం సెషన్‌లో ఈ లోహ ధర రూ.79,100గా ఉంది. అంతర్జాతీయంగా ఒక్క ఔన్స్ బంగారం, వెండి ధరలు వరుసగా 2,080 డాలర్లు, 24.31 డాలర్లుగా చోటు చేసుకున్నాయి. "అమెరికా ట్రెజరీలో పసిడి ధరలు మూడు వారాల గరిష్ట స్థాయికి చేరాయి. వచ్చే దఫా భేటీలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించనుందనే అంచనాల్లో ఇన్వెస్టర్లు పసిడిపై పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నారు. మరోవైపు డాలర్‌కు, అమెరికా ట్రెజరీ బాండ్లకు విలువ తగ్గడంతో బంగారం ధరల పెరుగుతున్నాయి." అని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ పేర్కొన్నారు.

ఆజాద్ ఇంజనీరింగ్ 35 శాతం ప్రీమియంతో లిస్టింగ్



ముంబయి: ఆజాద్ ఇంజినీరింగ్ లిమిటెడ్ షేర్లు స్టాక్ ఎక్చేంజీల్లో లిస్టింగ్ అయ్యాయి. తొలి రోజు గురువారం బిఎస్ఇలో 35.49 శాతం ప్రీమియం తో రూ.710తో సూచీ ప్రారంభమైంది. ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)లో ఇష్యూ ధరల శ్రేణిని రూ.499-524గా నిర్ణయించింది. కాగా.. ఎన్ఎస్ఇలో 37.40 శాతం ప్రీమియంతో రూ.720 దగ్గర ప్రారంభమై.. తుదకు 29.29 శాతం లాభంతో రూ.677.50 వద్ద ముగిసింది. బిఎస్ఇలో కంపెనీ మార్కెట్ విలువ రూ.4,219 కోట్లుగా నమోదయ్యింది. ఐపిఒలో షేర్లు దక్కిన వారు కనీసం 28 షేర్లకు రూ.14,672 పెట్టుబడిగా పెట్టారు. వారికి లిస్టింగ్‌లో ఒక్కో లాట్‌పై రూ.5,488 లాభం వచ్చింది. ఏరోస్పేస్, రక్షణ, ఇంధన, చమురు పరిశ్రమలకు చెందిన కంపెనీలకు ఆజాద్ ఇంజినీరింగ్ తమ ఉత్పత్తులను సరఫరా చేస్తుంది. ఆ సంస్థలో సచిన్ టెండుల్కర్, సైనా నెహ్వాల్, వివిఎస్ లక్ష్మణ్, పివి సింధు, నిఖత్ జరీన్ వంటి ప్రముఖ క్రీడాకారులకు వాటాలున్నాయి.

డిపాజిట్లపై వడ్డీ రేట్ల పెంపు : ఎస్‌బీఐ

న్యూఢిల్లీ : దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) తన డిపాజిట్‌దారులకు శుభవార్తను అందించింది. రూ.2 కోట్ల లోపు డిపాజిట్లపై వడ్డీరేట్లను అర శాతం వరకు పెంచుతున్నట్లు గురువారం వెల్లడించింది. పది నెలల తర్వాత తొలిసారి ఈ రేట్లను పెంచింది. కొత్త రేట్లు బుధవారం నుంచి అమల్లోకి వచ్చాయని పేర్కొంది. ఎస్‌బిఐ వెబ్‌సైట్ ప్రకారం.. 7 రోజుల నుంచి 45 రోజుల కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై వడ్డీరేటును 50 బేసిస్ పాయింట్లు సవరించడంతో వడ్డీరేటు 3 శాతం నుంచి 3.50 శాతానికి చేరుకుంది. అలాగే 46 నుంచి 179 రోజుల లోపు డిపాజిట్లపై వడ్డీరేటును పావు శాతం పెంచి.. 4.75 శాతానికి చేర్చింది. 1-2 ఏళ్ల కాలపరిమితి డిపాజిట్లపై 6.8 శాతం, 2-3 ఏళ్ల కాలానికి 7 శాతం, 3-5 ఏళ్ల కాలపరిమితి ఎఫ్‌డిలపై 6.75 శాతం, 5-10 ఏళ్ల ఎఫ్‌డిలపై 6.5 శాతం వడ్డీ రేట్లను అమలు చేస్తున్నట్లు వెల్లడించింది.

ఒక్క షేర్ ఉంటే 10 షేర్లు

- స్టాండర్డ్ కాపిటల్ స్టాక్స్ స్ప్లిట్..

Standard Capital Markets Limited

హైదరాబాద్: ఫైనాన్స్ రంగంలోని స్టాండర్డ్ కాపిటల్ మార్కెట్స్ తన ఇన్వెస్టర్లకు బోనస్ షేర్లు సహా స్టాక్స్ స్ప్లిట్‌తో బంఫర్ ఆఫర్‌ను ప్రకటించింది. 1:10 రేషియోలో స్టాక్ స్ప్లిట్ ప్రకటించగా.. తాజాగా దానికి బిఎస్ఇ ఆమోదం తెలిపింది. అదే విధంగా తమ కంపెనీలో ప్రస్తుతం ఒక్క ఈక్విటీ షేరు ఉంటే 2 బోనస్ షేర్లు ఇవ్వనుంది. దీంతో ఒక్క షేర్‌పై మొత్తంగా 12 షేర్లు దక్కనున్నాయి. దీనికి డిసెంబర్ 29వ తేదిని రికార్డ్ తేది గా నిర్ణయించింది. షేర్ల విభజనకు నవంబర్ 24న జరిగిన కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. 1 షేర్‌కు 10 స్టాక్స్ కేటాయించడంతో పాటుగా.. బోనస్ షేర్‌ను ఇవ్వడానికి అంగీకరించింది. స్టాండర్డ్ కాపిటల్ మర్కెట్ లిమిటెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అగ్రగామిగా ఉందని ఆ సంస్థ యాజమాన్యం తెలిపింది.

జొమాటోకు రూ.401 కోట్ల జిఎస్‌టి డిమాండ్ నోటీసు

న్యూఢిల్లీ : ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ వేదిక జొమాటోకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్(డిజిజిఐ) డిమాండ్ నోటీసులు జారీ చేసింది. వినియోగదారుల నుంచి వసూలు చేసిన డెలివరీ ఫీజుపై జిఎస్‌టికి సంబంధించిన బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపింది. రూ.401 కోట్లు బకాయి పడినట్లు నోటీసులో పేర్కొంది. డెలివరీ అనేది సేవ కాబట్టి 18 శాతం జిఎస్‌టి చెల్లించాల్సిందేనని డిజిజిఐ స్పష్టం చేసింది.

ప్రపంచ వ్యాప్తంగా మరింతగా


పోగుపడిన సంపన్నుల సంపద

ప్రపంచం

ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రపంచ వ్యాప్తంగా 2640మంది సంపన్నుల(గత సంవత్సరం ఈ సంఖ్య2668గా ఉంది) 10అంకెల ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని ఒక పట్టికను తయారు చేసింది. ఈ పట్టిక ప్రకారం ప్రపంచంలోని శత సహస్ర కోటీశ్వరుల సంపద 12.2ట్రిల్లియన్ డాలర్లు (1బిల్లియన్ అంటే 100కోట్ల డాలర్లు. 1బిల్లియన్ డాలర్లు 8300 కోట్ల రూపాయలకు సమానం. 1ట్రిల్లియన్ అంటే 1000 బిల్లియన్లు. అంటే 1 ట్రిల్లియన్ 83లక్షల కోట్ల రూపాయలకు సమానం). ఇది గత సంవత్సరంలోని 12.7ట్రిల్లియన్ కంటే 500బిల్లియన్ తక్కువ. ఈ పట్టికలోని ఎలన్ మస్క్ తో సహా సగం మంది ఆస్తులు తగ్గాయి. ఎలన్ మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలు చేశాక తెస్లా షేర్ విలువ పడిపోవటంతో మొదటి స్థానం నుంచి రెండవ స్థానానికి దిగజారాడు. ఎలన్ మస్క్ స్థానాన్ని విలాస వస్తువులను తయారు చేసే ఎల్ వి ఎమ్ హెచ్ కంపెనీ అధినేత బెర్నార్డ్ ఆర్నాల్డ్ ఆక్రమించి మొట్టమొదటిసారిగా ప్రపంచంలో ఒక ఫ్రెంచ్ పౌరుడు అత్యంత సంపన్నుడుగా నిలిచాడు(అయితే ప్రస్తుతం ఈయన రెండవ అత్యంత సంపన్నుడు అవటానికి కారణం ఎలన్ మస్క్ తిరిగి పుంజుకోవటమే). అనూహ్యంగా నవంబర్‌లో ఎలన్ మస్క్‌కు చెందిన తెస్లా షేర్ విలువ 17శాతం పెరిగి 28బిల్లియన్ల సంపద చేరటంతో మస్క్ సంపద 245బిల్లియన్లకు చేరింది. అలా ఆయన తిరిగి ప్రపంచంలో అత్యంత సంపన్నుడిగా నిలిచాడు. శత సహస్ర కోటీశ్వరుల సంఖ్య అత్యధికంగావున్న దేశాలలో 735మందితో అమెరికా అగ్రభాగాన ఉంది. వీరి సమిష్టి సంపద విలువ 4.5ట్రిల్లియన్ డాలర్లు. హాంగ్ కాంగ్, మకావుతో కలిపి చైనా 562మందితో రెండవ స్థానాన్ని ఆక్రమించింది. వీరి సమిష్టి సంపద విలువ 2ట్రిల్లియన్ డాలర్లు. శత సహస్ర కోటీశ్వరుల సంఖ్యలో 169మందితో భారతదేశం మూడవ స్థానాన్ని ఆక్రమించింది. వీరి సమిష్టి సంపద 675బిల్లియన్ డాలర్లు.

జీవన వ్యయ సంక్షోభం కారణంగా కోట్లాది మందికి కనీస అవసరాలు కూడా తీరటం కష్టమైన స్థితిలో ప్రపంచ వ్యాప్తంగా సంపన్నుల సంపద గుట్టలుగా పోగుపడుతోంది. 2023లో ప్రపంచం లోని 50మంది అత్యంత సంపన్నులలో 12మందిది తప్ప అందరి సంపదా పెరిగింది. అత్యున్నత స్థాయిలోని 500మంది సంపన్నులలో 77శాతం మంది సంపద పెరిగింది. వీరిలో కొందరి సంపద ఊహాతీతంగా పెరిగింది. అలెన్ మస్క్ సంపద 816బిల్లియన్ డాలర్లకు పెరిగింది.

ఇది అంగోలా స్థూల జాతీయో త్పత్తి కంటే ఎక్కువ. అందరికంటే ఫేస్ బుక్ స్థాపకుడైన మార్క్ జూకర్ బర్గ్ సంపంద 184శాతం పెరిగింది. 45బిల్లియన్లు ఉన్న ఆయన సంపద 128బిల్లియన్ డాలర్లకు పెరిగింది. ఆయన స్థాపించిన మెటా(గతంలో ఫేస్ బుక్) కంపెనీ సంపద గత సంవత్సరం కంటే 172శాతం పెరిగింది. జూకర్ బర్గ్ సంపద కంటే వేగంగా ఇండోనేషియా కార్పొరేట్ పెట్టుబడిదారు ప్రజోగో పన్గేస్తు సంపద 7రెట్లు పెరిగింది. అత్యున్నత స్థాయిలోని 15మందిలో 15వ అత్యంత సంపన్నుడిగావున్న గౌతమ్ అదానీ సంపద 35శాతం తగ్గి 53బిల్లియన్లుగా ఉంది. తాజాగా అదానీ ర్యాంకు 23వ స్థానానికి పడిపోయింది. భారతదేశంలో అత్యంత సంపన్నుడైన ముకేష్ అంబానీ మాత్రమే టాప్ 10మంది అత్యున్నత స్థాయి సంపన్నుల జాబితాలో తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. 82బిల్లియన్ డాలర్ల సంపదతో అంబానీ ప్రపంచంలో 9వ అత్యున్నత సంపన్నుడిగా ఉన్నాడు.



మారుతున్న అమెరికా ఉక్రెయిన్ వ్యూహం



మాస్కో : రష్యాపైన 'పూర్తి విజయాన్ని' సాధించాలనే లక్ష్యాన్ని చేరుకోలేమని అమెరికా, యూరోపియన్ యూనియన్‌లు భావిస్తున్నట్టు కనపడుతున్నది. ఎంతోకొంత భూభాగాన్ని రష్యాకు వదిలైనా సమస్యను చర్చల ద్వారా పరిష్క రించుకోవటమే ఉత్తమమని అనుకుంటున్నట్టు కనపడుతుంది. అంతర్గతంగా సేకరించిన సమాచారం ఆధారంగా పొలిటికో వార్తాసంస్థ గురువారంనాడు రిపోర్ట్ చేసింది. తమ విధానంలో ఎటువంటి మార్పులేదని బహిరంగంగా అమెరికా అధ్యక్ష భవనం చెబుతున్నప్పటికీ ఒక అత్యున్నత స్థాయి అమెరికా అధికారి చెప్పింది మరోలా ఉంది. ఉక్రెయిన్ సైన్యాన్ని విఫల ప్రతిదాడి ప్రాంతాల నుంచి దూరంగా డెఫెన్సివ్ లైన్స్‌కు మార్చాలనే వ్యూహంపైన అమెరికా, ఐరోపా అధికారులు చర్చలు జరుపుతున్నట్టు తెలుస్తున్నది.

గతంలో "ఎంత కాలం అవసరం అయితే అంతకాలం" ఉక్రెయిన్‌కు మద్దతు ఇస్తామన్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రస్తుతం 'ఎంతకాలం ఇవ్వగలిగితే అంత కాలం ఇస్తాం' అని మాట మార్చుతున్నాడు. ఉక్రెయిన్, పాలస్తీనాలలో కాల్పుల విరమణ జరగాలని బైడెన్ కోరుతున్నాడని పొలిటికో పేర్కొంది. గాజాలో మానవ హననానికి పాల్పడుతున్న ఇజ్రాయిల్‌కు మద్దతు ఇవ్వటంవల్ల తనకు ప్రగతిశీల డెమోక్రాట్ల మద్దతు ఇవ్వటంలేనందున పాలస్తీనాలో కాల్పుల విరమణ జరగాలని బైడెన్ భావిస్తున్నాడు. అలాగే రెండు సంవత్సరాలుగా ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాడీమీర్ జెలెన్ స్కీ కి ఇస్తున్న మద్దతును బహిరంగంగా ఉపసంహరిస్తే అది రష్యాకు అనుకూలంగా మారుతుందని బైడెన్ మదనపడు తున్నట్టుగా కూడా పొలిటికో రాసింది. అయితే శాంతి చర్చలు జరగాలనే చర్చ మొదలైందని పొలిటికోకు సమాచారం ఉంది. ప్రస్తుతం ఆచరణలోవున్న సరిహద్దును ఘనీభవింప జేయటానికి రష్యా అంగీకరించవచ్చని గత వారం న్యూయార్క్ టైమ్స్ రాసింది. ఇది నిజం కాదని రష్యా ప్రకటిస్తే, న్యూయార్క్ టైమ్స్ రష్యా కోసం పనిచేస్తోందని ఉక్రెయిన్ నిందించింది.

'30న జాతీయ లోక్ అదాలత్'



నవతెలంగాణ - చైతన్యపురి

జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ఈ నెల 30న రంగారెడ్డి జిల్లాలోని అన్ని ప్రాంతాలలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలతో రాజకీయ, క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు, చిట్‌ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఇతర రాజీకి వీలున్న కేసులను సులభంగా పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. ఈ సదావకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

కార్మికుల హక్కులు కాపాడేది ఏఐటీయూసీ



ఓరుగంటి యాదయ్య

నవతెలంగాణ-తుర్కయంజాల్

సింగరేణి కార్మికుల హక్కులను కాపాడే శక్తి ఏఐటీయూసీకి మాత్రమే ఉందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య అన్నారు. గురువారం జరిగిన సింగరేణి ఎన్నికల్లో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) మూడు వేల ఓట్ల తేడాతో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ (ఐఎన్‌టీయూసీ) పైన ఘన విజయాన్ని సాధించడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎన్‌టీయూసీని గెలిపించడానికి స్వయంగా రాష్ట్ర మంత్రులు పనిచేసినా కార్మికులు ఏఐటీయూసీకి అండగా నిలబడడం హర్షనీయమని అన్నారు. భవిష్యత్‌లో కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.



పార్లమెంట్ ఎన్నికల్లో
బీఆర్ఎస్‌ను గెలిపించుకుందాం

• ఎంపీ రంజిత్ రెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించుకుందామని చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ ఆధ్వర్యంలో గురువారం ఆర్కేపురం నుండి పలువురు నాయకులు పెద్ద ఎత్తున రంజిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో అందరం కలిసి మెలిసి పనిచేసి, భారీ మెజార్టీతో బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం నుండి మంచి మెజార్టీ వచ్చిందని, అదే ఉత్సాహంతో పని చేద్దామన్నారు. ఎంపీని కలిసిన వారిలో బాలకిషన్, శ్రీనివాస్ రెడ్డి, లింగ స్వామి గౌడ్, శ్రీమన్నారాయణ, కొండ్ర శ్రీనివాస్, మహమ్మద్ జాహిద్, పెంబర్తి శ్రీనివాస్, జగన్, బాలు శ్రీ, వాజిద్ పటేల్, కంచర్ల శేఖర్, వల్లూరి రమేష్ పాల్గొన్నారు.

వచ్చే నెల 12న చలో పార్లమెంట్



• ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మీసాల స్టాలిన్

నవతెలంగాణ -ఎల్బీనగర్/ చైతన్యపురి

వచ్చే నెల 12న దేశవ్యాప్తంగా 16 విద్యార్థి సంఘాలను కలుపుకొని చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్టు ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మీసాల స్టాలిన్ తెలిపారు. ఈ మేరకు గురువారం దిల్ సుఖ్ నగర్ ఎస్ఆర్ జూనియర్ కళాశాల ముందు చలో పార్లమెంట్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కేంద్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో మతోన్మాద భావజాలాలను జొప్పిస్తూ, విద్యారంగాన్ని కాషాయికరణ చేస్తుందని ఆరోపించారు. ఎన్ ఎన్ టి ఏ వంటి సంస్థలను రద్దు చేయాలన్నారు. దేశంలోని కేంద్ర విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాల కల్పనకు కనీసం నిధులు కేటాయించడంలేదని, నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా బహుళ జాతి కంపెనీ ప్రైవేట్ యూనివర్సిటీలను ఆహ్వానిస్తూ, ప్రభుత్వ యూనివర్సిటీలను నీరు కార్చే కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 7800 కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మీసాల శివ, నిర్మల నవీన్, వేణు విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ - హయత్ నగర్

ఆర్టీసీ ప్రయాణికుల నుండి సలహాలు, సూచనలు, సమస్యలు వినేందుకు నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ విజయ్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హయత్ నగర్ -1 డిపోలో శుక్రవారం సాయంత్రం 4:00గంటల నుండి 5:00గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ కాలనీ పరిసర ప్రాంత ప్రయాణికులు పాల్గొని, ఫోన్ నెంబర్ 9959226138ను సంప్రదించి విలువైన సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు.

ఖోఖోలో రాణిస్తున్న శివాజీ స్పోర్ట్స్ క్లబ్ విద్యార్థులు

నవతెలంగాణ-హయత్ నగర్

జాతీయ స్థాయి కోకో పోటీల్లో శివాజీ స్పోర్ట్స్ క్లబ్ విద్యార్థులు రాణిస్తున్నారని కోచ్ వినోద్ హర్షం వ్యక్తం చేశారు. తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహిస్తున్న అంతర విశ్వవిద్యాలయ కోకో పోటీలకు రేణుక, స్రవంతిలు ఎంపి కయ్యారు. ఈ మేరకు గురువారం కోచ్ మాట్లాడుతూ రేణుక మహాత్మా గాంధీ యూనివర్సిటీ నుండి, స్రవంతి ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఎంపికైనట్లు చెప్పారు. హయత్ నగర్ నివాసి





రేణుక.. బీటీనగర్‌లోని సోషల్ వెల్ఫేర్ డిఫెన్స్ కాలేజీలో డిగ్రీ ప్రథమ సంవత్సరం, స్రవంతి దిల్‌సుఖ్‌నగర్‌లో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. ఈ నెల 26 నుండి 30 వరకు తమిళనాడులో జరిగే జాతీయ పోటీలో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం హయత్ నగర్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కే భాస్కర్ రెడ్డి, జిల్లా కోకో సంఘం ప్రధాన కార్యదర్శులు తోట జయప్రకాష్, సంయుక్త కార్యదర్శి ముత్యాల మహేందర్ క్రీడాకారులను అభినందించారు.

'6 గ్యారెంటీలను చేరవేసేందుకే ప్రజా పాలన'

నవతెలంగాణ - ఎల్బీనగర్/ చైతన్యపురి

తెలంగాణ ప్రభుత్వం 6 గ్యారెంటీ పథకాల లబ్దిదారుల కోసం ప్రజా పాలన సందర్భంగా ఏర్పాటు చేసిన కౌంటర్‌ను గురువారం చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా సందర్శించారు. తర్వాత దరఖాస్తు ఫామ్స్ ప్రజలకు అందుబాటులో ఉన్నాయా, లోటు పాట్లు లేకుండా చూడాలని అధికారులకు చసూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు రుద్రారపు శంకర్, అధికారులు డిసి



డివిజన్ లోని సాయి నగర్, ప్రభాత్ నగర్, భవానీ నగర్, గణేష్ పురిలలోని సెంటర్లను సందర్శించి, వివరాలు తెలుసుకున్నారు. అరుణకుమారి, డిఈ నవీన్ కుమార్, ఏఎంసి నర్సింగ్ రావు, పీడీ విక్రాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజక వర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని



నాదర్‌గుల్ అంబేద్కర్‌నగర్‌లో ప్రజా పాలన కార్యక్రమాన్ని గురువారం మేయర్ ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని అన్నారు. ప్రజా పాలన ద్వారా ప్రతీ ఒక్క పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయడమే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ సుమన్ రావు, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు గూడెపు ఇంద్రసేన, తోట శ్రీధర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, నేనవత్ బాలు నాయక్, బడంగ్ పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ హన్మంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

నవతెలంగాణ-తుర్కయంజాల్

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్ వార్డు కార్యాలయంలో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. తర్వాత గ్యారెంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ అనురాధరాంరెడ్డి, కమిషనర్ శ్రీకాంత్, కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - ఎల్బీనగర్

తెలంగాణ ప్రభుత్వం 6 గ్యారెంటీ పథకాలతో ప్రజలకు చేరువగా పాలనను అందించడానికి 'ప్రజా పాలన' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నేటి నుండి జనవరి 6 వరకు అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇందులో భాగంగా ఎల్బీనగర్ జోన్ ఉప్పల్ సర్కిల్ పరిధి లోని సత్యనగర్ కమ్యూనిటీ హాల్, ఎస్.బి.హెచ్. కాలనీ కమ్యూనిటీ హాల్, కళ్యాణపురి కమ్యూనిటీ హాల్స్‌ను గురువారం ఎల్బీనగర్ జోనల్ సూపర్‌వైజర్ ఆఫీసర్, ఐఏఎస్ అధికారి డా. జ్యోతి బుద్ధ ప్రకాష్ సందర్శించారు. ఈ



సందర్భంగా పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ఎస్. పంకజం, ఉప్పల్ స్పెషల్ ఆఫీసర్ ఎన్ లక్ష్మి, ఇతర సిబ్బంది ఉన్నారు.

నవతెలంగాణ - నాగోల్

ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకొని, అర్హులు లబ్ది పొందాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ అన్నారు. నాగోల్ వార్డ్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన 6 గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని



కార్పొరేటర్ ప్రారంభించారు. తర్వాత నాగోల్ మహిళా భవన్, బ్లైండ్స్ కాలనీలోని దివ్యాంగుల భవన్, సౌత్ ఎండ్ పార్క్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన దరఖాస్తు కేంద్రాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ బలరాం నాయక్, జీఎం శ్రీనివాస్ రెడ్డి, ఈఈ రమేష్ బాబు, ఎలక్ట్రికల్ డిఇ ప్రభాకర్, సిఐ అంజి రెడ్డి జీ.హెచ్.ఎం.సీ. అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- బడంగ్‌పేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రవేశ పెట్టిన ప్రజా పాలన 6 గ్యారెంటీల అభయహస్తం కార్యక్రమాన్ని గురువారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5వ డివిజన్ కార్పొరేటర్ బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి ప్రారంభించారు. తర్వాత అధికారులతో కలిసి ప్రజలకు దరఖాస్తులను అందజేశారు.

నవతెలంగాణ - హస్తినాపురం

6 గ్యారెంటీలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాతా నాయక్ కోరారు. ఆరు గ్యారెంటీల దరఖాస్తుల సేకరణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. తర్వాత కార్పొరేటర్ డివిజన్ పరిధిలోని అనుపమ నగర్ అగ్రికల్చర్ కాలనీ, పిండి నారాయణరెడ్డి కాలనీ కమ్యూనిటీ హాల్స్, నందనవనం వార్డ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన దరఖాస్తు సేకరణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మమత, మల్లేష్ గౌడ్, గోపిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రనాయక్, మణిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- ఎల్బీనగర్


ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు ఉపయోగించుకోవాలని మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి మేయర్ ఆధార్ సేవా కేంద్రాలను పరిశీలించారు. మేయర్ వెంట మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల అరవింద్ కుమార్, వీరమల్ల సుధాకర్ గౌడ్, పులి గౌడ్,



గురువారం సరూర్‌నగర్ వార్డ్ కార్యాలయం, చెరుకుతోట కాలనీలో సరూర్ నగర్ డివిజన్ మహేందర్ ముదిరాజ్, ఎన్ ఎస్‌యూఐ నాయకులు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్‌నగర్

6 గ్యారెంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హయత్ నగర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. గురువారం హయత్ నగర్, మన్సూరాబాద్ కమ్యూనిటీ హాల్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని ప్రజలకు అప్లికేషన్ ఫారాలు అందజేశారు.





నవతెలంగాణ- బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న 6 గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలని బడంగ్‌పేట్ కార్పొరేషన్ 26వ డివిజన్ కార్పొరేటర్ రామిడి కవితా రాంరెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం కార్పొరేటర్ రామిడి కవిత రాంరెడ్డి ఆధ్వర్యంలో 6 గ్యారెంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ - ఎల్బీనగర్

కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని లింగోజిగూడ డివిజన్‌లో లిబర్టీ చౌరస్తా వద్ద గురువారం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ- బడంగ్ పేట్

బడుగు, బహీనవర్గాల, పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్‌లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా.. బడంగ్ పేట్ చౌరస్తాలో మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,



మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, సీనియర్ నాయకులు నవ్వారు మల్లారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు గట్టు బాలక్రిష్ణ, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ టెలిఫోన్ కాలనీ లో, ఎన్టీఆర్‌నగర్ చౌరస్తాలో రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, రాష్ట్ర యువజన నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రావ్, తల్లాటి రమేష్, శివ, పున్న కృష్ణయ్య, జెల్ల జగన్నాథం, నగేష్, ప్రజాపతి, సంగం రమేష్, జ్ఞానేశ్వర్ యాదవ్, సంపత్, శ్రీకాంత్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ, రేణుక, జయశ్రీ, సంతోష, మమత, రమాదేవి, స్వరూప, కవిత, మాధవి, లావణ్య, ఈశ్వరి, రజనీ, వీరమని, మణికంఠ, శ్రీరామ్, అనిల్, కిట్టు, రాజు నాయక్, అక్రమ్, ప్రేమ్ నాయక్, పింటు, జాంహగిర్, రాజు తదితరులు పాల్గొన్నారు.





మల్లాపూర్ అంబేద్కర్ భవన్‌లో క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చే దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. అలాగే విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, పాస్టర్లు తిమోతి శామ్యూల్ రంగారావు,సురేష్ పాల్, ఆదం రాజ్, శాంత రాజ్, విజయ్ కుమార్, బాలరాజు, సుశీల, అనేకమంది సేవకులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తి కుమార్ పరిశీలించారు. అలాగే వంపుగూడ కాలనీలో దరఖాస్తుదారులకి జిసెస్ క్రైస్ట్ గ్రేస్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ కాప్రా డివిజన్ అధ్యక్షులు నాగ శేషు, రాబిన్ థామస్ విన్సెంట్ బ్రెసా దేవిద్ రాజు, కల్వరి ప్రవీణ్ కుమార్, నాయకులు జగదీష్ గౌడ్, పూర్ణ యాదవ్, అభినయ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కాప్రా



'ప్రజాపాలన' ప్రారంభం

- మేడ్చల్ జిల్లాలో ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమం
- మొదటి రోజు కావడంతో కిక్కిరిసిన వార్డు కార్యాలయాలు
- అభయ హస్తం ఆరు గ్యారెంటీల కోసం ఆశావాహుల ఎంక్వయిరీలు



నవతెలంగాణ-కీసర

అర్హులైన ప్రజలు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం ప్రజా పాలనలో భాగంగా నాగారం మున్సిపాలిటీలోని 17వ వార్డులోని న్యూ హనుమాన్ నగర్ కమిటీ హాల్ , 5 వ వార్డ్ శ్రీనివాస కాలనీ దర్గా దగ్గర మున్సిపల్ చైర్మెన్ ప్రజా పాలన అప్లికేషన్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీలోని 20 వార్డుల లో వచ్చే నెల 6 వరకు మున్సిపాలిటీలోని 20 వార్డ్‌ల నందు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులోకి ఉంటాయని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ ,జి రాజేందర్ కుమార్,మున్సిపల్ మేనేజర్ . చంద్రశేఖర్ , సానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బోడుప్పల్ : అభయ హస్తం ఆరు గ్యారెంటీ ల కోసం లబ్దిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని బోడు ప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలో ఐఐసిటి కమ్యూనిటీ హాల్లో స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి



పద్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు తిరిగి 2 గంటల నుంచి సాయంత్రం 04 గంటల వరకు వారం రోజులపాటు కొనసాగుతుందని, డివిజన్ ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పబ్బు సత్యనారాయణ,డివిజన్ మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ, డివిజన్ నాయకులు కరుణాకర్, రాజేందర్ రెడ్డి,వెంకట చారి,శైలజ తదితరులు పాల్గొన్నారు.

కాప్రా : రాష్ట్రంలో చేపట్టిన ప్రజా పాలన అనేది చరిత్రలో నిలిచిపోనుందని కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం బాధ్యుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర పాలనలో సరికొత్త అధ్యాయనాన్ని చేపట్టారన్నారు. కాప్రా సర్కిల్‌లోని కుషాయిగూడ వార్డు కార్యాలయంలో జరుగుతున్న ప్రజా పాలనను గురువారం పరమేశ్వర్‌రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.



ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేస్తుందని తెలిపారు. సీఎంగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన వారంలోపే 6 గ్యారంటీలలో రెండింటిని అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నిలపుకునే పార్టీ కాంగ్రెస్‌గా తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని సంక్షేమ పథకాలు అమల్లోకి రానున్నట్టు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవ రెడ్డి ,అంజి రెడ్డి ,జలగం వెంకటేష్, సీత రామ్ రెడ్డి,పోచయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ డివిజన్ పరిధిలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఓల్డ్ మల్లాపూర్ కేంద్రాన్ని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లోని కాలనీ దగ్గరలో ఏర్పాటు చేసిన కేంద్రానికి వెళ్లి దరఖాస్తులు అందజేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు జీహెచ్ఎంసీ డీఈ రూపా, వార్డ్ ఆఫీసర్ రాజు గౌడ్, వెంకటేష్, ఊర్మిల, నరేష్, స్వప్న, నవీన్, ప్రభాకర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్ వార్డ్ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రజాపాలన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. దరఖాస్తులను



లబ్దిదారులకు అందజేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన రేషన్ కార్డ్, ఫించన్, గృహలక్ష్మి, మహాలక్ష్మి చేయూత వంటి పథకాల కోసం అప్లై చేసుకొని రశీదును జాగ్రత్తగా పెట్టుకోవాలని సూచించారు. లబ్దిదారులు దరఖాస్తు ఫారంలో వివరాలు నింపడంతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ జతచేయాలని తెలిపారు.వార్డ్ కార్యాలయ అధికారులు,ప్రజా పాలన ఆధికారులు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

ఉప్పల్ : 'ప్రజాపాలన' 6 గ్యారంటీలను ప్రజలందరూ వినియోగించుకోవాలని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా చిల్కానగర్ డివిజన్‌లోని మహిళా భవన్, బీరప్ప గడ్డ కమ్యూనిటీ హాల్,వార్డ్ కార్యాలయం బ్యాంక్ కాలనీ, కళ్యాణ్ పూరి కమ్యూనిటీ హాల్‌లో ప్రజా



పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మార్వో వెంకట నరసింహారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 6 గ్యారంటీ కార్యక్రమాన్ని అధికార యంత్రాంగం కసరత్తు పూర్తి చేసిందని తెలిపారు. డీఈ స్థాయి అధికారి ఆధ్వర్యంలో నాలుగు బందాలను నియమించారన్నారు. వారి నేతృత్వంలో పథకాలకు సంబంధించిన వివిధ శాఖల మండల అధికారులు సభ్యులుగా ఉంటారని.. సౌకర్యవంతంగా ఉండేలా షెడ్యూల్ రూపకల్పన చేసినట్టు పేర్కొన్నారు. నాయకులు జీహెచ్ఎంసీ ఆర్పీలు, రెవిన్యూ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

శామీర్ పేట : మేడ్చల్ జిల్లా ఉమ్మడి శామీర్ పేట మండలంలో తహసీల్దారుల, ఎంపీడీఓల ఆధ్వర్యంలో గురువారం ప్రజల నుంచి అభయ హస్తం దరఖాస్తులు స్వీకరించారు. శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లిలో 768, యాడారంలో 361, అలాగే తుంకుంట మున్సిపల్ లో 1478, మూడుచింతల పల్లి మండలంలోని పోతారం



గ్రామంలో 141, కేశవాపూర్ గ్రామంలో 287 దరఖాస్తు లు వచ్చాయని ఆయా ఇన్‌చార్జీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లు వాణి గరుడాస్ , వత్సలా దేవి, తహశీల్దార్లు వాణి రెడ్డి , సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ జైతురాం, మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావు, ఎంపీపీలు హారిక మురళి గౌడ్, దాసరి ఎల్లూభాయిబాబు, జెడ్పీటీసీ అనిత లాలి, వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓలు సునీత, మంగతాయారు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శిలు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



దమ్మాయిగూడాలో ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తున్న దమ్మాయిగూడా మున్సిపల్ చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్. నవతెలంగాణ-కీసర



కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- రజక వృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల అశయ్య

నవతెలంగాణ-బోడుప్పల్

రజకుల కులవత్తి బట్టలు ఉతికేందుకు గాను ప్రభుత్వం కేటాయించిన దోబీఘాట్ స్థలాన్ని కబ్జా చేసేందుకు యాత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రజక వృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల అశయ్య డిమాండ్ చేశారు. గురువారం మేడిపల్లి తహసీల్దారుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అశయ్య మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల గ్రామం సర్వే నెంబర్ 57లో 1ఎకారం స్థలాన్ని దోబీ ఘాట్ నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించగా గతంలోనే బీసీ కార్పొరేషన్ ద్వారా ధోబీఘాట్ నిర్మించడం జరిగిందన్నారు. ఇటీవల చెంగిచెర్ల చుట్టుపక్కల కాలనీల నుంచి మురుగు నీరంతా చెరువులోకి వచ్చి చేరడంతో చెరువులో ఉన్న దోబిఘాట్ మునిగిపోయిందని దీనిని అదునుగా చేసుకుని భూకాబ్జా దారులు చెరువును మట్టితో పూడ్చడానికి ప్రయత్నించడంతో పక్కనే ఉన్న దోబి ఘాట్ పూర్తిగా కూలిపోయిందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సదరు దోబీఘాట్ స్థలాన్ని రక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం మేడిపల్లి తహసీల్దారు మాట్లాడుతూ ఫెన్సింగ్ చేసి స్థలాన్ని కాపాడుతామని హామీ ఇచ్చారు భూ కబ్జా దారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక రజక సంఘం నాయకులు మాట్లాడుతూ వత్తిదారుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని భూకబ్జాదారులు ధోబీఘట్ స్థలాన్ని కబ్జా చేయాలని కుయుక్తులు పన్నారని.. రజక వత్తిదారుల దోబీఘట్ స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సుభద్ర జిల్లా కోశాధికారి సట్టురవి "శ్రీ మడేలయ్య రజక యువజన సంఘం" అధ్యక్షులు అంబే శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు మల్లేష్, ఉపాధ్యక్షులు అంబే రాజేష్ కార్యదర్శులు అంబేకష్ణ, వెంకటేష్, కృష్ణా,రాము తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏఐసీసీ పిలుపుతో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి ఆదేశలానుసారం కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి సూచన మేరకు వేడుకలను నిర్వహించారు. చర్లపల్లి డివిజన్‌లో కుషాయిగూడ బస్‌స్టాప్ వద్ద జెండా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత, కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవ రెడ్డి, అంజి రెడ్డి ,జలగం వెంకటేష్, సీత రామ్ రెడ్డి, పోచయ్య గౌడ్ ,పెద్ది సీను ,యాదగిరి, పెద్ది నాగరాజ్ ,ప్రసాద్, పాకాల రాజు, సింగి రెడ్డి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



అభయ కృషి అభినందనీయం

నవతెలంగాణ-కాప్రా

అభయ అసోసియేషన్ ఎన్జీవో కార్యాలయంలో జయప్రదంగా 30 మంది మహిళలతో ఇంట్రిప్రినియూర్ (వఠీవజూఠీవఅవబఠీ)స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం డిజైనర్ బ్లౌసేస్ గురువారం ప్రారంభించినట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ వి భాను తెలిపారు. ఎంఎస్ ఎంఈ డీఎఫ్ఓ వారి సహాయంతో జరుగుతున్న ఈ ట్రైనింగ్‌కు ముఖ్య అతిథిగా ఎంఎస్ఎంఈ అడిషనల్ డైరెక్టర్ సుమతి హాజరై సదస్సును ప్రారంభించి మాట్లాడారు. మహిళా సాధికారతకై అభయ వారి కృషి అభినందనీయమని, ఈ డిజైనర్ బ్లౌసేస్ కోర్స్ ఎంతో విజయవంతమైన కోర్స్ అని.. రాబోయే ఆరు వారాలు జరగనున్న ఈ ట్రైనింగ్‌ను ఎంతో శ్రద్ధతో నేర్చుకొని బిజినెస్ తీరున దీనిని ముందుకు తీసుకువెళ్లాలని ఆమె కోరారు. ప్రతీ మహిళ బిజినెస్ మహిళగా ఎదగడానికి కావలసిన ఓరియంటేషన్‌తో ట్రైనింగ్ మొదలుపెట్టిన మోటివేషనల్ స్పీకర్ అపర్ణరఘురాంకు అధ్యక్షురాలు ధెరం ఉష ధన్యవాదాలు తెలియజేశారు. ట్రైనింగ్ ఫ్యాకల్టీ షకీలా ,అనిత, షిరిడి నాథ్ పాల్గొన్నారు.



క్రిస్మస్ గిఫ్టుల పంపిణీ

నవతెలంగాణ-ఉప్పల్

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన క్రిస్మస్ గిఫ్టుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బనాల గీతా ప్రవీణ్ విచ్చేసి వారి చేతుల మీదుగా వార్డు కార్యాలయంలో క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిస్మస్ గిఫ్ట్‌లను ప్రతీ పేద క్రిస్టియన్ సోదరీ సోదరీ మణులకు అందే విధం గా ప్రతీ చర్చికి సంబంధించిన పాస్టర్లు చొరవ చూపాలన్నారు. వచ్చే సంవత్సరం నుంచి 500 నుంచి 1000 గిఫ్టులు ప్రతి డివిజన్‌కు వచ్చేలా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాస్టర్లు ప్రార్థన చేసి ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లకు ఆశీస్సులు ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిర్ధం భాస్కర్ గౌడ్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,, డివిజన్ అధ్యక్షులు పలే నర్సింగరావు, ఎద్దుల కొండల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, సీనియర్ నాయకులు, పిటల్ నరేష్, బాణాల నారాయణరెడ్డి, మహమూద్, చేర్యాల శ్రీను, షఫీ,అశోక్ చారీ, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు ఫారాలు డబ్బులు పెట్టి కొనుక్కోవడం బాధాకరం

- కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్



నవతెలంగాణ-కాప్రా

ప్రజాపాలన దరఖాస్తు ఫారాలను సెంటర్లలోనే ఇస్తున్నా జిరాక్స్ షాప్‌ల వద్ద రూ. 30 నుంచి రూ. 50 వరకు పెట్టి కొనుక్కోవడం బాధాకరం అని కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ అన్నారు. నాచారంలోని నాలుగు సెంటర్లలో ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొ రేటర్ మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుంచి సాయంకాలం 5 గంటల వరకు దరఖాస్తు ఫారాలు తీసుకుంటారని తెలిపారు. డివిజన్ ప్రజలు ఎవరూ ఇబ్బంది పడకుండా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అధికారులే ముందు రోజు సంబంధిత బస్తీలోని ప్రజలకు ఇంటింటికి వెళ్లి దరఖాస్తు ఫారాలు అందజేస్తే బాగుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు ముత్యంరెడ్డి, బీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు విట్టల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలకు.. అనూహ్య స్పందన

- జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో 8250 దరఖాస్తులు : మేయర్ మేకల కావ్య



నవతెలంగాణ-జవహర్‌నగర్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరుగ్యారంటీలకు అనూహ్య స్పందన కనిపిస్తోందని, ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని మేయర్ మేకల కావ్య పిలుపునిచ్చారు. గురువారం కార్పొరేషన్‌లోని 28 డివిజన్లలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజా పాలన కేంద్రాల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. జవహర్ నగర్ కార్పొరేషన్ అంతటా 3250 దరఖాస్తులు స్వీకరించామని కమిషనర్ రామలింగం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, డీఈఈ మాధవచారి, మేనేజన్ ప్రభాకర్ యాదవ్, కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ జెండా... పేదలకు కొండంత అండ'



నవతెలంగాణ-జవహర్‌నగర్

కాంగ్రెస్ జెండా పేదలకు కొండంత అండగా నిలుస్తుందని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ జవహర్‌నగరట్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జవహర్ నగర్ కాంగ్రెస్ కార్యాలయంలో శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులను పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు వినయకుమార్, సీనియర్ నాయకులు నర్సింగ్ రావ్, మంజులా, సరిత, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

12 మంది ట్రైనీ జిల్లా కోర్టు న్యాయమూర్తులు వారి శిక్షణ కార్యక్రమంలో భాగంగా చర్లపల్లి కేంద్ర కారాగారాన్ని సందర్శించారు. వారితో పాటు డిప్యూటీ డైరెక్టర్ వెంకట్ రామ్ వచ్చార జైలు సూపరింటెండెంట్ సంతోష్ కుమార్ రాయ్ జైలు రోజు వారి పరిపాలన కార్యక్రమాలు, ఖైదీల దినచర్య గురించి, చర్లపల్లి కేంద్ర కారాగారంలో అమలు చేస్తున్న ఉపాధి కార్యక్రమాల గురించి సవివరంగా వివరించారు. అంతేకాకుండా జైలు లోపల బ్యారెకులను, జైలు ఆస్పత్రిని, జైలు పరిశ్రమలు, ఇతర ప్రాంతాలన్నిటిని కూడా తిరిగి చూపించారు. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిసన్స్ మురళీ బాబు, హైదరాబాద్ రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిసన్స్ , డి.శ్రీనివాస్ , ఉప పర్యవేక్షణ అధికారులు ఎం కష్ణమూర్తి, శశికాంత్, కాళిదాసు, జైలర్లు, మెడికల్ ఆఫీసర్, డిప్యూటీ జెలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. నవతెలంగాణ-కాప్రా



జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ-కాప్రా

ఈ నెల 30న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా చైర్మెన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ర్. మధుసూదన్‌రావు ఒక ప్రకటనలో అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్, క్రిమినల్, వివాహ, కుటుంబ, చెక్ బౌన్స్, మోటార్ ప్రమాద కేసులు, బ్యాంకు రికవరీతో పటు, ప్రజా ఉపయోగ కేసులు, టెలిఫోన్, ఎలక్ట్రిసిటీ వంటి తదితర కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. పెండింగ్‌లో ఉన్న వాటిని రాజి కుదుర్చుకునేందుకు ఇది చక్కటి అవకాశమని పేర్కొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- మేడ్చల్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ- మేడ్చల్



ప్రజలు రోడ్డెక్కే ముందు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మేడ్చల్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు, వాహనదా రులు రోడ్లపైకి వచ్చేటప్పుడు సామాజిక బాధ్యత పాటించాలని సూచించారు. ఇండియాతో పోల్చుకుంటే ఇతర దేశాల్లో రోడ్డు ప్రమాదాల సంఖ్య చాలా తక్కువగా ఉన్నాయని తెలిపారు. ప్రజలు రోడ్లపై ప్రయాణించేటప్పుడు సామాజిక బాధ్యతతో ఉంటే ప్రమాదాలను అరికట్టవచ్చని చెప్పారు.రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు తగిన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకుంటున్నామని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో యువత మద్యం సేవించి వాహనాలను నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఒకరు అజాగ్రత్తగా వ్యవహరిస్తే ఇంకొకరి ప్రాణాలకు ముప్పు ఉండవచ్చన్నారు.ఓ వ్యక్తి ప్రమాదంలో మృతి చెందితే సదరు వ్యక్తి కుటుంబం రోడ్డున పడుతుందన్నారు. డిసెంబర్ 31న 12 బృందాలతో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయనున్నట్టు వెల్లడించారు.ప్రజలు మేడ్చల్ ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలనతో ప్రజలకు మేలు జరిగేలా కార్యక్రమాలు

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి
- కాచవని సింగారంలో ప్రజాపాలన ప్రారంభం



నవతెలంగాన-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాల సేవలు, సౌకర్యాలు అందించాలనే సంకల్పంతో ప్రవేశపెట్టిన ప్రజాపాలన వల్ల మేలు జరుగుతుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని మొదటి రోజైన గురువారం ఘట్కేసర్ మండలం కాచవని సింగారంలో జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం కీసర మండలంలోని బోగారంలో, శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి, యాడారం గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ గ్రామసభను సందర్శించారు. అక్కడి వివరాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు.

లబ్దిదారులకు ఫారాలు సరిగ్గా అందాయా..? వాటిని ఎలా భర్తీ చేశారు..? తదితర వివరాలను ప్రజలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు పూరించిన దరఖాస్తు ఫారాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజలకు ఆరు రకాల సేవలందిస్తోందని, దీనికి సంబంధించిన ఫారాలను ఆయా గ్రామాల్లో ముందుగానే అందచేసి వాటికి సంబంధించి లబ్దిదారుల ఆధార్ కార్డు, రేషన్ కార్డులను జత చేసి ఫారాన్ని నింపి సంబంధిత అధికారులకు అందచేయాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాల తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు : అదనపు కలెక్టర్

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములు కబ్జా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా పరిధిలోని ఘట్కేసర్ మండలం కాచవని సింగారం గ్రామంలోని సర్వే నెంబర్ 66ను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పరిధిలో ప్రభుత్వ భూమి ఎంత ఉంది..? అందులో కబ్జాకు గురైందా..? అనే వివరాలను క్షుణ్ణంగా తెలుసుకొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా ప్రభుత్వ భూములను ఆక్రమించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటి వరకు ఎవరైనా ప్రభుత్వ భూములు కబ్జా చేయడం, వాటిల్లో గుడిసెలు, తదితరాలు ఉంటే వెంటనే తొలగించాలని, లేదంటే ప్రభుత్వపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ భూముల్లో సర్వే నెంబర్లు, ప్రభుత్వ భూమి అని తెలిసేలా వెంటనే బోర్డులు ఏర్పాటు చేయాలని, ఫెన్సింగ్ సైతం చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.



నాణ్యతతో పనులను పూర్తి చేయాలి



కార్పొరేటర్ మేకల సునీత

నవతెలంగాణ-మల్కాజిగిరి

జ్యోతి నగర్‌లో రూ. 14.7 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న యూజీడీ పనులను స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 210 మీటర్ల పొడవున నిర్మించనున్న ఈ పనులను నాణ్యతతో సకాలంలో త్వరగా పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ నవీన్, స్థానిక బారాస నాయకులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో ప్రజలకు మేలు



- **మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి**

నవతెలంగాణ-మల్కాజిగిరి

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మధుసూద నగర్ కమ్యూనిటీ హాల్‌లో 6 గ్యారంటీల పత్రాలను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ బి కే శ్రీనివాస్, జీఎస్‌వి సతీష్ కుమార్, రామ్ చందర్, కన్నె మల్ల నాగరాజు, సుమలత యాదవ్, లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

'నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం'



- **ప్రశాంత వాతావరణంలో వాక్స్ సన్ ఇంటర్నేషనల్ పాఠశాల**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యం అని వాక్స్ సన్ ఇంటర్నేషనల్ పాఠశాల నిర్వాహక బృందం అల్వాల వనజ అశోక్, కన్నెకంటి లక్ష్మణ్, సంతోష్, ఉపేందర్, కళ్యాణ్ రావు పాటిల్‌లు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ డివిజన్ పరిధి హెచ్‌ఎంటి కాలనీలో వాక్స్ సన్ ఇంటర్నేషనల్ పాఠశాల సుమారు ఐదు ఎకరాలలో పచ్చని కాలుష్య రహిత వాతావరణంలో ఏర్పాటు చేశామని పాఠశాల వారు తెలిపారు. వాక్స్ సన్ పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించి, అనంతరం బ్రోచర్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు ఎకరాల పర్యావరణ అనుకూల పరిసరాలలో విస్తరించి ఉన్న ఈ పాఠశాల అంతర్జాతీయ ప్రమాణాలతో పాటు, కాలుష్య రహిత విద్యను అందిస్తామన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులు మంచి విద్యను అందుకోవడమే కాకుండా సంస్కృతి సాంప్రదాయాలతో పాటు, అంతర్జాతీయ ప్రమాణాలతో సహా క్రీడల్లో కూడా పాల్గొంటారని వారు వివరించారు. (2024) వచ్చే విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయ ని పేర్కొన్నారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన కేంద్రాలలో పర్యవేక్షణ



- **కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ కోసం బాలానగర్ డివిజన్ వ్యాప్తంగా సర్వం సిద్ధం చేసినట్లు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం డివిజన్ పరధిలోని రాజు కాలనీలోని చరబండ రాజు నగర్, ఫిరోజ్ గూడ, శ్రీ శ్రీ నగర్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను రవీందర్ రెడ్డి పర్యవేక్షించి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి కేంద్రం వద్ద దరఖాస్తులు తీసుకునేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి స్త్రీలు, పురుషులు వేరువేరుగా క్యూలైన్లను సిద్ధం చేశామని తెలిపారు. దరఖాస్తులు అందజేసేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టెంట్లు, కుర్చీలు, త్రాగునీరు వంటివి ఏర్పాట్లు చేశామన్నారు. డివిజన్ పరిధిలో ప్రజాపాలన కార్యక్రమం పై ప్రజలకు విస్తృత ప్రచారం చేసి అవగాహన కల్పించామన్నారు. ప్రజలు దరఖాస్తును సక్రమంగా పూర్తిచేసి తగు పత్రాలను జతపరచి ప్రభుత్వం అందించే పథకాలకై లబ్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు బీఆర్ఎస్ పార్టీ

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి



- **ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ మరియు ఆల్విన్ కాలనీ ఫేస్ టు కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన, ప్రజా పాలన కేంద్రాన్ని, రంగారెడ్డి జిల్లా డిఎమ్ డబ్ల్యు ఓ అధికారి నవీన్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇంద్ర సేన, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హులైన పేద, మధ్యతరగతి ప్రజలకు అందేలా చూడాలని, దరఖాస్తు చేసుకోదలచిన వారు తమ డివిజన్లలో ఏర్పాటు చేసిన కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లలో వారికి కావలసిన పథకానికి సంబంధించినవి దరఖాస్తు ద్వారా అక్కడికక్కడే అధికారులకు ఇచ్చి రసీదు పొందాలని సూచించారు. ఇందులో ప్రధానంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ఈ నెల 28 నుండి జనవరి 1 -24 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా పథకాలైన మహాలక్ష్మి గ్యాస్ సిలెండర్-500, 2500 నగదు, గృహ జ్యోతి 200 యూనిట్ల కరెంటు రాయితీ, ఇందిరమ్మ ఇల్లు, చేయూత(ఫించన్లు) వంటి పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒకే దరఖాస్తు ద్వారా తమ యొక్క పథకమును అప్లై చేసుకుని మీ యొక్క స్థానిక ప్రాంతాల్లో నియమించబడిన కార్యాలయాల్లో ఇవ్వాలని సూచించారు. అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, మంచినీరు అందించాలని, శాంతి భద్రతల విషయంలో పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ,ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఈ కార్యక్రమం పై విస్తృతంగా అవగహన కల్పించాలని, అర్హులైన వారందరికీ ,నిజమైన లబ్ధిదారులకు ,పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చూడలసిన బాధ్యత మన అందరి పై ఉందనీ ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

దరఖాస్తు చేసుకొడానికి కావలసి పత్రాలు

1.ఆధార్ కార్డ్ జిరాక్స్, 2తెల్ల రేషన్ కార్డు జిరాక్స్, 3.ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో..

దరఖాస్తు ఫారం తప్పులు లేకుండా పూర్తి చేసి అర్హులైన వారు 28 డిసెంబర్ 2023, నుండి 6 జనవరి, 2024 దరఖాస్తు చేసుకొవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు శ్రావణి, ఝాన్సీ, సమాఖ్య ఆర్పిలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, పాండుగౌడ్, కాశినాథ్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా తెలంగాణ సగర యువజన సంఘం ప్రమాణస్వీకార మహోత్సవం



నవతెలంగాన-సీటీబ్యూరో

హైదరాబాద్ మహానగరంలోని రవీంద్రభారతి ఆడిటోరియంలో జరిగిన సగర రాష్ట్ర సంఘం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో భాగంగా భగీరథ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పురుషోత్తమానంద స్వామి ఆశీర్వాదంతో, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, కోశాధికారి కుమారస్వామి సగర, బీజేపీ నాయకులు దేవరకద్ర బాలన్న సగర, పూర్వ రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు సతీష్ సగర, రాష్ట్ర నాయకుల అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సగర యువజన సంఘం అధ్యక్షులుగా మర్క సురేష్ సగర, ప్రధాన కార్యదర్శిగా ఉప్పరి మహేందర్ సగర, కోశాధికారిగా సాయిగణేష్ సగర ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, సగర బంధువులు పాల్గొన్నారు.

విద్యాశాఖ కార్యదర్శికి శుభాకాంక్షలు



నవతెలంగాన-సీటీబ్యూరో

డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన విద్యాశాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశంకి తెలంగాణ ప్రభుత్వ అధ్యాపకుల సంఘం మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు మబ్బు పరశురాం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి రవి, ఉపేందర్, సంపత్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలి



- **ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు, బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి తేజస్ రాష్ట్రస్థాయిలో విజేతగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించి, జాతీయస్థాయిలో అర్హత సాధించాడు. అదేవిధంగా హెచ్ఐఎల్ స్కూల్ విద్యార్థి అయిన శ్రీకృష్ణ యోగాలో సీబీఎస్‌సీ తమిళనాడులో నిర్వహించిన పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారిని అభినందించి సత్కరించారు. విద్యార్థుల్ని, తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించి ముందుకు తీసుకెళ్తే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వారు రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. క్రీడలకు సంబంధించి కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రత్యేక శ్రద్ధలు కూడా తీసుకున్నామని అనేక ఇండోర్ స్టేడియంలు, పార్కులు, స్విమ్మింగ్ పూల్స్ వంటివి నిర్మించామని పేర్కొన్నారు. ఇవన్నీ ప్రజలు ఉపయోగించుకుని ఆరోగ్యంతో పాటు విద్యార్థులను ప్రోత్సహించి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ కార్పొరేటర్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలో భగత్ సింగ్ నగర్‌లో సీసీ రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ స్థానికులతో కలిసి గురువారం ప్రారంభించారు. ప్రగతే లక్ష్యం...సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అన్నారు..సుభాష్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే భగత్ సింగ్ నగర్‌లో రూ.48.80 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని చెప్పారు. కాలనీలలో సమస్యలు గుర్తించి, తగిన పరిష్కార చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పనులు చేపడుతున్నామని, కాలనీలలో రోడ్డు, డ్రయినేజీ, మంచి నీటి సమస్యలు లేకుండా చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, కమిటీ అధ్యక్షులు జహంగీర్, కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందజేయాలి



- **కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి**

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికి ఆరు గ్యారెంటీ పథకాలు అందచేయాలని వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం ఆమె దీన్ దయాళ్ నగర్ కమ్యూ నిటీ హాల్‌లో నిర్వ హించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..దరఖాస్తుదారులకు, అవసరమైన అప్లికేషన్ ఫామ్‌లు అందుబాటులో లేక పోవడంతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. అదే విధంగా రేషన్ కార్డుల అప్లికేషన్ల గురించి అనేక మంది అడుగుతున్నారని తెలియజేశారు. కౌంటర్ నెంబర్ 4 లో రేషన్ కార్డ్ అప్లికేషన్ ఫామ్ తీసుకొని, వారికి రేషన్ కార్డు వచ్చే విధంగా చూడాలని కార్పొరేటర్ కోరారు. ఎవరు వచ్చి దరఖాస్తు ఇచ్చినా కూడా కచ్చితంగా తీసుకోవాలని, తీసుకోకుండా ఎవరిని వెనక్కి పంపించవద్దని ఆమె, అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఓం ప్రకాష్, లక్ష్మి, స్థానికులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి పీజేఆర్



- **మైనంపల్లి హన్మంతరావు**

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

పేదల పెన్నిధి, నిరంతరం ప్రజల సంక్షే మం కోసం పరితపించిన గొప్ప నాయకుడు ఖైరతా బాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పి.జనార్ధన్ రెడ్డి అని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గురువారం పీజేఆర్ వర్ధంతి సందర్భంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురంలో గల ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ.. సీఎల్పీ మాజీ నేత పీజేఆర్ నిజమైన కాంగ్రెస్ వాది అన్నారు. ఆయన అడుగుజాడల్లో కాంగ్రెస్ కార్యకర్తలు నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, చంద్రశే ఖర్, ఎస్.కె అఫ్సర్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, కృష్ణ గౌడ్, చిట్టిబాబు, లక్ష్మికాంత్ రెడ్డి, సి ఎల్ యాదగిరి, సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

సమన్వయంతోనే గ్రామసభల కార్యక్రమం



- **కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్‌లో అభయ హస్తం పథకాన్ని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ గురువారం ప్రారంభించారు. డివిజన్ పరిధిలోని ఓల్డ్ బోయినపల్లి వార్డ్ కార్యాలయం, గంగపుత్ర సంఘం, మోడల్ మార్కెట్ హస్మత్ పెట్, అంజయ్య నగర్ కమ్యూనిటీ హాల్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ప్రజలను ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తు ఫారంలు లేవని తెలుసుకుని డీసీరికి ఫోన్ చేసి అవసరమైన దరఖాస్తులను అందుబాటులో ఉంచాలని, ప్రజలను ఇబ్బందులకు గురిచేయ వద్దని సూచించారు. కొన్నిచోట్ల దరఖాస్తులు దొరకట్లేదని మీసేవ కేంద్రాల వద్ద బారులు కొట్టారని, మీ సేవ కేంద్ర యజమాన్యం దరఖాస్తు లను రూ.100 నుండి 50 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని తెలుసుకొని మీసేవ యాజమాన్లకు డబ్బులు వసూలు చేయొద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ర జంగయ్య, మన్నె ఉదయ యాదవ్, బుర్రి యాదగిరి, పిట్ల రాజు, మట్టి శ్రీనివాస్ చారి, పోచయ్య, గణేష్, అశోక్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతీ రోగికి సేవలు అందించాలి



- **మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి**

నవతెలంగాన-సీటీబ్యూరో

ప్రతి రోగికి ఆరోగ్య సేవలు అందించాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి అన్నారు. నేరేడ్‌మెట్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, వినాయకనగర్‌లో కేంద్ర ఎన్ ఓఏఎస్ అసెస్‌మెంట్ టీం ముగింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డీఎంఅండ్ హెచ్‌ఓను అసెస్మెంట్ కోసం జిల్లాకు విచ్చేసిన అధికారులు డాక్టర్ భరణి కుమార్, డాక్టర్ యతేంద్ర కుమార్ శర్మలను సాదరంగా శాలువా పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ అసెస్మెంట్ లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ఆరోగ్య ప్రోగ్రామ్స్ సంబంధించి ఓపి, ఐపీ, స్టాక్, జెఎస్వై జెఎస్ఎస్కె, ఎఎన్సి, ఇమ్యునైజేషన్ రిజిస్టర్‌లను ఫార్మసీ స్టోర్ రూమ్, ల్యాబ్‌ను, యూపీఎహెచ్ పారిశుధ్యాన్ని కూడా తనిఖీ చేస్తారు. రెండు రోజులు సాగిన ఈ అసెస్మెంట్ కార్యక్రమంలో భాగంగా ప్రమాణాలు ప్రాథమికంగా ముందుగా నిర్వచించిన ప్రమాణాల ద్వారా మెరుగుదల కోసం స్వంత నాణ్యతను అంచనా వేయడానికి, వారి సౌకర్యాలను తీసుకురావడానికి ఉద్దేశించబడ్డాయి. నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ విస్తృతంగా సర్వీస్ ప్రొవిజన్, పేషెంట్ రైట్స్, ఇన్‌పుట్‌లు, సపోర్ట్ సర్వీసెస్, క్లినికల్ కేర్, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్, క్వాలిటీ మేనేజ్‌మెంట్, అవుట్‌కమ్‌ల క్రింద ఏర్పాటు చేయబడ్డాయి. ఈ ప్రమాణాలు ఐఎస్‌ఓయూఏ (ది ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ క్వాలిటీ ఇన్ హెల్త్ కేర్) గుర్తింపు పొందాయి. సమగ్రత, నిష్పాక్షికత, సాక్ష్యం, అభివృద్ధి కఠినత పరంగా ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటాయి అని తెలుపుతూ... ప్రతి ఒక్క సిబ్బంది కలసి కట్టుగా తమ తమ నిర్వాదిత కార్యకలాపాలను సమగ్రవంతగా నిర్వహిస్తే ప్రతి ఆరోగ్యకేంద్రం సొంత ఇంటిలాగా భావించి ప్రతి ఒక్క రోగికి ఆరోగ్య సేవలు అందించాలన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు అండ కాంగ్రెస్ జెండా



- **ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భారతదేశ ప్రజలకు సుదీర్ఘ సేవలందించి అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ జెండా ఉందని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ అన్నారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్ట బస్‌స్టాప్ చౌరస్తాలో మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకురాలు గూడ వరమ్మ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా డివిజన్లో వివిధ ప్రాంతాల్లో జండా ఎగరేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటంలో ప్రధాన పాత్ర కాంగ్రెస్ పోషించి అహింస మార్గంలో స్వాతంత్రం తెచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు చంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆరోగ్య రెడ్డి, యాదగిరి, ప్రశాంత్, యువజన విభాగం నాయకులు గూడ సాయి ప్రవీణ్ గౌడ్, మల్లారెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు జె.మంగ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ, దినోత్సవ వేడుకలు



- **పార్టీ జెండా ఆవిష్కరించిన బండి రమేష్**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ/కూకట్‌పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తది చేసేదే చెప్తది అని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మూసాపేట్ జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆంజనేయ నగర్ వద్ద యూత్ కాంగ్రెస్ నాయకుడు మోయిజ్ బృందం ఏర్పాటుచేసిన 139 కేజీల భారీ కేకును కట్ చేశారు. పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం బండి రమేష్‌కి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం ఇచ్చే రాయితీల కోసం దరఖాస్తులు చేసుకునే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యం శ్రీరంగం, నేతి శ్యాంసుందర్, శేరి సతీష్ రెడ్డి, కుప్పిశెట్టి దినేష్, రాఘవేంద్ర, తూము వేణు, సాధు ప్రతాపరెడ్డి, సయ్యద్ బాబు, పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంను గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నేతికారు రాం లాల్ ఆధ్వర్యంలో లాలపేట్ లేబర్ అడ్డ వద్ద కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. దేశానికి , రాష్ట్రానికి కాంగ్రెస్ సేవలు వివరించారు. అనంతరం వారు ప్రజాపాలన సెంటర్లను పరి శీలించారు. ప్రవీణ్ లాల్, శ్రీధర్ రెడ్డి, చిరంజీవి, హరినాధ్,రవి, పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఓయూ

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
29-12-2023 | శుక్రవారం | www.navatelangana.com



ఉస్మానియా యూనివర్సిటీ నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను గురువారం ఓయూ వీసీ ప్రొ. రవీందర్, ఓయు రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీ నారాయణలు విడుదల చేశారు. ఇటీవలే ప్రారంభించిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ వెలుగుల్లో కాంతులీనుతున్న ఆర్ట్స్ కళాశాల ముఖచిత్రంతో రూపొందించిన క్యాలెండర్ రూపొందించారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ , ప్రెస్ డైరెక్టర్ ప్రొ. రాములు, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఓయూ

పీజేఆర్ ఫౌండేషన్ ఫౌండర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-బంజారా హిల్స్



కీ॥శే॥ ఖైరతాబాద్ నియోజకవర్గం, మాజీ సి.ఎల్.పి.మంత్రి పి.జనార్ధన్‌రెడ్డి 16వ పురస్కరి ంచుకొని గురువారం ఐమాక్స్ థియేటర్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద గల పార్కింగ్ ప్రాంతంలో రెడ్ క్రాస్ సొసైటీ వారి ద్వారా బ్లడ్ డొనేషన్ క్యాంపుతో కలిసి పీజేఆర్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మెన్ ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ నియోకవగవర్గ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయరెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే) ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీజేఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి సంస్మరణ సభ నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్,జూబ్లీ హిల్స్ కాంగ్రెస్ నాయకులు చిన్న శ్రీశైలం నవీన్ యాదవ్ల తో పాటు మాజీ కార్పొరేటర్లు,పలు డివిజన్ల అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, పి జె ఆర్ గారి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని వారికి ఉన్న అనుబంధాన్ని,పేదలకు చేసిన సేవలను కొనియాడి ఘనంగా నివాళులర్పించారు.

మహంకాళి పోలీస్ స్టేషన్ ఎస్ఐ యశోద ఆసుపత్రిలో మృతి

నవతెలంగాణ-బేగంపేట్



రాష్ట్రపతి బందోబస్తు కోసంవెళ్తుండ గా యాక్సి డెంట్ గురైన మహంకాళి పోలీ స్ స్టేషన్ ఎస్ఐ నన్యా నాయక్ యశోద చికిత్స నిమిత్తం జాయిన్ చేశా రు. మృత్యువుతో పోరాడి గురు వారం ఉదయం తుది శ్వాస విడిచారు. లివారికి నలుగురు సంతానం ఒక అబ్బాయి ముగ్గురులి లిఅమ్మాయిలు అందరూ డాక్టర్లే హాస్పిటల్ లో అడ్మిట్ అయిన ప్పటి నుండి ఇప్పటివరకు అతని ప్రా ణాలు కాపాడడానికి శాయా శక్తుల మన పోలీస్ కమి షనర్ హైదరాబాద్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఎంతో కృషి చేశారు హైదరాబాద్ నగర పోలీసుల తరఫున హృద యపూర్వక ధన్యవాదలు తెలిపారు. నన్యా నాయక్ అం త్యక్రియల ఖర్చులకు కోఆపరేటివ్ నుండి 30000/ సీపీ వెల్ఫేర్ నుంచి.20000 రూపాయలువారి కుటుం బ సభ్యులకు అందజేయడం జరిగింది, మీ అందరి తర పున పార్థివ దేహానికి నివాళులు అర్పించి డిసిపి, ఏసిపి, మహంకాళి ఇన్స్పెక్టర్ పరశు రాం, ఎంతో అంకిత భవం తు డ్యూటీలో పని చేశారని తెలిపారు.అతని స్వస్థలమైన నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండల్ మన్ననూరు గ్రామానికి పోలీస్ అంబులెన్స్ లో తరలించారు.

ప్రజాపాలన దరఖాస్తుల అందజేత

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



జూబ్లీ హిల్స్ నియోజకవర్గం శాసన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ ప్రజాపాలన అభయ హస్తం పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో బాగంగా, రహమత్ నగర్ డివిజన్ దళిత్ సర్కిల్ దగర ఏర్పాటు చేసిన ప్రజా పాలనను సందర్శించారు. ఈ సందర్భంగా మాగంటి గోపీనాథ్ అధికారులతో మట్లాడుతూ, ప్రజలకి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలి అని కోరారు. అలాగే లబ్ధిదారులందరికి మాగంటి గోపీనాథ్ ఎవరు దళారులను నమ్మవద్దు, ఎవరకి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికి ఉచితంగానే ఇస్తున్నారు అని, ఎవరైనా మధ్యవర్తు లు డబ్బులు వసూలు చేస్తే నా దృష్టికి తీసుకు రావాలి అని, వారికి కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో జిహెచ్ఎం సి స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి శైలజ, జిహెచ్ఎం సి డిప్యూటీ కమిషనర్ శ్రీ ఇస్లావత్ సేవా నాయక్ ,డివిజన్ నాయకులు నజీర్, నర్సింహ రెడ్డి ,ఆనంద్, నర్సింగ్ , ఫయాజ్,బషీర్, రవి, చోటూ, ప్రసాద్,వాజీద్, గఫూర్, కృష్ణ, విజయ్, రఘు, తరుణ్, బల్వంత్ సింగ్, విజయ్ గౌడ్, రమేష్, నందు నాయక్,కుమార్, చిన్నా, వెంకటేష్ గౌడ్, వి.కుమార్, లింగం, ప్రేమ్, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

ఖైరతాబాద్‌లో దరఖాస్తుల సంఖ్య 32043



నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి న ప్రజా పాలన ఆరు గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం గురువారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో పరిధిలో సుమారు 248 సెంటర్లలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిం చడంతోపాటు అభయ హస్తం దరఖాస్తులు 28,612 రాగ సాధారణంగా వచ్చినవి 3431 మొత్తం దరఖాస్తుల సంఖ్య 32043 వచ్చినట్లు ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ దత్తాత్రేయ దొంత్రే ఐఏఎస్,తెలిపారు.నియోజక వర్గం లోనీ అన్ని డివిజన్ల కార్పొరేటర్లు స్థానిక ఎమ్మెల్యే దానం నాగేంద్ర తో కలిసి పర్యటించి ఆరు గ్యారెంటీల దరఖా స్తుల తీరు పరిశీలనను ప్రత్యక్షంగా వీక్షించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చొరవ చూపాలని దరఖాస్తు ఫార ంలు అయిపోయాయని కాలా వ్యాపాన చేస్తూ నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో జూబ్లీ హిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, జిహెచ్ ఎంసి కమిటీ మెంబర్ సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నే కవిత రెడ్డి, డీఎంసీలు ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అధికారులు సిబ్బంది పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అంతకుముందు వెస్ట్ జోన్ డిసిపి విజయ్ కుమార్

బంజారాహిల్స్ లోని మీసేవ కమిషనర్ కార్యాల యంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రజాపాలన కేంద్రాల వద్ద ప్రభుత్వం అందించే అప్లికేషన్ ఫారం పత్రాలు అప్పుడే అయిపోయాయంటూన్న అధికారులు,ఇదే అదు నుగా భావించిన జిరాక్స్ సెంటర్ల వారు,బారులు తీరుతు న్న ప్రజల నుంచి ఒక్కో అప్లికేషన్కు 20 రూపాయలు వసూలు చేయడం మానుకోవాలని సూచించారు. ప్రజా పాలన కేంద్రాలను అకస్మిక తనిఖీలు చేస్తున్న డీసీపీ విజయ్ కుమార్,షేవింగ్ చేసుకోకుండా విధులకు వచ్చిన కానిస్టేబుల్ పై డీసీపీ ఆగ్రహం వ్యక్తం చేయడం తో పాటు బందోబస్తు కోసం వచ్చిన కానిస్టేబుల్ ఫోన్ మాట్లాడుతున్న విషయాన్ని గమనించి మందలించారు.

ప్రజాపాలన అర్జీలను లబ్ధిదారులకు అందజేత



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ హ్యాట్రిక్ శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ ఆదేశాల మేరకు యూసఫ్ గూడ కార్పొరేటర్ జిహెచ్ ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, రాజ్ కుమార్ పటేల్ యూసఫ్ గూడ డివిజన్ లోని వెంకటగిరి స్రవంతి నగర్ కమ్యూనిటీ హాల్, కమలాపురి కాలనీ కమ్యూనిటీ హాల్, శ్రీకృష్ణ నగర్ కమ్యూనిటీ హాల్, యూసఫ్ గూడ బస్తీ దవఖాన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభయ హస్తం ప్రజాపాలన దరఖాస్తు ప్రారంభోత్సవ కార్యక్ర మంలో పాల్గొని ,అభయ హస్తం పథకములోని 6 గ్యార ంటీల్లోని మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం, గృహజ్యోతి పథకం, చేయూత పథకం, పథకలకు సం బంధించినదరఖాస్తు పత్రాలను స్థానిక ప్రజలకు అంద జేసి అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవా ల్సింది గా డివిజన్ ప్రజలకు వివరించడంతో పాటు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు సంబంధిత అధికారులకు తెలియ జేయడం జరిగిం ది. లబ్ధిదారుల ందరూ దళారులను నమ్మవద్దు ఎవరికి డబ్బులు ఇవ్వా ల్సిన అవసరం లేదని సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకాలను ఎమ్మెల్యే గోపీనాథ్ అధ్వర్యంలో అంద రికి ఉచితంగానే అర్హులకు ఇవ్వను న్నారని ,ఎవరైనా మధ్య వర్తులు డబ్బు లు వసూలు చేస్తే ఎమ్మెల్యే దృష్టికి లేదా తన దృష్టికి తీసుకురా వాల ని వారిపై కఠిన చర్య లు ఉంటాయని తెలియజే శారు.ఈ కార్యక్రమంలో డివి జన్ అధ్యక్షుడు సం తోష్ ముదిరాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఐలపాక నర్సింగ్‌బిదాస్, జిహెచ్ఎంసిటి అధికారులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించమంటే బెదిరింపులు

సీపీఐ(ఎం) కార్యదర్శి శ్రీనివాస్

నవ తెలంగాణ - బంజారా హిల్స్...



తమ కంపెనీ ద్వారా ముడి సరుకు సప్లై చేయించుకుని ఆ తరువాత ఇవ్వాల్సిన బకాయిలను చెల్లించమంటే బెదిరింపులకు గురి చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేసిన ఘటన ఆలస్యంగా ఒకటి వెలుగులోకి వచ్చిందనీ సీపీఐ(ఎం) కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.ఈ మేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి పి ఎం హైదరాబాద్ కార్యదర్శి శ్రీనివాస్ తో కలిసి బాధితులు మాట్లాడారు. ఆమోద గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ లో ఆమోద గ్రూప్ ఐరన్, స్టీల్, (జగ్గయ్య పేట) బెనిట్ కంపెనీ (కడప) లకు తమ కంపెనీల ద్వారా బొగ్గు సరఫరా చేశామని, ఐతే సదరు కంపెనీ ద్వారా నెల్లూరు కి చెందిన రమేష్ ఎంటర్ప్రైజెస్ అనే సంస్థ కు 4.9కోట్లు ,ఆమోద సంస్థ నుంచి కృష్ణపట్నం కు ట్రాన్స్పోర్ట్ చేసిన సాహితి ట్రాన్స్పోర్ట్ కు 1.9 కోట్లు బకాయిలు, అరిపుల్ల ట్రాన్స్పోర్ట్ కు 61 లక్షల బకాయిలు చెల్లించాల్సి ఉందని, ఐతే గత నాలుగు సంవత్సరాలుగా డబ్బులు ఇవ్వకుండా ఆమోద సంస్థ యాజమాన్యం బెదిరింపులకు గురి చేస్తున్నదని ఆయా సంస్థల ప్రతినిధులు రమేష్,మల్లికార్జున రెడ్డి, షఫీక్ ఖాన్ లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా తమకు రావలసిన బకాయిలు రాకపోవడంతో అత్యంత దీన పరిస్థితులను తమ కుటుంబాలు ఎదుర్కొంటున్నామని, కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు.ఆమోద గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండి కొండలరావు, డైరెక్టర్ సతీష్ వైఎస్ షర్మిలకు అత్యంత సన్నిహితులని,సతీష్ పై అనేక అవినీతి ఆరోపణలు ఇప్పటికే ఉన్నాయని,ఆమె అండతో ఆమోద సంస్థ యాజమాన్యం తమకు రావల సిన బాకీలు ఇవ్వకుండా ఎగ్గొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారంటూ బాధితులు ఆరోపిం చారు.గతంలో తాము బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామని,ఐతే బాకీలు ఇవ్వవలసిన విషయాన్ని, మీడియాలో చెప్తే ప్రాణాలు తీస్తామని ఆమోద సంస్థ యాజమాన్యం బెదిరింపులకు గురి చేస్తున్నరని అన్నారు. కొండల రావు, సతీష్ లతో తమకు ప్రాణభయం ఉందని రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజా పాలన సెంటర్లను తనిఖీ



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి నవీన్ యాదవ్, స్థానిక నాయకులతో కలిసి జూబ్లీహిల్స్‌లోని ప్రజా పాలన సెంటర్లను తనిఖీ చేసి, అదేవిధంగా తన చేతుల మీదుగా ప్రజాపాలన దరఖాస్తులను ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భానుచందర్ యాదవ్, సంపత్, గొంటి సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ పీజేఆర్ తనయుడు విష్ణు వర్ధన్‌రెడ్డి, బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఖైరతాబాద్ లోని పి జనార్ధన్ రెడ్డి (పి జె ఆర్) విగ్రహం కి పూల మాలలు వేసి గణ నివాళులు అర్పించారు.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

6 గ్యారెంటీల అమలుతో రాష్ట్ర అభివృద్ధి..

ఆదం సంతోష్ కుమార్

నవ తెలంగాణ-ఓయూ

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలు తెలంగాణ రాష్ట్రంలో అమలు కావడంతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమని సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ అన్నారు. గురువారం ఆయన సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని పలు సెంటర్లలో పర్యవేక్షించారు. ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ సికిం ద్రాబాద్ నియోజకవర్గంలో ఐదు డివిజన్‌లో డివిజన్‌కు నాలుగు సెంటర్లు చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందని, సెంటర్ల దగ్గరికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి సెంటర్ కు వెళ్లి అధికారులతో మాట్లాడడం జరిగిందని పేర్కొన్నారు. అయిన వెంట పలువురు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- ఓయూ

ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని గురువారం ఎన్నుకు న్నారు. అధ్యక్షుడు శ్రీధర్, (పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్) కార్యదర్శి శ్రీకాం త్ (పొలిటికల్ సైన్స్ డిపార్టుమెంట్)లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఓయూ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రవి నాయక్ ఆర్ట్స్ కాలేజీ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని 24 సభ్యులతో ప్రకటించారు. యూనివర్సిటీలో వచ్చే నూతన విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ నినాదం, భావాజాలం, చరిత్ర, అమరవీరుల త్యా గాలు తెలుసుకోవాలని చెప్పారు. దేశంలో విద్య, ప్రైవేటీకరణకు, కేంద్రీకరణకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా యూనివర్సిటీలోని విద్యార్థుల సమస్యలు గుర్తించి పరిష్కారం మార్గం పైన సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ ఓయూ అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ దేశ పాలకులు నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్య రంగాన్ని కాషాయీకరణ చేయాలని మనువాదులు కుట్రపన్నారు దీనిని విద్యార్థులు తిప్పుకొట్టాలన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో వివక్ష చూపరాదని పాలకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఓయూ ఉపాధ్యక్షులు సాయికిరణ్, కృష్ణ, సందీప్ యశ్వంత్ పాల్గొన్నారు.

ప్రజాపాలనలో అర్హులందరికీ లబ్ధి

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గంలోని తార్నాక డివిజన్ వార్డ్ కార్యాలయం, మణికేశ్వర్ నగర్, నాగార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ నగర డీప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అందజేస్తున్న ఆరు గ్యారెంటీల పథకాలకు దరఖాస్తు స్వీకరణ జరుగుతుందన్నారు. ప్రతి దరఖాస్తుకు రేషన్ కార్డు ముఖ్యం కాబట్టి రేషన్ కార్డుల జారీ పై ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డిప్యూటీ కమిషనర్ సుదాంష్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ హేమలత, ఇన్చార్జులు పద్మలత,రజిత, అధికారులు పాల్గొన్నారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు అభినందనలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



తెలంగాణ మాల పొలిటికల్ జేఏసీ, ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ (అంసా), మాల యువసేన, ఓయూ జేఏసీ నాయకులు బుధవారం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాల పొలిటికల్ జేఏసీ చైర్మన్, ఓయూ జేఏసీ అధ్యక్షుడు, అంసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ మంచాల లింగస్వామి మాట్లాడుతూ రాజకీయంగా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నిబ్బరంగా నిలబడి ఎన్నికల సమరంలో జయకేతనం ఎగురవేసిన గడ్డం ప్రసాద్ కుమార్‌కు అభినందనలు తెలియజేశారు. పేదరికంలో పుట్టి, పేదరికంలో పెరిగి అంటరాని గుడిసెల నుంచి అసెంబ్లీ స్పీకర్ స్థాయికి ఎదిగిన ఆయన ప్రయాణం స్ఫూర్తిదాయకం అని అన్నారు. నిర్మలమైన మనస్తత్వాన్ని, నిజాయితీ వ్యక్తిత్వాన్ని, నిబద్ధతలను గుర్తించి కాంగ్రెస్ ఆయన్ను అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నుకోవడం హర్షణీయం, అభినందనీయం అన్నారు. స్పీకర్‌గా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంసా రాష్ట్ర నాయకులు మధ్నూరే రాహుల్, మాల యువసేన రాష్ట్ర కో ఆర్డినేటర్లు ఆదర్శ్ మౌర్య, సాయి రాజ్, కె. గంగాధర్, కమల్ తదితరులు పాల్గన్నారు.

అర్హులందరికీ లబ్ధి చేకూరుతుంది



మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాపాలనను ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ - బంజారాహిల్స్

ప్రజా పాలన కార్యక్రమంలో ఎలాంటి పైరవీలు లేకుండా అర్హత ఉన్న ప్రతీ ఒక్క అర్హుడికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ వార్డు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి అనుమానాలు, సం దేహాలు ఉన్నా అధికారులను అడగాలని సూచించారు. ఎలాంటి ఆధారాలు లేకున్నా దరఖాస్తులు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఎలాంటి పైర వీలకు తావు లేదన్నారు.హైదరాబాద్‌లో 150 వార్డుల కుగాను వార్డుకు నాలుగు లకేషన్లలో మొత్తం 600 కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నట్టు వివరిం చారు. ప్రజాపాలనలో హైదరాబాద్ నగరం ఆదర్శంగా ఉండేలా కార్యక్రమం నిర్వహించాలని కోరారు. ప్రజా స్వామ్యంలో అధికారం మారడం సహజం అని ప్రజాపాలన కార్యక్రమంలో అందరూ భాగస్వాములై సహకరించాలని కోరారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల అమలును 100 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. అభయ హస్తం దరఖాస్తులో రేషన్ కార్డు లేదన్నారు. గత ప్రభుత్వ కాలంలో గఅహలక్ష్మి పథకం కింద 3000 మందికి రూ. మూడు లక్షలు చొప్పున మంజూరైనాయని ఎన్నికల కోడ్ కారణంగా లబ్ధిదారులకు చెక్కులను అందించలేకపోయి నట్టు తెలిపారు. ఈ పథకం కింద ప్రభుత్వం రెండు లక్షలు అదనంగా మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. అనంతరం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వానికి జీహెచ్ఎంసీ నుంచి అన్ని విషయాలలో పూర్తి సహకారం ఉంటుందని, ప్రజా పాలన మంచి కార్యక్రమం అయినందున పార్టీలకు అతీతంగా ప్రజలకు న్యాయం జరగాలని అన్నారు. అనుమానాలను నివఅత్తి చేస్తూ ప్రజల్లోకి వెళ్లాలని అనుకుంటున్నట్టు చెప్పారు. ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ దరఖాస్తుకు రేషన్ కార్డు ముఖ్యం కాబట్టి రేషన్ కార్డుల జారీపై త్వరగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. మంత్రి వెంట జోనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రే, కాలుష్య నివారణ నియంత్రణ బోర్డు మెంబర్ సెక్రెటరీ కఅష్ణ ఆదిత్య, డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, ఎస్ఈ రత్నాకర్, ఈఈ విజయ సాయి రెడ్డి, ఏఎం అండ్ హెచ్ఓ తదితరులు పాల్గన్నారు.

డా.జి.భానుప్రకాష్ రెడ్డికి వేపచేదు స్మారక అవార్డు పదానం

న్యాచురల్ ప్రొడక్ట్స్ ద్వారా షుగర్ నివారణకు చేస్తున్న పరిశోధన ప్రసంగం

నవతెలంగాణ-ఓయు



ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్సు కళాశాల జీవ రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం విభా గం సెమినార్ హాల్‌లో ఐసీఎంఆర్ - ఎన్ఐఎన్ శాస్త్రవేత్త డా.జి.భానుప్రకాష్ రెడ్డి కి 2023 సంవత్సరం గాను " వేపచేదు గోపాలకిషనరావు స్మారక అవార్డ్" ను అతిధుల చేతుల మీదుగా ప్రధానం చేశారు. విభాగం హెడ్ ఆచా ర్య మంజుల భానూరి అధ్యక్షతన జరిగిన ఈ అవార్డు ప్రదానోత్సవంలో ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జీవ రసాయన శాస్త్ర విభాగం, ఓయూ ఈ అవార్డు ప్రదా నం చేస్తుందని దానిలో భాగంగానే నేడు ఈ అవార్డు ప్రదానోత్సవం చేసినట్లు ఆచార్య మంజుల భానూరి చెప్పారు. జీవ రసాయన శాస్త్ర పరిశోధనలో సేవలు అందించిన డా.భానుప్రకాష్ రెడ్డి ఎన్ఐఎన్ లో సైయింటిస్టుగా, బయోకెమిస్ట్రీ డివిజన్ హెడ్‌గా వున్నారు. ఈ అవార్డు గ్రహీత డాక్టర్ భానుప్రకాశ్ రెడ్డి మాట్లా డుతూ నా కళాశాల విభాగం నుండి ఆ అవార్డు పొం దటం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. గతంలో పలు ప్రతిష్టాత్మక అవార్డులు పొందారు. తెలంగాణ సైన్స్ అకా డమీ లో రాష్ట్రంలో సైన్స్ పురోగతికి విశేష కృషి చేస్తు న్నారు. అవార్డు గ్రహీత డా.జి.భానుప్రకాష్ రెడ్డి "వేప చేదు గోపాల్ కిషన్ రావు మెమోరియల్ ఎండోన్మెంట్" లెచ్చర్‌లో మాట్లాడుతూ మొదట తన జీవిత ప్రస్థానాన్ని గురించి వివరించారు. న్యాచురల్ ప్రొడక్ట్ అయిన దాల్చిన చెక్క, ఉసిరికాయ ఉపయోగించి వివిధ జాతీయ అంతర్జాతీయ స్థాయిలాలో పలువురుతో కలిసి షుగర్ (మధుమేహం), నివారణకు చేస్తున్న పరిశోధనలు వివరి ంచారు. దేశంలో మధుమేహం ప్రభావాన్ని వివరించారు. తాను ఓయూలో ఇదే విభాగం నుండి పూర్వ విద్యార్థిగా ఈ స్థాయికి వచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రొ.డి.కరుణ సాగర్, సైన్సు కళశాల ప్రిన్సిపాల్ ప్రొ.వి.వీరయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.జయశ్రీ, హెడ్ ప్రొ.మంజుల భానూరి, ప్రొ.కరుణ రూపుల డా.రాజు పాడ్య, డా. రాయ్ డా.కరుణాకర్, డా.నాగేంద్ర, డా.పాల్ మార్ఫ్స్,విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రొఫెసర్స్ ప్రొ.వెంకట రమణదేవి, ప్రొ.రాం భవ్, ప్రొ.దేష్పాండే ,ప్రొ.అదిత్య, ప్రొ.ప్రతాప్ రుద్ర,లను ఘనంగా సన్మానించారు. నలుగురు మెరిట్ విద్యార్థులకు మెడల్స్ ప్రదానం చేశారు.

నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
శుక్రవారం | డిసెంబర్ 29, 2023 | www.navatelangana.com



దమ్మాయిగూడాలో ప్రజల నుంచి ప్రజాపాలన దరఖాస్తు లను స్వీకరిస్తున్న కౌన్సిలర్ వరగంటి వెంకటేష్
నవతెలంగాణ-కీసర

చర్లపల్లి పాస్టర్ ఫెలోషిప్ వారితో కార్పొరేటర్ సమావేశం



నవతెలంగాణ-కాప్రా

క్రిస్మస్ పండుగకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే క్రిస్మస్ కానుకల పంపిణీ, వారి సమస్యల గురించి చర్లపల్లి ఫాస్టర్స్ ఫెలోషిప్ వారు, పాస్టర్లు, క్రైస్తవులు, క్రైస్తవ మత పెద్దలతో రెడ్డి కాలనీ ఆఫీస్‌లో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

పీజేఆర్‌కు కేటీఆర్ నివాళ్లు



నవతెలంగాణ-బంజారాహిల్స్

మాజీ సీఎల్పీ నేత, దివంగత పీ జనార్దన్ రెడ్డి(పీజేఆర్) 16వ వర్ధంతి సందర్భంగా ఖైరతాబాద్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎమ్మెల్యే విష్ణు వర్ధన్ రెడ్డి, మేయర్ గద్వాల విజయలక్ష్మి కలిసి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీజేఆర్ సేవలను కేటీఆర్ గుర్తు చేసుకున్నారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం పోరాడిన వ్యక్తి పి.జనార్ధన్ రెడ్డి అన్నారు. జనార్ధన్ రెడ్డిని ప్రజలు అభిమానంతో పిజేఆర్ గా పిలచుకుం టున్నారని, కార్మిక నాయకుడుగా మంచి గుర్తింపు పొందారని, దానికి తోడు తన రాజ కీయ జీవితం ఆదర్శంగా నిలిచారని చెప్పారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో మంత్రిగా సీఎల్పి లీడర్ గా ప్రజల కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం అసెంబ్లీలో మాట్లాడి తెలంగాణ ప్రజల్లో బాగా ఆదరణ పొందిన వ్యక్తిగా నిలిచిపోతారని పీజేఆర్ సేవలను మేయర్ కొనియాడారు.

రైతులు దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగించుకోవాలి

- కీసర సహకార సొసైటీ చైర్మెన్ రామిడి ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-కీసర



రైతులు దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కీసర సహకార సొసైటీ చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి అన్నారు. కీసర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మండల రైతులకు దీర్ఘకాలిక అప్పులు గొర్రెలు పెంపకం , డైరీ కి 8 మంది రైతులకు రూ. 45 లక్షల చెక్‌ను అందజేశారు. కార్యక్రమంలో వైస్ చెర్మెన్ పన్నాల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎర్ర చందనం దుంగలు పట్టివేత

నవతెలంగాణ- మేడ్చల్

అక్రమంగా రవాణా చేస్తున్న రూ.50లక్షల విలువ చేసే ఎర్ర చందనం దుంగలను ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్న సంఘటన గురువారం మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు నుంచి మహారాష్ట్రలోని నాగపూర్ కు అక్రమంగా యూపీ 24 ఏటి 4535 అనే నంబర్ గల డీసీఎం వాహనంలో కొబ్బరి బొండాల కింద ఎర్ర చందనం దుంగలను దాచి తరలిస్తున్నారు. మార్గమధ్యలో మేడ్చల్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద బుధవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో విశ్వసనీయ సమాచారంతో ఎస్ఓటి పోలీసులు తనిఖీలు చేసి రూ.50 లక్షల విలువ చేసే ఎర్ర చందనం దుంగలను పట్టుకొని మేడ్చల్ జిల్లా అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. కాగా యూపీకి చెందిన డీసీఎం వాహనాన్ని స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న ట్లు పోలీసులు తెలియజేశారు.కాగా అటవీ శాఖ అధికారులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.



ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించిన సీడీఎంఏ డైరెక్టర్ హరిచందన

నవతెలంగాణ-బోడుప్పల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ హరిచందన గురువారం బోడుప్పల్‌లోని పలు డివిజన్లలో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలో దరఖాస్తుల పంపిణీ తీరును ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా హరిచందన మాట్లాడుతూ.. ప్రభుత్వం పేద, బడుగువర్గాల సంక్షేమానికి ప్రవేశ పెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 28 తేదీ నుంచి జనవరి 6 తేదీవరకు 8 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆమె 7,12,25 డివిజన్లలోని అంబేద్కర్ నగర్, ఇందిరా నగర్ కమ్యూనిటీ హాల్, లక్ష్మి నగర్ కమ్యూనిటీ హాల్ యందు గల సెంటర్ లను పరిశీలించారు. . కార్యక్రమంలో భాగంగా స్థానిక అధికారులు కౌంటర్ల ఏర్పాట్లను, దరఖాస్తు స్వీకరణ విధానమును, ఏర్పాట్లను పరిశీలించి సూచనలు చేశారు. ప్రజలకు అవసరమైన ఏర్పాట్లను చూసి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జాన్ శాంసన్, మేయర్ సామల బుచ్చి రెడ్డి, కమిషనర్ వేణుగోపాల్రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



నీరజ సాహిత్యం సుకుమార భావాల అల్లిక

- ప్రముఖ కవి డాక్టర్ సుద్దాల అశోక్ తేజ

నవతెలంగాణ-కల్చరల్

నీరజ కవిత్వం సుకుమార భావాల అల్లిక అని ప్రముఖ కవి డాక్టర్ సుద్దాల అశోక్ తేజ అన్నారు. రవీంద్ర భారతి సమావేశ మందిరంలో వంశీ ఆర్ట్స్ థియేటర్స్ నిర్వహణలో నీరజ హరి ప్రభల రచించిన ఊహల అల్లికలు కవితా సంపుటిని సుద్దాల అశోక్ తేజ ఆవిష్కరించి మాట్లాడారు. కవిత్వ అంటే తన హృదయానికి తాకిన సంఘటన లేక దృశ్యంను అంతే స్థాయిలో ఇతరులు హృదయాలకు హత్తుకునేలా చెప్పటమేనని అభివర్ణించారు. నీరజ కవిత్వం లో అభివ్యక్తి మనసులు తాకుతుందని వివరించారు. అధ్యక్షత వహించిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం మాట్లాడుతూ గ్రంథ ప్రచురణ చేయటం ఒక ఎత్తు ఐతే మార్కెట్ చేసుకోవటం ఇంకో ఎత్తు అన్నారు.నీరజ తన కథలలో కవిత్వంలో జటిల మార్గం కాక అందమైన భావాలను అనవసర వర్ణనలు లేకుండా వ్యక్తీకరించారని అభినందించారు. ప్రముఖ వైనిక గురువులు అయ్యగారి శ్యామ సుందర్, జయలక్ష్మిలతో కలసి నీరజ రచించిన నీరజ కదా కదంబం కథల సంపుటినీ ఆవిష్కరించారు.వేదిక పై జ్యోతి వల్లభోజుల,డాక్టర్ కే.వీ. కృష్ణకుమారిలు నీరజను అభినందించారు. వంశీ రామ రాజు సభకు స్వా గతం పలుకగా శైలజ సుంకరపల్లి కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు తొలుత మాధురీ కృష్ణ(అమెరికా) పాడిన అన్నమయ్య కీర్తనలు శ్రోతలను పరవసుల చేశాయి



కీసరలో ప్రజల నుంచి ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తున్న కీసర ఎంపీడీఓ గ్యామ
నవతెలంగాణ-కీసర

IN THE HON'BLE COURT OF HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-XV ADDL. METROPOLITAN MAGISTRATE: MEDCHAL MALKAJGIRI DIST: AT: KUKATPALLY
O.S.NO. 624 OF 2023

BETWEEN:
Smt.Koray Sujatha Charles and others ...Plaintiffs
And
The Tahsildar Balanagar. ... .Defendants

To,
All Concerned

Please take notice that the Plaintiffs filed the above said suit in O.S.No. 624 of 2023 before the Hon'ble IV Addl Junior Civil Judge - cum- XV Addl Metropolitan Magistrate, Medchal-Malkajgiri Dist, at Kukatpally, for declaration to declare the Plaintiffs are the Legal Heirs of Late Koray Charles Sukumar who died on **19-07-2019**. The Hon'ble Court was pleased to direct the Plaintiffs to issue public notice by way of publication and the Case is posted to **25-01-2024 at 10:30 A.M,** for your appearance in person or through your advocate. If any person or any other individual (s) have any claim or objection if whatsoever in nature for the above said suit may appear before the court on the said date and raise objection if any. Otherwise court will record no objection received from any of the parties and pass an appropriate orders. Any claim(s) or objections raised or received there after shall be deemed to have been waived or ignored and such claim(s) are not binding on the Plaintiffs.

//By Order of the Hon'ble Court//
K.SHANKAR & K.NARASIMHA MURTHY, Advocates
Res: H.No.SCB-07-25-004, Opp Ved Vihar, Agra Sweet House Lane, Subash Nagar Road, Trimulgherry, SECUNDERABAD-15, T.S. Mob: 9391345588 & 9666524402

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE, KAIKALURU
O.S. 13/2022

Between:
Kunapureddy Sai Chand & others ......Plaintiffs
And
Kunapureddy Narasimharao & others .....Defendants

To,
Chellivilla Vara Lakshmi (Mobile: - 953316109/9133316106) W/o Nagesh, Hindu, a/a 32 years, R/o.D.No.7-1-632/128, Sanjeeva reddy Nagar. Hyderabad- Ranga reddy District. ......2nd Defendant

Please take notice that the above matter has been posted to **02-02-2024** for your appear before the above court either personally or through advocate, to canvass your objections in the above referred to suit. Otherwise the matter will be decided in your absence.

(As per court orders)
SANNALA BRAHMAJI ADVOCATE
Bantumilli. Krishna District. Ph:9441336688

IN THE COURT OF THE HON'BLE Ist ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-I ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, SANGA REDDY DISTRICT AT : SANGA REDDY
O.S.NO. 131 OF 2023

Between:
Banchode Srikanth .....Plaintiff
AND
Smt.Kasturi bai Kole & others .....Defendants 1 to 8

To,
1.Sri Y.Murali Mohan Reddy, S/o.Y.Krishna Reddy, age : 50 years, Occ : Business, R/o.H.No. 104, NRI Colony, Bachupally, Hyderabad-500 090. T.S.
2.Sri.M.N.B.Raju, S/o Shiva Rama Raju,Age 55 years, Occ : Business R/o.H.No.L-33, Srila Park, Miyapur Hyderabad-500 049. T.S. .....Defendant No.3 & 4,

Please take Notice that the above O.S.No.131 of 2023 in I.A.No.83 of 2023 in O.S.No.131 of 2023 filed by the plaintiff against you for Declaration of Sale Deeds null and void and Perpetual Injunction against both of you and was pending before the Hon'ble Ist Additional Junior Civil Judge-cum-Ist Additional Judicial Magsitrate of First Class, Sanga Reddy Dist at Sanga Reddy. The above Case is posted to **08-01-2024** and you are hereby called upon to appear in the court on that day **at 10:30.A.M** either in person or through an Advocate. If you failed to attend the Court on that day the O.S.No.131 of 2023 in I.A. No. 83 of 2023 in O.S.No.131 of 2023 will be disposes as Ex-Party against you.

// BY ORDER OF THE HON'BLE COURT//
M.Krishna Murthy Advocate
M/s.INGENIOUS LAW GROUP
Flat No.101, First Floor, Shakthi Sai Complex, Chapel Road, Abids, Hyderabad.500001 - 8978997439.

శ్రీయుత గౌరవనీయులైన జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆమనగల్, రంగారెడ్డి జిల్లా
STC.NI.No.30/2022

Between:-
Jarpula Shankar .... Complainant
And
Bongoni Suman Goud ..... Accused

Accused/respondent కి కోర్టు సమన్లు STC.Ni.No. 30/2022లో నిందితులుగా ఉన్న, B. సుమన్‌గౌడు s/o B.మోహన్ గౌడు వయస్సు 29 సంవత్సరములు, వృత్తి:వ్యాపారం ,నివాసం: SD-84. Srirampur colony, Mancherial Town and also R/o at H.No.1-1-336/62,Vivek nagar,Chikkadpally, Near peoples Park, Chikkadpally, Hyderabad 50002.T.S. మీపై Complainant /Petitioner గా ఉన్న Jarpula Shanker S/o J.Balu, age about 44 years, Occ: business R/o 1-127/1, Nagireddiguda,Nymathapur Village, kadthal Mandal Ranga reddy district, T.S. గారు JFCM/ JCJ ఆమనగలు కోర్టులో Cheque bounce case U/S 138 and 142 Ni act క్రింద మీపై ఈ case వేసినారు కానీ మీరు కోర్టుకు సమన్లు/ నోటసులు ఉద్దేశపూర్వకంగా తీసుకోకుండా తప్పించు కొనుచున్నారు. ఈ ప్రకటన కోర్టు నుండి పబ్లికేషన్ కొరకు అనుమతి పొంది ఇట్టి నోటీసు పేపర్ ద్వారా పై కేసు తేదీ 23.1. 2024 రోజు మీరు కోర్టుకు హాజరు కాగలరు .ఆ రోజు మీరు కానీ మీ వకీల్ ద్వారా కానీ కోర్టుకు హాజరు కాగలరు. మీరు కోర్టుకు హాజరు కానియెడల ఏకపక్షంగా తీర్మానించబడును దీనికి వారు బాధ్యులు కారు

//కోర్టు వారి ఆదేశాల మేరకు//

ఇట్లు
MOHD. JAMEEL AHMED
Advocate
Kalwakuthy, Nagarkurnool Dist.
Cell.No.9440873749

IN THE COURT OF HON'BLE AJCJ- cum VII AMM RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR.
O.S.NO.960 OF 2023

BETWEEN:
Thatipalli Rajender and another. .....PLAINTIFFS.
AND
The Tahasildar Abdullapurmet Mandal, And another. .....DEFENDANTS.

To,
All Concerned (Defendant No.2)

Where as the Plaintiffs have instituted a suit against you for to declare them as Legal heir of deceased **T.Sulochna W/o. T. Jagannatham,** who died on Dt: **22-05-2021.** you are hereby summoned to appear in this court in Persons or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such question on the Dt. **24-01-2024, at 10:30 O'clocks.** In the forenoon to answer the claim, and further you are hereby directed to file with in **30 days** of service of this Summons a written statement of your defense and to produce on the said day all documents in your possession or power upon which your defense.

TAKE notice that in default of your appearance and to file your written statement with in **30 days** the suit will be heard and determined in your absence.

SUIT SCHEDULE PROPERTY

All that the Open Plot No.431 in Survey No.814, admeasuring 240 Sq.yds, situated at Koheda Village, Hayathnagar Mandal, Ranga Reddy District, bounded as follows:
North: Plot No.430
South: Plot No.432
East: Plot No.438
West : 33' Wide Road

(By Order the Hon'ble Court).
JOSHI MOHAN SHARMA ADVOCATE.
COUNSEL FOR THE PLAINTIFFS

IN THE COURT OF THE HON'BLE 1ST JUNIOR CIVIL JUDGE - CUM- XIV ADDL METROPOLITAN MAGISTRATE AT HAYATHNAGAR
O.S.NO. 933 OF 2023

BETWEEN:
1. RADHA SAVANT, wife of LATE GYANESHWAR RAO SAVANT @ GAYNESHWAR RAO SAVANT, aged about : 54 years, Occ: Household, R/o. H.No. 4-13-58, Plot No.248, Huda Sai colony, Vanasthalipuram, Hayathnagar, KV Rangareddy, Telangana State - 500 070.
2. VIGNESHWAR SAVANT Son of LATE GYANESHWAR RAO SAVANT @ GAYNESHWAR RAO SAVANT, aged about 35 years, occ: Private Service, R/o. H.No. 4-13-58, Plat No. 248, Huda Sai Colony, Vanasthalipuram, Hayathnagar, Kv Rangareddy, Telangana - 500 070.
3. PREETHI SAVANT Daughter of Late GYANESHWAR SAVANT @ GAYNESHWAR RAO SAVANT, W/o. Aged about : 33 years, Occ: Private Service, R/o. Plot No.456, Road 1c, Reddy's Avenue, Nizampet, Medchal - Malkajgiri, Telangana - 500 090.
4. VISHNU SAVANT S/o. LATE GYANESHWAR RAO SAVANT @ GAYNESHWAR SAVANT, aged about 31 years, Occ: Private Serivce, R/o. H.No. 4-13-58, Plot No.248, Huda Sai colony, Vanasthalipuram, Hayathnagar, Kv Rangareddy, Telangana State - 500 070. .....Plaintiffs
AND
1. The Tahsildhar/ Mandal Revenue Officer, O/o Hayathnagar Mandal, Hayathnagar, Kv Rangareddy District, Telangana - 501505.
2. All CONCERNED
To
All Concerned .....Defendants (D2)

This is to inform to General Public that the Plaintiffs Instituted the above said suit seeking to declare them as their status as wife, children and of deceased Late LATE GYANESHWAR RAO SAVANT @ GAYNESHWAR SAVANT. If any person/s having any adverse claim may appear in person or through counsel before above said Hon'ble court on 22/01/2023 at 10.30 a.m. failing which the matter shall be heard and decided on merits as per law.

//BY THE ORDER OF THE COURT//
M/s. **ENNU RAVINDER, J. RANGA RAO,**
Advocates,
Off & Res : Plot No.221, Satyanagar colony, Kothapet, Hyderabad - 500 035.
Cell : 9908120358

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM IX ADDL. MM COURT:: RAJENDRA NAGAR:: RANGA REDDY DISTRICT
O.S.NO.377 OF 2023

BETWEEN:-
Chima Shiva Sanjivaram S/o C.Venkatesh, aged about 23 years, Occupation: Student, R/o.H. No.6-9-111, Shivarampally, Ranga Reddy District T.S 500 052 .....Plaintiff
And
1.The Manager. T.S.S.P.D.C.L,.Rajender Nagar Division, Hyderabad TS
2.The Tahsildar, Rajendra Nagar Mandal, Ranga Reddy District
3.To whome so ever may concern
To,
To Whome So Ever May Concern

SUMMONS

It is hereby take summons that the above Plaintiffs filed Suit for seeking relief of declaration to declare the Plaintiffs are legal heirs of deceased C.Venkatesh and Chima Barathamma and also to Declare the Plaintiff as absolute owner of Suit Schedule Property.

And said case is posted on **10-01-2024 at 10:30 AM** in the above mentioned court. If anybody have objection they may approach to the Hon'ble court in the above mentioned date, otherwise the matter will be decided accordingly.

SCHEDULE OF PROPERTY

That the House Property bearing Municipal No.6-9-111, admeasuring 100.Sq. yards or 83.6 Square Meters, situated at Shivarampally Village, Rahendranagar Munici pality, Ranga Reddy District and bounded by:
NORTH : Neighbours Land
SOUTH : Road
EAST :H.No.6-9-110
WEST : H.No.6-9-112

(BY ORDER OF THE COURT)
P.NAVEEN KUMAR ADVOCATE
(O) 3-1-425/1, NimboliAdda, Kachiguda, Hyderabad

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE CITY CIVIL COURT: AT: HYDERABAD
C.M.A SR No.1309 OF 2023

Between:
G.Rajender Reddy .....Appellant
AND
E.Pavani Reddy & others .....Respondents

To,
K.Kalyan Kumar, S/o.K.Venkata Rao,Age 52 years, Occ: Business, R/o.Plot No.32, Road No.69, Nandigiri Hills, Jubliee Hills, Hyd ...Respondent No.2

Take notice that above named Appellant filed CMA SR No.1309/ 2023 before the Hon'ble Chief Judge, City Civil Court, Hyderabad and the above CMA is posted on **09.01.2023 at 10.30 AM** for your appearance before this Hon'ble Court, falling which matter will be heard and decided in your absence. Given under the hand and seal of this Court on this the 26 th day of December, 2023.

(By order of the Court)
Sd/
MOHAN RAO Advocate
RAO & CO.LAWYERS
office at: 3-6-442/A, St.No.5, Himayath Nagar,

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. METROPOLITAN MAGISTRATE: RANGAREDDY DISTRICT. AT: HAYATHNAGAR.
I.A.No. of 2023
In
O.S. No. 856 OF 2023

Between:
Sri.MANDADI SRINIVAS REDDY AND OTHERS .....Petitioner/Plaintiff
AND
Sri.MRO HAYATHNAGAR ...Respondent/Defendant

NOTICE

That the above named plaintiff/ Petitioner has filed the above said suit for legal Aris and declaration of the Open Plot No.Plot no.45 in survey Nos.37,39,40,41,43,44 and 127/2 Situated at Thattiannaram village, Hyathnagar Mandal, Rangareddy, and the petitioner was filed declaration suit in above mentioned Hon'ble court and the hon'ble court is entertained by giving suit number vide bearing os no.856/2023 and the honble court was order paper publication hence If any persons/ has/have any objection/claim/right of what so ever nature in this regard the same shall be brought to the notice of the undersigned/ Hon'ble JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. METROPOLITAN MAGISTRATE, Rangareddy District, AT: HAYATHNAGAR, by making appearance on or before **09-01-2024 at 10-30 AM** otherwise it will be treated that, there are no claims of whatsoever nature and the matter will be heard and appropriate orders will be passed. The matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HON'BLE COURT //
BONAGUDAM SHYAM Advocate.
O/o.Naglaxmi Nilayam, H.no.9-30/1/A, Bharathnagar Uppal, Hyderabad.39.
Phone no:9849617108.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE, MR.R.DIST. AT: L.B.NAGAR
O.S.NO. 387 OF 2021

BETWEEN:-
T.Rama Devi .....Plaintiff
And
V.Prem Kumar and others .....Defendants

NOTICE

TO,
1.Vallala Prem Kumar, S/o.V.Srinivasa Rao, Age 45 yrs, Occ: Business, R/o.H.No.4-436, Plot No.53, TSR Nagar, Meerpet, Saroornagar, R.R. District.
2.Kontham Alivelu, W/o.K.Maheshwar Reddy, Age 46 yrs,Occ:House Wife, R/o.Plot No.38, Near Police Station MIG Phase-4, Vanasthalipuram, R.R.District - 500 070.
3.Arvapally Santosh,S/o.Ram murthy, Age 36 yrs, R/o.H.No.6/ Part HB Colony, Lalapet, Secunderabad - 500 017.
4.Reddy Laxminarsimha Reddy, S/o.Venkat Reddy, Age 46 years, R/o.H.No.3-19/1, Chinthala kuntapally, Gollapally, Repaka, Kareemnagar District.
5.Yelmati Sukumar Reddy, S/o. Bagi Reddy, Age 33 yrs, R/o.H.No. 16-2-751/73, B48, SBH Colony, NearRamalayam,Saidabad,Hyd-59
6.Kontham Venkateshwar Reddy, S/o.Salva Reddy, Age 31 years, R/o.H.No.4-12-995, Sushma Sai Nagar, Vanasthalinagar, Hayath nagar Mandal,RangaReddyDistrict.
7.Kontham Maheshwar Reddy, S/o.Not known, Age 50 yrs, Occ: Bussiness, R/o.Plot No.38, Near Police Station MIG Phase-4, Vanasthalipuram, Ranga Reddy District -500 070.

Please take notice that the above named Plaintiff filed suit for Cancellation of the Regd. General Power of Attorney bearing Doc No.4257/2020, dated **10-07-2020** of SRO -LB Nagar and also the Regd. Sale Deed Doc No.4306/ 2020, dated **15-07-2020** of SRO - LB Nagar to the extent of the suit schedule property and also Perpetual Injunction in respect of the suit schedule property and bounded by:

SUIT SCHEDULE PROPERTY

All that the House Plot No.22 in Sy.No.29 admeasuring 320 sq yards, situated at Meerpet Village, Saroornagar Mandal, Ranga Reddy District and bounded by:
North:40' Wide Road
South: Neighbour's Land
East: Plot No.23
West: Plot No.21

The above case is posted on **04-01-2024 at 10:30 A.M.,** for your appearance. If you fail to appear before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absences as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
Y. PRABHU RAJU Advocates,
H.No. 2-26/1, Saptagiri Colony, Narapally, Pocharam Municipality-500088,Mobile.No.9542994413

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT: RAJENDRANAGAR
O.S.NO. 605 OF 2023

Between:
G.Muthyalu and others ….Plaintiffs
AND
1.Thasildhar, Shamshabad Mandal, R R Dist.
2.All concerned ….Defendants

To,
All Concerned

It is hereby take notice that the plaintiff herein have filed the above suit in the above mentioned court for declaration of legal heirs and successors of deceased Kailashnath Goud who was died on **03-02-2016**. The said matter is posted to **09-01-2024** for appearance of any objectionable persons. Therefore it hereby informed that if anybody having interest or claim on the legal heirs of said deceased person may appear in the above-mentioned court by **10:30 A.M.,** either in person or through an advocate on the above-mentioned date. If you failed to appear before the court, the Hon'ble Court would be decided the matter in your absence.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of Farm site no.192, of AMITY PARK, Sector – II, in Survey no.87 Part, admeasuring 200.Sq. yards or 167.2 Sq. Mtrs., situated at Pedda Shapur Village, Shamshabad Mandal, Ranga Reddy District and bounded follows
NORTH :: Farm Site no.193
SOUTH :: Farm Site no.191
EAST :: 30' Wide Road.
WEST :: Farm Site No.217

(BY ORDER OF THE COURT)
BANDI NARESH ADVOCATE
Office at 4-2-86, Old Road, Hayathnagar, R.R District.
Cell:9985771982

IN THE COURT OF HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, HYDERABAD.
O.S.No. 4200 OF 2023

Between:
Canara Bank .....Plaintiff
AND
Durai Sarada ...Defendant

TO WHOMSOEVER IT MAY CONCERNED

Please take notice that the above named plaintiff has filed the suit for Recovery of Money and for various other reliefs, in this connection this Hon'ble court directed to publish for the appearance of the sole Defendant vide its orders dated **15.12.2023,** the defendants are hereby directed to appear before this court on **10.01.2024 at 10: 30am** in person or through an advocate, else the matter shall be decided in accordance with law.

//By order of the Court//
Sd/-
K.BHASKAR REDDY ADVOCATES
#6-3-596/78, Level -3,Naveen Nagar, Lane beside Axis Bank, Road No.1, Banjara, Hills, Hyd.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE, MR.R.DIST. AT: L.B.NAGAR
I.A.No 275 of 2021
O.S.NO. 387OF 2021

BETWEEN:-
T.Rama Devi .....Plaintiff
And
V.Prem Kumar and others .....Defendants

NOTICE

TO,
1.Vallala Prem Kumar, S/o.V.Srinivasa Rao, Age 45 yrs, Occ: Business, R/o.H.No.4-436, Plot No.53, TSR Nagar, Meerpet, Saroornagar, R.R. District.
2.Kontham Alivelu, W/o.K.Maheshwar Reddy, Age 46 yrs,Occ:House Wife, R/o.Plot No.38, Near Police Station MIG Phase-4, Vanasthalipuram, R.R.District - 500 070.
3.Arvapally Santosh,S/o.Ram murthy, Age 36 yrs, R/o.H.No.6/ Part HB Colony, Lalapet, Secunderabad - 500 017.
4.Reddy Laxminarsimha Reddy, S/o.Venkat Reddy, Age 46 years, R/o.H.No.3-19/1, Chinthala kuntapally, Gollapally, Repaka, Kareemnagar District.
5.Yelmati Sukumar Reddy, S/o. Bagi Reddy, Age 33 yrs, R/o.H.No. 16-2-751/73, B48, SBH Colony, NearRamalayam,Saidabad,Hyd-59
6.Kontham Venkateshwar Reddy, S/o.Salva Reddy, Age 31 years, R/o.H.No.4-12-995, Sushma Sai Nagar, Vanasthalinagar, Hayath nagar Mandal,RangaReddyDistrict.
7.Kontham Maheshwar Reddy, S/o.Not known, Age 50 yrs, Occ: Bussiness, R/o.Plot No.38, Near Police Station MIG Phase-4, Vanasthalipuram, Ranga Reddy District -500 070.

Please take notice that the above named Plaintiff filed suit for Cancellation of the Regd. General Power of Attorney bearing Doc No.4257/2020, dated **10-07-2020** of SRO -LB Nagar and also the Regd. Sale Deed Doc No.4306/ 2020, dated **15-07-2020** of SRO - LB Nagar and petition for not to interfere in the petition schedule property to the third parties to the extent and bounded by:

SUIT SCHEDULE PROPERTY

All that the House Plot No.22 in Sy.No.29 admeasuring 320 sq yards, situated at Meerpet Village, Saroornagar Mandal, Ranga Reddy District and bounded by:
North:40' Wide Road
South: Neighbour's Land
East: Plot No.23
West: Plot No.21

The above case is posted on **04-01-2024 at 10:30 A.M.,** for your appearance. If you fail to appear before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absences as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
Y. PRABHU RAJU Advocates,
H.No. 2-26/1, Saptagiri Colony, Narapally, Pocharam Municipality-500088, Mobile.No.9542994413

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE -CUM-XIV ADDL. METROPOLITAN MAGISTRATE MEDCHAL MELKAJGIRI DISTRICT AT: KUKATPALLY
O.S.NO.635 OF 2023

BETWEEN:
PADARTHI KANAKA DURGA SANTHI DEVI & OTHERS .....PLAINTIFFS
AND
THE DEPUTY COMMISSIONER, GHMC & ANOTHER .....DEFENDANTS

To,
1.THE DEPUTY COMMISSIONER GHMC KUKATPALLY FCCC-344, Moosapet +Cross Road Janta Nagar, AGI Colony, MOOSAPET Hyderabad, Telangana 500 072 AND ALSO CIRCLE No. 23, MOOSAPET, Hyderabad, Telangana 500 072
2.ALL CONCERNED.

Take Notice that the above plaintiffs filed above suit for declaration that the plaintiffs are the Legal Heirs of Late **Sri.Padarthi Chenna Kesavulu** and mandatory injunction etc., in respect of

SUIT SCHEDULE-I PROPERTY

All that Shop No.2/A admeasuring 247.00 SFT or 25.45 sq.Meters, at KPHB Colony, Hyderabad, (M.C.K. No.15-25-890-2/A) bounded by **NORTH**: Passage & 50'-00" Wide Road, **SOUTH**: Stair Case, **EAST** :Shop No.1/A, **WEST**:Shop.No. 3/A, purchased by **Sri.Padarthi Chenna Kesavulu, S/o.Late.P. Venkateswarlu** from The Andhra Pradesh Housing Board, a Corporated body constituted under the provisions of the Andhra Pradesh Housing Board Act, 1956 Rep by its Vice-Chairman & Housing Commissioner, or his delegate having its Head Office of Gruhakalpa, M.J.Road Hyderabad Through Registered Sale Deed Doc.NO.2997/2007 dated **26.04 2007.** Registered at o/o.SRO, Kukatpally, Hyderabad

SUIT SCHEDULE-II PROPERTY

All that Double Bed Room Black No.8, Flat.No.110 (Fist Floor) under in.Sy.No.1009, Plinth Area: 580.00 Sq.Feet, U.D.S. 25.80.Sy.yards Phase-IV, Ventre-II at KPHB Colony, KuKatpally Villege and Mendal GHMC Moosapet Circle 23, Medchal Melkajgiri District bounded by **NORTH** : Open to SKY **SOUTH:** Common Corridor/ B8-F108 **EAST:** B8-Flat.NO.111, **WEST:** Open to SKY purchased by **Sri.Padarthi Chenna Kesavulu S/o.Late Venkateswarlu** from The Telngana Housing Board, Kukatpally, Rep.by its Executive Engineer(Hg) Western Division, Hyderabad, Sri.K.Satyanarayana Rao, S/o.Late.K.Rajeshwar Rao PAN.No.AAEAR9224G through a Registred Sale Deed Doc.No. 8026/2018 dated **17.09.2018.** Registered at O/o.SRO, Kukatpally hyderabad mentioned in the suit against you and others and the same stands posted **on 22.01.2024 at 10:30 am** before the said court

In case if you fail to appear and answer the Hon'ble Court may pass orders against you in accordance with law.

(By order of the Hon'ble court)
Sd/-
A.V.KRISHNA RAO
K.NAGESHWAR RAO
D.JAYA SRINIVAS RAO
D.HARSHA VARDHAN
ADVOCATES
8-3-966/8, Nagarjunagar, Yellareddy guda, Hyderabad-73
Cell:9866106570

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVILJUDGE, MR.R.DIST. AT: L.B.NAGAR
I.A.No.276of 2021
O.S.NO. 387 OF 2021

BETWEEN:-
T.Rama Devi .....Plaintiff
And
V.Prem Kumar and others .....Defendants

NOTICE

TO,
1.Vallala Prem Kumar, S/o.V.Srinivasa Rao, Age 45 yrs, Occ: Business, R/o.H.No.4-436, Plot No.53, TSR Nagar, Meerpet, Saroornagar, R.R. District.
2.Kontham Alivelu, W/o.K.Maheshwar Reddy, Age 46 yrs,Occ:House Wife, R/o.Plot No.38, Near Police Station MIG Phase-4, Vanasthalipuram, R.R.District - 500 070.
3.Arvapally Santosh,S/o.Ram murthy, Age 36 yrs, R/o.H.No.6/ Part HB Colony, Lalapet, Secunderabad - 500 017.
4.Reddy Laxminarsimha Reddy, S/o.Venkat Reddy, Age 46 years, R/o.H.No.3-19/1, Chinthala kuntapally, Gollapally, Repaka, Kareemnagar District.
5.Yelmati Sukumar Reddy, S/o. Bagi Reddy, Age 33 yrs, R/o.H.No. 16-2-751/73, B48, SBH Colony, NearRamalayam,Saidabad,Hyd-59
6.Kontham Venkateshwar Reddy, S/o.Salva Reddy, Age 31 years, R/o.H.No.4-12-995, Sushma Sai Nagar, Vanasthalinagar, Hayath nagar Mandal,RangaReddyDistrict.
7.Kontham Maheshwar Reddy, S/o.Not known, Age 50 yrs, Occ: Bussiness, R/o.Plot No.38, Near Police Station MIG Phase-4, Vanasthalipuram, Ranga Reddy District -500 070.

Please take notice that the above named Plaintiff filed suit for Cancellation of the Regd. General Power of Attorney bearing Doc No.4257/2020, dated **10-07-2020** of SRO -LB Nagar and also the Regd. Sale Deed Doc No.4306/ 2020, dated **15-07-2020** of SRO - LB Nagar to the extent of the suit schedule property and also petition filed for Perpetual Injunction from interfering by the defendants in respect of the suit schedule property and bounded by:

SUIT SCHEDULE PROPERTY

All that the House Plot No.22 in Sy.No.29 admeasuring 320 sq yards, situated at Meerpet Village, Saroornagar Mandal, Ranga Reddy District and bounded by:
North:40' Wide Road
South: Neighbour's Land
East: Plot No.23
West: Plot No.21

The above case is posted **on 04-01-2024 at 10:30 A.M.,** for your appearance. If you fail to appear before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absences as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
Y. PRABHU RAJU Advocates,
H.No. 2-26/1, Saptagiri Colony, Narapally, Pocharam Municipality-500088, Mobile.No.9542994413

ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరణ..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గన్ ఫౌండ్రి డివిజన్ లోని విక్టోరియా ప్లే గ్రౌండ్ జీహెచ్ఎంసీ వార్డు ఆఫీసులో ప్రజా పాలన కార్యక్రమాన్ని కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ ప్రారంభిం చారు. వివిధ పథకాలకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓం ప్రకాష్, బొగ్గులకుంట జలమండలి మేనేజర్ మధు సూదనా చారి ,రాకేష్, నాగేశ్వర రావు, జీహెచ్ ఎంసీ అధికారులు తదితరు లు పాల్గొన్నారు.



షాదాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజీ 2023 వార్షిక కార్యక్రమం నేపథ్యంలో డ్రగ్స్ నివారణపై క్యాంపెయినింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర సీపీ కే.శ్రీనివాస్ రెడ్డి, కాలేజీ లెక్చరెర్స్, నిర్వాహకులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

'దోస్త్ వెబ్ సైట్'ను రద్దు చేయాలి

- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థలో మంచి మార్పులు రావాలి
- విద్యా వ్యవస్థలో కార్పొరేట్ జోక్యం అరికట్టాలి
- ప్రయివేటు యూనివర్సిటీలను నెలకొల్పడం దేశానికి పెను ముప్పు
- ఇండియా టుడే మ్యాగజైన్ సర్వేలో తమ కళాశాల మొదటి స్థానం
- సరోజినీ నాయుడు డిగ్రీ, పీజీ ఉమెన్స్ కళాశాల డైరెక్టర్ ఆర్.జనార్ధన్ రెడ్డి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థలో పలు మంచి మార్పులు రావాలని, తల్లిదండ్రులు, విద్యార్థులు, కళాశాల యజమాన్యాలకు మంచి మార్పు జరగాలని సరోజినీ నాయుడు డిగ్రీ, పీజీ ఉమెన్స్ కళాశాల డైరెక్టర్ ఆర్.జనార్ధన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు.గత తొమ్మిదిన్నర ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యా వ్యవస్థలోకి కార్పొరేట్ వ్యవస్థను తీసుకువచ్చి పూర్తిగా భ్రష్టు పట్టించారని విమర్శించారు. తెలంగాణలో 12 ప్రభుత్వ పురాతన యూనివర్సిటీలు ఉన్నాయని, గత ఉమ్మడి సీఎం వైఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో జిల్లాకొక ప్రభుత్వ యూనివర్సిటీని నెలకొల్పాడని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఇటీవల ఐదు ప్రైయివేట్ యూనివర్సిటీలను నెలకొల్పి ప్రోత్సహించడం వల్ల 'జాయిన్ అవ్వండి పాస్ కండి' అనే నినాదంతో విద్యా నైపుణ్యత పూర్తిగా కోల్పోయిందని ఆరోపించారు. దేశం, రాష్ట్రాల్లో ప్రైవేట్ యూనివర్సిటీలు, కళాశాలలు, స్కూళ్లు నెలకొల్పడం వల్ల కార్పొరేట్, ప్రైయివేట్ పెత్తందారుల ఆగడాలు ఎక్కువై డబ్బులను దండుకుంటున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వ ఉన్నత విద్యా మండలి 'దోస్త్' అనే ప్రభుత్వ వెబ్ సైట్ పెట్టడంతో అది విద్యార్థులు, తల్లిదండ్రులకు దుష్మన్‌గా మారిందన్నారు. దీనివల్ల చదువుకునే విద్యార్థులకు ఆటంకం కలుగుతుందని, స్కాలర్ షిప్‌లు సకాలంలో అమలు చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అందుకనే వెంటనే 'దోస్త్ వెబ్ సైట్'ను వెంటనే రద్దు చేసి పూర్వ విధానం కల్పించాలని ఆయన కోరారు. గత రెండు, మూడు ఏళ్ళ నుంచి పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరారు. కళాశాలలకు సీలింగ్ పర్మిషన్ ఎంత వరకు ఉండాలో అంత వరకే సీట్ల భర్తీ చేయాలని, అంతకన్నా ఎక్కువ సీట్లను కేటాయించవద్దని సూచించారు. అప్పుడే అన్ని కళాశాలలకు సమానమైన సదా అవకాశం ఏర్పడుతుందన్నారు. గత ప్రభుత్వంలో కళాశాలలు, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు బస్ పాస్ తీసుకోవాలంటే ఒక్కొక్క కోర్సుకు రూ.3 నుంచి 4 వేల చొప్పున రూ.15 వేల నుంచి రూ.25 వేల వరకు ఆర్టీసీ ఏడేళ్లుగా వసూలు చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం చదువుకునే విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని కోరారు.గత మూడు దశాబ్దాలుగా విజయవంతంగా నడుపుతున్న తమ కళాశాలకు ఈ గడిచిన ప్రభుత్వ కాలంలో గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్నట్లు వాపోయారు. చిక్కడపల్లిలోని సరోజినీ నాయుడు జూనియర్ డిగ్రీ, పీజీ మహిళా కళాశాల ఇంటర్మీడియట్ లో అన్ని గ్రూపులు బీకాం కంప్యూటర్ అప్లికేషన్, బీబీఏ, బీఎస్సీ, పీజీలో ఎమ్మెస్ మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. తమ కళాశాలలో చదువుకోవాలనుకునే మెరిట్ విద్యార్థినులకు రాయితీ ఉంటుందని, బీద విద్యార్థులకు ఎక్కువ మొత్తంలో రాయితీలు ఇస్తున్నామన్నారు. తమ కళాశాలలో చదువుకునే విద్యార్థినీలకు ఏడాదిలో పిక్నిక్, ప్రెషర్స్ పార్టీ, కల్చరల్ కార్యక్రమాలు, గేమ్స్ వంటి తదితర కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. ఏడాదికి ఒకసారి 'బెస్ట్ స్టూడెంట్', 'బెస్ట్ టీచర్', 'బెస్ట్ పేరెంట్' వంటి అవార్డులను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. తమ కళాశాలకు 2013 జూన్ 24వ తేదీన భారతదేశంలోనే అత్యున్నతమైన మ్యాగజైన్ ఇండియా టుడే సర్వేలో విద్యా విధానం, విద్యార్థుల నైపుణ్యం వారు సాధించిన మెరిట్స్ దేశంలోనే మొదటి స్థానం సంపాదించిన ఏకైక మహిళా కళాశాల సరోజినీ నాయుడు కళాశాలేనని, టాప్-10 కళాశాలల్లో టాప్-1 'బెస్ట్ ఉమెన్' కళాశాలగా గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు.

'విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక, పరిశోధనలపై ఆసక్తి పెంపొందించాలి'



ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్





నవతెలంగాణ-హిమాయత్ నగర్

సైన్స్ ఫెయిర్లు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక, పరిశోధనలపై చిన్ననాటి నుంచే ఆసక్తి పెరుగుతుందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గురువారం చిక్కడపల్లిలోని సెయింట్ ఆడమ్స్ హైస్కూల్ లో 'క్వెస్ట్ సైన్స్ ఫెయిర్-2023' కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థు లు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శాస్త్ర పరిశోధనలను ప్రోత్సహించాలని కోరారు. అనంతరం సెయింట్ ఆడమ్స్ హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తమ స్కూల్ లో చదివే ప్రతి విద్యార్థి వారి ఆలోచన శక్తిని, మేధాశక్తిని పెంపొందిం చుకునే విధంగా అవకాశాలు కల్పిస్తూ అలాగే వారికి మనోధైర్యాన్ని పెంపొందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంద న్నారు. ప్రతి విద్యార్థి నడవడికను అనుక్షణం గమనిస్తూ వారిలో ఉండే ప్రతిభను వారికి ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్లానెటరీ సొసైటీ అధ్యక్షులు రఘునందన్, మాజీ కెమిస్ట్రీ ప్రొఫెసర్ కోయ వెంకటేశ్వరరావు, ముషీరా బాద్ మండలం ఎడ్యుకేషనల్ ఆఫీసర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్య కోసం ఆర్థిక సహకారం



నవతెలంగాణ-కల్చరల్

సామాజిక సేవా సంస్థ విశ్వవ్యాప్త మంచ్ వారు నారాయణగూడలో కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ లో ఉన్నత విద్య చదువుతున్న బాలికల తదుపరి ఉన్నత విద్య కోసం లక్ష రూపాయల చెక్కు సొసైటీ అధినేత శ్రీధర్ రెడ్డి ప్రిన్సిపాల్ శాంతిలకు వీవీ.యుం సభ్యులు డాక్టర్ రేణుక ఆకెళ్ళ రాజేష్,భారతి, జయ లక్ష్మిలు కోశాధికారి సీతా అగర్వాల్‌తో కలిసి అందజేశారు. తమ సంస్థ పేద విద్యార్థులకు సహాయ పడేందుకు తరచూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

పాత బోయినపల్లి సమతా నగర్‌లో సమతా నగర్ (ఆర్బీఐ కాలనీ) వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి లోహిదాస్ 2024 సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గొట్టిపాటి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు దండంరాజు రాంచందర్ రావు, సహాయ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు రాధాక్రిష్ణ, చంద్రమోహన్, మహిళా విభాగంలో సదాలక్ష్మి, స్రవంతి, రేణుక, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

'ఏఐటీయూసీ విజయం సింగరేణి కార్మికుల మనసాక్షిని ప్రతిబింబిస్తుంది'

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎండి.యూసఫ్, ఎస్.బాలరాజ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

సింగరేణి కాలరీస్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సింగరేణి కార్మికుల మనస్సాక్షిని ప్రతిబింబిస్తుందని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్‌లు పేర్కొన్నారు. సింగరేణి కాలరీస్‌లో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న యూనియన్‌లను తిరస్కరించి, ఏఐటీయూసీని గెలిపించినందుకు సింగరేణి కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి కాలరీస్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించిన సందర్భంగా గురువారం హిమాయత్‌నగర్‌లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం, సత్యనారాయణ రెడ్డి భవన్ వద్ద ఏఐటీయూసీ నేతలు, కార్యకర్తలు, కార్మికులు బాణాసంచాలు పేల్చి, మిఠాయిలు పంచి విజయోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎండి. యూసఫ్ మాట్లాడుతూ బొగ్గు గనుల్లో కార్మికులు పడుతున్న కష్టాలు భరించలేనివని, బూర్జువా యూనియన్ ల కార్మిక వ్యతిరేక వైఖరి కారణంగా వాటిని తిరస్కరించి తమకు నిజమైన పోరాట శక్తి ఏఐటీయూసీయేనని గుర్తించి ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌ను గెలిపించారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా గుర్తింపు పొందిన సంఘం ప్రభుత్వాలకు, యాజమాన్యానికి తొత్తులుగా మారి, కార్మికుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఏఐటీయూసీ పెద్దఎత్తున పోరాటాలు చేస్తుందని గుర్తు చేశారు. పని భారం, ప్రతీకార చర్యలతో సహా అనేక అసమానతలను ఎదుర్కొంటున్న సింగరేణి కార్మికులకు అండగా ఏఐటీయూసీ ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం ఎస్.బాలరాజ్ మాట్లాడుతూ కార్మికులకు మెరుగైన పని పరిస్థితులు, వేతనాలు, సామాజిక భద్రత కల్పించడం, గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ ముందుండి పోరాడుతుందన్న విశ్వాసంతో సింగరేణి కార్మికులు ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌కు విజయాన్ని అందించారని తెలిపారు. సింగరేణి బొగ్గుగని కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యల పరిష్కారానికి, గని కార్మికుల హక్కులు, సంక్షేమానికి ఏఐటీయూసీ గట్టిగా కృషి చేస్తుందని చెప్పారు. గనుల ప్రైవేటీకరణపై ఆందోళనలు తీవ్రతరం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ మాట్లాడుతూ ఏఐటీయూసీ గని కార్మికుల సమస్యలను వాస్తవికంగా పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. సింగరేణిలో శ్రమ దోపిడీ తారాస్థాయికి చేరుకుందని దీంతో పాటు సింగరేణి ప్రైవేటీకరణతో ఉద్యోగ భద్రత పోతుందని కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రైయివేట్ చేతుల్లో బొగ్గు గనులను అప్పగించే విధానాన్ని ఏఐటీయూసీ అడ్డుకుంటుందని, గని కార్మికుల ఉద్యోగ భద్రత కోసం బలమైన పోరాటాలు నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ.వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న గౌడ్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టి.నరసింహరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటరాజం, సివిల్ సప్లైస్ హమాలీస్ యూనియన్ ఉపాధ్యక్షులు జక్రయ్య, నరసింహ, ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వెంకటయ్య ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.జంగయ్య, నేతలు ఏ.బిక్షపతి యాదవ్, ఎస్.కె. లతీఫ్, చెట్టు కింది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో భారీగా డ్రగ్స్ పట్టివేత



వేర్వేరు ప్రాంతాల్లో రెండు ముఠాల అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముగ్గురు అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠా సభ్యులను పోలీసులు పట్టుకున్నారు. న్యూ ఇయర్ కోసం మహారాష్ట్ర నుంచి డ్రగ్ తీసుకొస్తున్న ముగ్గురని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఏడు లక్షల విలువైన 102 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. గురువారం సెంట్రల్ జోన్ డీసీపీ శరత్ తెలిపిన వివరాల మేరకు కొత్త సంవత్సర వేడుకల్లో విక్రయించేందుకు మహారాష్ట్రకు చెందిన అనూప్, కిరణ్, వివేక్‌లు అక్కడి నుంచి డ్రగ్స్ తీసుకుని హైదరాబాద్‌కు వచ్చారు. అక్కడ రూ.2000లకు ఒక గ్రాము కొని హైదరాబాద్‌లో ఏడు వేలకు అమ్ముతున్నారు. నిందితులు మహారాష్ట్రలో ఒక నైజీరియన్ జో నుంచి కొన్నట్టు అంగీకరించారు. పరారీలో వున్న జో కోసం గాలిస్తున్నట్లు డీసీపీ తెలిపారు.

67 మత్తు ఇంజెక్షన్ల స్వాధీనం

మెఫెంటర్మైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లను విక్రయిస్తున్న ఓ నిందితుడితోపాటు మరో ఇద్దరు వినియోగదారున్ని పోలీసులు వెస్టుజోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 667 ఇంజెక్షన్లతోపాటు రూ.4500నగదును స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్సు డీసీపీ శ్రీబాల తెలిపిన వివరాల మేరకు బహదూర్‌పురాకు చెందిన డ్రగ్స్ సప్లయర్ మహ్మద్ అఫ్సర్ అహ్మద్ ఖాన్‌తోపాటు బంజారాహిల్స్‌కు చెందిన వినియోగ దారులైన మహ్మద్ అమ్జద్, షేక్ దావూద్‌లను అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న ఇంజెక్షన్ల విలువ రూ.4.20లక్షలుంటుందని డీసీపీ తెలిపారు. డ్రగ్స్ అమ్మే వారిపై కొనే వారిపై నిఘా ఉందని డీసీపీలు హెచ్చరించారు.



'అఖిల భారత ప్రభుత్వ ఉద్యోగుల సమైక్య'కు డాక్టర్ ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేటి నుంచి ఈనెల 30వరకు కలకత్తా మహానగరంలో జరగనున్న అఖిల భారత ప్రభుత్వ ఉద్యోగుల సమైక్య సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) గురువారం హైదరాబాద్ నుంచి కలకత్తా బయలుదేరి వెళ్లా రు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమైక్య సమావేశంలో ప్రధానంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు, తెలంగాణ రాష్ట్రం ఉద్యోగుల హెల్త్ కార్డు అమలు, ఆదాయపు పన్ను పరిమితి పెంపు, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్దీకరణ వంటి అంశాలపై చర్చించనున్నట్టు డాక్టర్ ముజీబ్ తెలిపారు. రానున్న రోజుల్లో ఉద్యోగుల ఆకాంక్ష మేరకు డాక్టర్ ముజీబ్ తమ అమూల్యమైన సమయాన్ని ఎల్లప్పుడూ ఉద్యోగుల శ్రేయస్సు గురించి కేటాయిస్తున్నందుకు ఉద్యోగులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా గోల్నాక డివిజన్ పరిధిలో పొలినేని రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా కార్యక్రమంలో పాల్గొన్న ఖైరతాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు డాక్టర్ రోహిన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, గరిగంటి రమేష్, పులి జగన్, సీనియర్ నాయకులు, ఆర్ లక్ష్మణ్ యాదవ్, అజయ్ కుమార్, యాసిన్ షరీఫ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

'భీమా కోరేగావ్ మహర్ రెజిమెంట్ విజయ్ దివాస్'

మహోత్సవాలను జయప్రదం చేయాలి

దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

జనవరి 1న దేశవ్యాప్తంగా జరిగే భీమా కోరేగావ్ మహర్ రెజిమెంట్ విజయ్ దివాస్ 206వ మహోత్సవాలను జయప్రదం చేయాలని దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. వర్ణ, కుల వ్యవస్థతో నిమ్న జాతుల మానవ హక్కులను నిరాకరించిన మనువాదుల హంతక పీష్వా రాజ్యాన్ని ఓడించి సమాధి చేసి, పీడిత జాతులకు ఆత్మ గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం కల్పించి నూతన జీవితాన్ని అందించిన మహర్ రెజిమెంట్ పోరాట వీరుల త్యాగాలను స్మరించుకుంటూ మహారాష్ట్రలోని పూనె దగ్గర భీమా నది ఒడ్డున నిర్మించిన మహర్ రెజిమెంట్ వీరుల స్మారక భారీ స్తూపం వద్ద జనవరి 1వ తేదీన ప్రతి యేటా లక్షలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జాతులు ఘనంగా నివాళులర్పిస్తారని, ఈ మహోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. అదే రోజున దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తారని, ఇందులో భాగంగానే హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

'ప్రజా పాలన'ను సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ నాయకులు పులి సందీప్ గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రజా పాలన ఆరు గ్యారంటీ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పులి సందీప్ గౌడ్ అన్నారు. గురువారం మొదలైన ప్రజా పాలన రాంనగర్ డివిజన్ దరఖాస్తు కేంద్రాలను కాంగ్రెస్ నాయకులతో కలిసి పులి సందీప్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్నికల హామీలు భాగంగా 6 గ్యారంటీ పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు చేపట్టిన ప్రజాపాలనను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. దరఖాస్తుకు సంబంధించిన పూర్తి వివరాలను జీహెచ్ఎంసీ అధికారులు ప్రజలకు వివరిస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణానగర్ బస్తీ ప్రెసిడెంట్ బీఆర్ఎస్ నాయ కులు శాంతి కుమార్ రాంనగర్ డివిజన్ ప్రెసిడెంట్ రుణాల్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సురేందర్ రావు , ప్రవీణ్ రెడ్డి , రామకృష్ణ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.



ఓ వెల్లుల్లి రెబ్బతో....

ఉదయాన్నే పరకడుపున ఓ వెల్లుల్లి రెబ్బ తింటే శరీరంలో కనిపించే అద్భుత మార్పులను తెలుసుకున్నారంటే.. క్రమం తప్పకుండా.. ఈ టిప్ ఫాలో అయిపోతారు. పచ్చి వెల్లుల్లి రెబ్బ తింటే ఆరోగ్యానికి మంచిదని ఇప్పుడు కనిపెట్టినది కాదు. ఇది ఎప్పటి నుంచో అలవాటు కొనసాగుతోంది. తీవ్రమైన జలుబు, ఇతర సమస్యలతో బాధపడేటప్పుడు మన అమ్మమ్మలు కూడా సలహా ఇచ్చే ఉంటారు వెల్లుల్లి తింటే త్వరగా నయమవుతుందని. వెల్లుల్లిలో ఉండే యాంటీ బయోటిక్ గుణాలు అనేక అనారోగ్య సమస్యలను తేలిగ్గా నయం చేస్తాయి. అజీర్ణం, హైబ్లడ్ ప్రెజర్, సాధారణ జలుబుని చిటికెలో నివారిస్తుంది. అలాగే రోగనిరోధక శక్తిని వేగంగా పెంచుతుంది. ఇందులో చాలా కీలకమైన ఔషధగుణాలను కలిగిన అల్లిసిన్ ఉంటుంది. చాలామంది వెల్లుల్లిని ప్రతి వంటకానికి రుచి కోసం ఉపయోగిస్తారు. కానీ.. కొంతమందికి వెల్లుల్లి పడదు. వాళ్లకు చాలా సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం వుంది. కాబట్టి మితంగా తీసుకోవాలి. మరి వెల్లుల్లిని ఉదయాన్నే తినడం వల్ల పొందే ఉపయోగాలు ఏంటో చూద్దాం..

రోగనిరోధక శక్తి పెరగడానికి : వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ రోగనిరోధక శక్తి మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ప్రతిరోజూ ఉదయాన్నే పరకడుపున ఓ వెల్లుల్లి రెబ్బ తింటే చాలా త్వరగా, తేలికగా వ్యాధినిరోధక శక్తి పెరగడానికి సహాయపడుతుంది.

హై బ్లడ్ ప్రెజర్ : హైబ్లడ్ ప్రెజర్‌తో బాధపడేవాళ్లకు వెల్లుల్లి ఎంతగానో సహాయపడుతుంది. ఉదయాన్నే పరకడుపున ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలను తీసుకోవడం వల్ల హైపర్ టెన్షన్ని తగ్గించుకోవచ్చు.

జలుబు నివారణకు : వెల్లుల్లితో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో శరీరంలో ఎలాంటి ఇన్ఫెక్షన్ రాకుండా అడ్డుకుంటుంది. తద్వారా దగ్గు, జలుబు వంటి ఇన్ఫెక్షన్లు దూరంగా ఉంటాయి.

గుండె వ్యాధులకు : చెడు కొవ్వు వల్ల కలిగే సమస్యలను నియంత్రించడంలో వెల్లుల్లి అమోఘంగా పని చేస్తుంది. అలాగే మంచి కొలెస్ట్రాల్ లెవెల్స్‌ని పెంచుతుంది. దీనివల్ల గుండె సంబంధిత వ్యాధుల నుండి బయటపడొచ్చు.

క్యాన్సర్ అరికట్టడానికి : పచ్చి వెల్లుల్లి రెబ్బని ఉదయాన్నే పరకడుపున తీసుకుంటే పొట్ట, యూటెరైన్, ప్రొస్టేట్ వంటి క్యాన్సర్లను దూరంగా ఉంచుతుంది. వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ క్యాన్సర్ సెల్స్‌ని నాశనం చేస్తుంది.

శరీరాన్ని డెటాక్స్ చేస్తుంది : వెల్లుల్లిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలో హానికారక మలినాలను తొలగిస్తుంది. కాబట్టి ఉదయాన్నే పరకడుపున వెల్లుల్లి రెబ్బ తింటే శరీరం డెటాక్సిఫై అవుతుంది.

డిమెంటియా : వెల్లుల్లిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ కణాలను దెబ్బతినకుండా చేస్తుంది. దీంతో వయసు పెరిగే కొద్దీ వచ్చే డిమెంటియా సమస్యను అడ్డుకోవచ్చు. అందుకే ఉదయాన్నే వెల్లుల్లిని క్రమం తప్పకుండా తినండి.

ఎముకల ఆరోగ్యం : వెల్లులి శరీరంలో ఈస్ట్రోజెన్ లెవెల్స్‌ని పెంచుతుంది. దీనివల్ల ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి.

స్వానుభవమే.. సక్సెస్‌కి దిక్సూచి

అమ్మ తన కడుపులో ఉన్న బిడ్డని నవ మాసాలు మోస్తుంది. ఆ బిడ్డ ఆరోగ్య సంరక్షణకై ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటుంది. అలాంటి ఆరోగ్య రక్షణ అందించాలనే తాపత్రయానికి రూపమే టుమ్మి ఫ్రెండ్లీ ఫుడ్. టుమ్మి అంటే కడుపు. ఆ..పేరుతోనే ఆరోగ్య స్నేహిత్వాన్ని ఏర్పరచి,ఎన్నో ఆరోగ్య ధాయక ఆశయాలనీ ఆకాంక్షించి ఈ సంస్థను స్థాపించింది భువనగిరి బిడ్డ ఆశల శ్రీదేవి. ఇంజనీరింగ్ పూర్తి చేసి సక్సెస్ దిశగా అడుగులు వేస్తున్న ఆమె దానికి విభిన్న మైన మరో రంగాన్ని ఎంచుకోవడానికి కారణం ఏంటో ఆమె మాటల్లోనే తెలుసుకుందాం...





బాల్యం నుండి ఆటపాటల్లో, చదువులో చాలా చురుకుగా ఉండేదాన్ని. పదో తరగతిలో ఉన్నప్పుడు రాష్ట్ర స్థాయిలో 12వ ర్యాంక్ సాధించాను. నా జీవితంలో అది ఓ అపురూప క్షణం. మా అమ్మ కమలమ్మ, నాన్న శాములు. నా 19 యేట మా నాన్న చనిపోయారు. అది మమ్మల్ని చాలా కుంగదీసింది. నా ఉన్నత చదువులకోసం మా అమ్మ చాలా కష్టపడింది. ఇంజనీరింగ్ చేసి మంచి ఉద్యోగం సంపాదించాక పెండ్లి చేసుకున్నాను. నేను, మావారు చిదానందం బెంగుళూర్‌లో స్థిరపడ్డాం. వృత్తి పరంగా చాలా వేగమైన పురోగతి సాధించాం. కానీ వ్యక్తిగత జీవితంలో వైఫల్యాన్ని చవిచూశాం.

ఉరుకుల పరుగుల జీవితంలో...

వృత్తిరీత్యా బిజీగా ఉండడంతో తప్పనిసరి పరిస్థితుల్లో బయటి ఫుడ్ తినాల్సివచ్చేది. కానీ జీవనశైలిలో పోషక విలువలు కోల్పోవలసి వచ్చింది. అలాగే మా ఉరుకుల పరుగుల జీవనంలో ఆరోగ్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాం. దీని వల్ల కొన్ని సమస్యలు అనుభవించాము. మా పెండ్లయిన కొన్నాళ్ళకే నాకు ప్రెగ్నెన్సీ వచ్చింది. ఈ శుభవార్త మాలో ఎనలేనీ సంతోషాన్నీ, ఆశలనీ నింపింది. కానీ ఆ సంతోషం త్వరగా ఆవిరైంది. సరైన జీవనశైలి లోపం, సరైనా పోషకాహారం బిడ్డకి అందకపోవడంతో అబార్షన్ జరిగిందని డాక్టర్ చెప్పారు. ఫాస్టఫుడ్, ఇన్ స్టంట్ ఫుడ్‌పై ఎక్కువగా ఆధారపడటం నా గర్భంలో ఉన్న బేబిపై ప్రతికూల ప్రభావం చూపింది. ఈ నా స్వానుభవం ఎంతో బాధని మిగిల్చింది. సమస్య పరిష్కార దిశగా మార్గాన్ని నిర్దేశించింది. ఈ బాధే నాలో ఒక కొత్త పరిశోధనకి దోహదం చేసింది. పోషకవిలువలు పెంచుకోనే దిశగా అడుగులు సాగాయి.

ఉద్యోగాన్ని వదిలిపెట్టి...

న్యూట్రిషన్‌కి సంబంధించి పరిజ్ఞానం కోసం ఎన్నో పుస్తకాలు చదవడం మొదలుపెట్టాను. ప్రముఖ న్యూట్రిషయన్స్ వద్ద సలహాలు తీసుకుంటూ, చక్కని సమతుల ఆహారాన్ని ఇంటి వద్దే తయారుచేయడం ప్రారంభించాను. ప్రస్తుతం మాకు ఇద్దరు పాపలు ఆద్య, ఆరాద్య. మా పెద్దపాప పుట్టిన తర్వాత తనకిచ్చే ఆహారాన్ని పరిశీలిస్తే అందులో ఉండాల్సిన మోతాదుని మించి రసాయనాల వాడకం ఉండేది. అందుకే పాప కోసం ఇంట్లో నేనే చక్కటి ఆరోగ్యధాయకమైనా బేబిఫుడ్ తయారుచేయడం మొదలుపెట్టాను. పిల్లలకే కాకుండా మాకు కూడా అవసరమైన ఆహారాన్ని సేంద్రీయ ఉత్పత్తులతో తయారుచేసేదాన్ని. వీటన్నింటి కోసం నా ఉద్యోగానికి స్వస్తి చెప్పాను. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం పౌష్టికాహార ఉత్పత్తులను తయారు చేయాలని గట్టిగా సంకల్పించాను. పోషకాహారలోపం వల్ల నేను పడిన బాధ మరో తల్లి పడకూడదని భావించి టుమ్మి ఫ్రెండ్లీ ఫుడ్ స్థాపించాను. ఈ విషయంలో మావారు కూడా నన్నెంతో ప్రోత్సహించారు.

కుటుంబమే పరిశోధనా కేంద్రం

ఓ వైపు నిరంతరంగా సమతుల ఆహారం గురించిన అధ్యయనం కొనసాగిస్తూ, మరోవైపు నా కుటుంబాన్నే పరిశోధనా కేంద్రంగా మలచుకొన్నాను. నా వ్యాపారానికి ఆర్థిక వనరులు సమకూర్చుకోవడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. అయితే దీని కన్నా ఎక్కువగా ఈ ఆహార ఉత్పత్తులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మరింతగా కష్టపడాల్సి వచ్చింది. మొదట్లో బెంగుళూరులో స్థాపించిన సంస్థ తర్వాత వి హబ్ వారి ప్రోత్సాహంతో హైదరాబాద్‌లోని హయత్ నగర్‌లో కూడా ప్రారంభించాను. మా సంస్థ ప్రస్తుతం ఏడాదికి 2.5 కోట్ల టర్నోవర్‌తో ప్రగతి పథంలో దూసుకెళ్తుంది.

ఒడిదుడుకులు ఎదురైనా...

మన అనుభవాల ద్వారా ఎదురయ్యే పరిస్థితులు చాలా మార్పులకే శ్రీకారం చుడతాయి. అలాంటి స్వానుభవమే నాకు దిక్సూచిగా మారి నన్ను వ్యాపారవేత్తగా మార్చింది. అలాగే మంచి ఆహారాన్ని ప్రజలకు అందించే అవకాశాన్ని కల్పించింది. అయితే ఈ సక్సెస్ వెనుక ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవల్సి వచ్చింది. వాటన్నింటినీ స్వశక్తితో ధైర్యంగా ఎదుర్కోగలిగాను. దీనికి నా కుటుంబం కూడా నాకు అండగా నిలబడింది. ఒకప్పుడు ఏటికి ఎదురీదిన మా సంస్థ ఇప్పుడు ఎందరికో ఆర్థిక స్వావలంబననీ అందిస్తుంది. అలాగే మరెందరికో ఆరోగ్య రక్షణకి బాసటగా నిలుస్తుందని చెప్పుకోడానికి గర్వపడుతున్నాను.

- టి.కిరణ్మయి, 9441711652





దేశమంతటా జనజాగరణ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఎంఎస్పీ, రుణమాఫీ, విద్యుత్ బిల్లు రద్దు కోసం పోరాటాలను తీవ్రతరం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) నిర్ణయించింది. గురువారం ఎస్‌కెఎం ఆలిండియా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వచ్చే ఏడాది (2024)లో రైతులు, వ్యవసాయ కార్మికుల ప్రధాన డిమాండ్ల సాధనకై ఉద్యమాలకు సిద్ధం కావాలని తీర్మానించింది. 50 శాతం ఎంఎస్పీతో పంటల సేకరణ, అప్పుల ఉచ్చు నుండి విముక్తి చేసే రుణమాఫీ కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చింది. విద్యుత్ ప్రైవేటీకరణను ఆపాలని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా (లఖింపూర్ ఖేరీ రైతుల హత్యాకాండ వెనుక ప్రధాన కుట్రదారుడు)ని తొలగించాలని, ప్రాసిక్యూషన్ చేయాలని డిమాండ్ చేసింది.

ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం 20 రాష్ట్రాల్లోని ఎస్‌కెఎం రాష్ట్ర యూనిట్లు 2024 జనవరి 10 నుండి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా ఇంటింటికీ ప్రచారం, కరపత్రాల పంపిణీతో భారీ "జన జాగరణ్" ప్రచారాన్ని నిర్వహిస్తాయి. పెద్ద ఎత్తున నిరుద్యోగం, నియంత్రణ లేని ధరల పెరుగుదల, పేదరికం, రుణభారం, రైతులు, కార్మికులు, ప్రజల ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధానాలు, బీజేపీ నేతృత్వంలోని మోడీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలను బహిర్గతం చేయడమే ఈ భారీ ప్రచార లక్ష్యమని ఎస్‌కెఎం పేర్కొంది. పట్టణ వలసలకు, కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా జరగనున్న ఉమ్మడి, సమన్వయ పోరాట కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనేలా ఈ ప్రచారం జరుగుతుందనీ, 30.40 కోట్ల కుటుంబాలలో కనీసం 40 శాతం కుటుంబాలను కవర్ చేయాలనే లక్ష్యంతో ప్రచారానికి సిద్ధం కానున్నామని, ఇందుకోసం రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీలు వెంటనే సమావేశమవుతాయని తెలిపింది.

అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో జిల్లా స్థాయిలో గణతంత్ర దినోత్సవమైన జనవరి 26న ఎస్‌కెఎం "ట్రాక్టర్ పరేడ్"ని నిర్వహించనుంది. కనీసం 500 జిల్లాల్లో ఈ కవాతు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ పరేడ్‌లో అధిక సంఖ్యలో పాల్గొనాలని రైతులకు ఎస్‌కెఎం విజ్ఞప్తి చేసింది. ట్రాక్టర్ కవాతులో పాల్గొనే రైతులు రాజ్యాంగ సంస్థల జెండాలతో పాటు జాతీయ జెండాను ఎగురవేస్తారనీ, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజాస్వామ్యం, ఫెడరలిజం, లౌకికవాదం, సోషలిజం సూత్రాలను పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేస్తారనీ, ట్రాక్టర్లతో పాటు ఇతర వాహనాలు, మోటారు బైక్‌లు కూడా కవాతులో పాల్గొంటాయని ఎస్‌కేం తెలిపింది.

మతపరమైన, కులపరమైన పోలరైజేషన్‌లతో ప్రజలను విభజించే కార్పొరేట్, మతోన్మాదాన్ని ఓడించే సంకల్పానికి గుర్తుగా జన జాగరణ్ ప్రచారం, ట్రాక్టర్ కవాతును విజయవంతం చేయాలని ఎస్‌కెఎం దేశ వ్యాప్తంగా రైతులకు పిలుపునిచ్చింది. తమ డిమాండ్లన్నింటినీ కేంద్ర ప్రభుత్వం పరిష్కరించే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఎస్‌కెఎం నేతలు అన్నారు.

ప్రియాంకపై ఈడీ గురి

(మొదటిపేజి తరువాయి)

మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రా, ఆమె కుమార్తె ప్రియాంక గాంధీ వాద్రా ఢిల్లీకి చెందిన రియల్ ఎస్టేట్ ఏజెంట్ ద్వారా హర్యానాలో భూమిని కొనుగోలు చేశారు. వారు ఎన్నారై వ్యాపారవేత్త సి.సి థంపీకి కూడా భూమిని విక్రయించారు" అని ఈడీ తన ప్రకటనలో పేర్కొన్నది. వాద్రా, థంపీకి సామాన్య వ్యాపార ప్రయోజనాల విషయంలో సంబంధం ఉన్నదని దర్యాప్తు సంస్థ ఆరోపించింది.

డబుల్ ఇంజిన్ అంటే అదానీ..ప్రధానే

(మొదటిపేజి తరువాయి)

దాదాపు 150 రోజులపాటు నాలుగువేల కిలోమీటర్ల మేర చేసిన భారత్ జోడో యాత్రతో మొదట కర్నాటకలో తర్వాత తెలంగాణరాష్ట్రంలో అధికారంలోకి వచ్చామన్నారు. ఇప్పుడు రాహుల్ యాత్ర మహారాష్ట్రలోకి రాబోతుందని చెప్పారు. అక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా రాబోయే 100 రోజులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, శ్రేణులకు చాలా కీలకమని రేవంత్ తెలిపారు. రానున్న 100 రోజుల్లో దేశం కోసం, పార్టీ కోసం సమయం కేటాయించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చేందుకు కష్టపడాలంటూ నాయకులకు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

మళ్లీ స్పైవేర్ నిఘా

(మొదటిపేజి తరువాయి)

ఓసీసీఆర్‌పీ ఓ ఈ-మెయిల్ పంపింది. భారతీయ సెక్యూరిటీల చట్టాన్ని ఉల్లంఘించి అదానీ గ్రూపు సంస్థలకు చెందిన కోట్లాది డాలర్ల విలువైన వాటాలను కొందరు వ్యక్తులు రహస్యంగా ట్రేడింగ్ చేశారని, అందులో ఆయన సోదరుడు కూడా ఉన్నాడని, ఈ ఉదంతంపై వారం రోజుల తర్వాత ఓ కథనాన్ని ప్రచురించబోతున్నామని, దానిపై అదానీ వివరణ కావాలని ఆ ఇ-మెయిల్ సారాంశం. ఈ నేపథ్యంలో మంగ్నాలే ఫోన్‌కు అమ్నెస్టీ ఇంటర్నేషనల్, వాషింగ్టన్ పోస్ట్ సంయుక్తంగా ఫోరెన్సిక్ విశ్లేషణ జరిపాయి. అదానీని వివరణ కోరిన 24 గంటలలోనే దుండగులు మంగ్నాలే ఫోన్‌లో చొరబడి, అందులో పెగాసస్‌ను అమర్చారు.

ఈ స్పైవేర్‌ను ఇజ్రాయిల్ కంపెనీ ఎన్ఎస్ఓ గ్రూప్ అభివృద్ధి చేసింది. దానిని ప్రభుత్వాలకు మాత్రమే విక్రయించానని ఆ గ్రూప్ చెబుతోంది. పాత్రికేయులపై క్రూరమైన చట్టాలను ప్రయోగించి జైళ్లలో నిర్బంధించడం, వారిపై విష ప్రచారం చేయడం, వేధించడం, భయపెట్టడం వంటి చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. వీటికితోడు చట్టవిరుద్ధమైన నిఘాతో జర్నలిస్టులకు ముప్పు కలిగిస్తున్నారని మా పరిశోధనలో తేలింది' అని అమ్నెస్టీ ఇంటర్నేషనల్‌కు చెందిన సెక్యూరిటీ ల్యాబ్ అధిపతి డాన్‌ఛా ఓ సియర్‌భాయిల్ తెలిపారు.



భారత్‌లోని కొందరు వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని పెగాసస్ స్పైవేర్‌ను మరోసారి ప్రయోగించే అవకాశం ఉన్నదని సాంకేతిక పర్యవేక్షణ ప్రక్రియలో భాగంగా జూన్‌లోనే తమ సెక్యూరిటీ ల్యాబ్ గుర్తించిందని అమ్నెస్టీ తెలిపింది. కొన్ని నెలల తర్వాత కొత్తగా వాణిజ్య స్పైవేర్ వ్యవస్థను కొనుగోలు చేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పింది. అయితే దీనిపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ స్పందించలేదు. రాజకీయ ప్రత్యర్థులు, పాత్రికేయులు, హక్కుల కార్యకర్తలపై నిఘా కోసం ప్రభుత్వం పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగిస్తోం దంటూ 2021లో ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని కేంద్రం తోసిపుచ్చిన విషయం తెలిసిందే.

ఆనాడే హెచ్చరికలు

ప్రభుత్వ ప్రేరేపిత వ్యక్తులు లక్ష్యంగా ఎంచుకున్న ఐఫోన్ వినియోగదారులకు ఆపిల్ సంస్థ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో వరదరాజన్, మంగ్నాలేతో పాటు భారత్‌లోని పలువురు పాత్రికేయులు, ప్రతిపక్ష నేతలకు హెచ్చరిక నోటిఫికేషన్లు వచ్చాయి. అదానీ గ్రూపును తరచుగా విమర్శించే తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా, అదానీపై కథనం విషయంలో మంగ్నాలేతో కలిసి పనిచేసిన ఓసీసీఆర్‌పీ పాత్రికేయుడు రవి నాయర్ ఈ విషయంపై బాహాటంగానే గళం విప్పారు. కాగా కొందరు భారతీయ రాజకీయ నాయకుల ఫోన్లను పరిశీలించిన న్యూయార్క్ సెక్యూరిటీ సంస్థ 'ఐవెరిఫై' కూడా ఈ ఆరోపణలు వాస్తవమేనని ధృవీకరించింది.

స్పైవేర్ అంటే...

ఇజ్రాయిల్ సంస్థ ఎన్ఎస్ఓ గ్రూప్ తాను రూపొందించిన పెగాసస్ స్పైవేర్‌ను ప్రపంచంలోని పలు దేశాల ప్రభుత్వాలకు విక్రయించింది. దీనిని ఎవరి ఐఫోన్‌లో అమరుస్తారో వారు పంపే ఫోన్ సందేశాలు, ఈ-మెయిల్స్, ఫొటోలు చూడవచ్చు. ఫోన్ సంభాషణలను సైతం వినవచ్చు. ఆయా వ్యక్తులు ఎక్కడ ఉన్నదీ తెలుసుకోవచ్చు. ఆ వ్యక్తుల చిత్రాలను కెమేరాలో నిక్షిప్తం చేయవచ్చు.

దేశ రక్షణే మా ధ్యేయం

(మొదటిపేజి తరువాయి)

ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకొని తక్కువ సమయంలో వేల కోట్లకు పడగలెత్తారని చెప్పారు. పెరుగుతున్న నిరుద్యోగం, ధరలు, ఆకలి మంటలతో ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతను తప్పించుకునేందుకు బీజేపీ మతం పేరుతో రాజకీయాలు చేస్తోందన్నారు.

మైనార్టీ వర్గాలు, ప్రజాస్వామ్య వాదులపై దాడులు, దేశద్రోహ కేసులు పెడుతూ జైలుకు పంపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంపై దాడి చేసి పౌరహక్కులను హరిస్తోందన్నారు. ప్రశ్నించిన రైతు ఉద్యమ నాయకులను, ప్రజా సంఘాల నాయకులను జైలుకు పంపిన సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. మూడోసారి దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమ్మెలపై కూడా ఎమర్జెన్సీ విధించే ప్రమాదం ఉందన్నారు.

దేశాన్ని రక్షించుకునేందుకు ఇండియా కూటమిలోని 28 పార్టీలను కలుపుకొని వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించడంలో సీపీఐ(ఎం) ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. దేశంలో 260 పార్లమెంటు స్థానాల్లో బలం ఉన్న కాంగ్రెస్ పార్టీ కూటమిలోని ఇతర పార్టీలతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచించారు. ప్రపంచంలో అమెరికా గోధుమల వ్యాపారం కోసం, ఆయిల్ ఉత్పత్తుల కోసం రష్యా- ఉక్రెన్ మధ్య యుద్ధం, ఇజ్రాయిల్‌లో యుద్ధాలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. యుద్ధాలను పూర్తిగా ఆపాలని ప్రపంచ దేశాలు కోరుకుంటుంటే.. మన ప్రధాని నరేంద్ర మోడీనేమో అమెరికాతో స్నేహబంధం కోసం కొన్ని రోజులు ఆపాలని మాత్రమే చెప్పడం సరైనది కాదన్నారు. ప్రపంచ దేశాల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొని యుద్ధాలు ఆపకపోతే ప్రపంచంతోపాటు దేశంలో కొనుగోలు శక్తి ఉన్నప్పటికీ ఉత్పత్తులు తగ్గి ఆర్థిక మాంద్యం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు.

ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సాగర్, జిల్లా కార్యదర్శి ఏ.రాములు, సీనియర్ నాయకులు ఆర్.రాంరెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, పద్మ, చంద్రకాంత్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఒక్కరోజే 702 కేసులు

(మొదటిపేజి తరువాయి)

పెరుగుతోందని తెలిపింది. డిసెంబర్ 22న దేశంలో 752 కొత్త కేసులు నమోదయ్యాయి. 2020 మహమ్మారి ప్రారంభంలో రోజువారీ కేసులు లక్షల్లో గరిష్టస్థాయికి చేరుకున్నాయి. 4.5కోట్ల మందికి పైగా ప్రజలు వ్యాధి బారిన పడ్డారు. అప్పటి నుంచి దేశవ్యాప్తంగా సుమారు నాలుగేళ్లలో 5.3 లక్షల మంది మరణించారు. జాతీయ రికవరీ రేటు 98.81 శాతంగా ఉండగా, వ్యాధి నుంచి కోలుకున్న వారి సంఖ్య 4.4 కోట్లను దాటింది.

పని చేస్కోండి...

(మొదటిపేజి తరువాయి)

వారైనా ఉపేక్షించవద్దని రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డికి సూచించారు. సోషల్‌మీడియా వేదికగా నేతలు, వారి అనుచరులు ఒకరికొకరు వ్యతిరేకంగా పోస్టులు పెట్టడంపై ఆయన సీరియస్ అయ్యారు. ఇక నుంచి అలాంటి జరగకుండా చూసుకోవాలనీ, లేదంటే నేతలే బాధ్యత వహించాలని చురకలు అంటించారు. నేతలంతా ఐక్యంగా కష్టపడి పనిచేస్తే 15 సీట్లలో గెలిచే అవకాశాలున్నాయని చెప్పినట్టు తెలిసింది. అందుకే ఇగోలు, భేదాభిప్రాయాలు పక్కనబెట్టి తెలంగాణలో ఎక్కువ ఎంపీ సీట్లు గెలవడంపై దృష్టి సారించాలని అమిత్‌షా దిశానిర్దేశం చేశారు. సిట్టింగ్ ఎంపీలు అదే స్థానంలో పోటీచేసేందుకు ఆయన గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని నేతలు చెప్పారు. 4 సిట్టింగ్ స్థానాలు మినహా మిగతా లోక్‌సభ స్థానాలపై నియోజకవర్గాల వారీగా ఆరా తీసినట్టు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాదిరిగా కాకుండా పార్లమెంటరీ స్థానాల్లో పోటీచేసే అభ్యర్థులను ముందుగానే ప్రకటించాలనే నేతల సూచనను ఆయన సానుకూలంగా తీసుకున్నారు. సిట్టింగ్‌లు పోనూ మిగతా స్థానాల్లో సర్వే చేసి గెలుపుగుర్రాలకే సీట్లు ఇస్తామని స్పష్టం చేసినట్టు తెలిసింది. ఆ సమావేశంలో బీజేపీ ఎల్పీ నేత ఎన్నిక అంశం కూడా చర్చకు రాగా.. బీసీ సీఎం హామీ ఇచ్చిన నేపథ్యంలో అసెంబ్లీలో బీజేపీ ఎల్పీను బీసీ ఎమ్మెల్యేను చేయాలని ఆయన సూచించినట్టు వినికిడి. అలాగైతే ప్రధానంగా పాయల్ శంకర్, రాజాసింగ్ రేసులో ఉండనున్నారు. సామాజిక, ఆర్థిక కోణం, భవిష్యత్‌లో పార్టీ ఎదుగుదల కోసం బలమైన సామాజిక తరగతికి చెందిన వ్యక్తి ఇవ్వాలని కోరినట్టు తెలిసింది. దీంతో బీజేపీఎల్పీ నేత పేర్ల రేసులో మహేశ్వర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి కూడా వచ్చి చేరినట్టయింది.

నిమ్స్‌లో...ఏడాదిలో వెయ్యి మార్క్ దాటిన ఫిస్టుల సర్జరీలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని నిమ్స్‌లో ఏడాది కాలంలో వెయ్యికిపైగా ఫిస్టుల ఆర్టిరియో వీనస్ సర్జరీలు పూర్తి చేశారు. ఈ సందర్భంగా వాస్కులర్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప మాట్లాడుతూ, ఇలాంటి సర్జరీలు ఇంకా చేసేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వాస్కులర్ సర్జరీ డిపార్ట్ మెంట్ విభాగాధిపతి డాక్టర్ సందీప్, మెడికల్ సూపరింటెండెంట్ నిమ్మ సత్యనారాయణ, డీన్ లీజా రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

10 ఎంపీ సీట్లు గెలవాల్సిందే

- తెలంగాణలో భవిష్యత్ బీజేపీదే
- క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేయండి : అమిత్‌షా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో ఎట్టి పరిస్థితుల్లోనూ 35శాతం ఓట్లతో 10 పార్లమెంటు సీట్లు గెలిచేలా బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు రూపొందించుకోవాలని కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్‌షా దిశానిర్దేశం చేశారు. బుధవారం ఆయన హైదరాబాద్‌కు వచ్చారు. శంషాబాద్‌లోని నోవాటెల్‌లో బీజేపీ ముఖ్యనేతలతో భేటీ అయ్యారు. అనంతరం చార్మినార్‌లోని భాగ్యలక్ష్మి దేవాలయాన్ని సందర్శించారు. ఆ తర్వాత రంగారెడ్డి జిల్లా కొంగర కలాన్‌లో బీజేపీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జులు తరుణ్‌చుగ్, అర్వింద్ మీనన్, ప్రకాశ్‌జవదేకర్, రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ, జాతీయ ప్రధాన కార్యదర్శులు బండి సంజయ్, మురళీధర్‌రావు, రాష్ట్ర నేతలు ఈటల రాజేందర్, ప్రేమేందర్‌రెడ్డి, జి.మోహన్‌రావు, బండారు విజయ, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కె.వెంకటరమణారెడ్డి, పాయల్ శంకర్, రాజాసింగ్, పి.హరీశ్‌బాబు, ఎ.మహేశ్వర్‌రెడ్డి, రామారావు పటేల్, పి.రాకేశ్‌రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. సమావేశాన్నుద్దేశించి అమిత్‌షా మాట్లాడారు. ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేయాలనీ, గెలిచేంత వరకు అక్కడ నుంచి రావొద్దని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త కూడా ఇదినాది అనే లక్ష్యం పెట్టుకుని ముందుకెళ్లాలని కోరారు. కార్యకర్తలంతా కష్టపడి పనిచేస్తే దేశంలో మళ్లీ 350 నుంచి 400 సీట్లను బీజేపీ గెలుస్తుందనీ, మోడీ మరోసారి ప్రధానమంత్రి అవుతారని చెప్పారు. మూడోసారీ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలవలేదనీ, బీఆర్ఎస్ ఓడిపోయిందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క సీటు నుంచి 8 స్థానాలకు ఎదిగామనీ, ఇది వచ్చే ఎన్నికల్లో 64 కావచ్చు..95 కావచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో భవిష్యత్ బీజేపీదేనని నొక్కి చెప్పారు. రాష్ట్రంలో పార్టీకి సానుకూల పవనాలు వీస్తున్నాయనీ, దీన్ని సద్వినియోగం చేసుకుని మరింత బలపడాలని సూచించారు. బీఆర్ఎస్ మునిగిపోయిన నావ అనీ, కాంగ్రెస్ మునిగిపోవడానికి సిద్ధంగా ఉన్న నావ అని విమర్శించారు. తెలంగాణ ప్రజలు ఒక కుటుంబ పాలన నుంచి విముక్తి పొంది మరో కుటుంబ పాలన చేతుల్లో పడ్డారని చెప్పారు. దేశంలో స్కామ్‌లన్నీ కాంగ్రెస్ హయాంలోనే జరిగాయన్నారు. తెలంగాణలో బీజేపీ ఇచ్చిన అన్ని హామీలకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ చేసి తీరుతామన్నారు. సమయాభావం వల్ల ఎమ్మెల్యేలతో ప్రత్యేక భేటీ రద్దయింది. కానీ, బీజేపీ ఎమ్మెల్యేలను దగ్గరకు పిలిపించుకున్న అమిత్‌షా వారిని పరిచయం చేసుకున్నారు. గురువారం రాత్రి ఆయన ఢిల్లీకి వెళ్లిపోయారు. సమావేశంలో మోడీ మరోసారి ప్రధాని కావడం చారిత్రాత్మక అవసరం అనే అంశంపై డీకే అరుణ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

విలక్షణ నటుడు విజయకాంత్ ఇకలేరు

ప్రముఖ తమిళ నటుడు, దర్శకుడు, నిర్మాత విజయకాంత్ ఇకలేరు. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న ఆయనకు బుధవారం నుంచి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడింది. చికిత్స కోసం కుటుంబ సభ్యులు ఆయన్ని చెన్నైలోని మియాట్ ఇంటర్నేషనల్ హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. చికిత్స పొందుతూ ఆయన గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. 'కెప్టెన్ ప్రభాకరన్'గా పేరొందిన తమ అభిమాన నటుడు విజయకాంత్ ఇకలేరనే విషయాన్ని తెలుసుకుని అభిమానులు కంటతడిపెంటుకున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ పరిశ్రమలకు చెందిన పలువురు నటీనటులు, సాంకేతిక నిపుణులు సైతం విజయకాంత్‌తో తమకి ఉన్న అనుబంధాన్ని సోషల్ మీడియా వేదికగా గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగానే కాకుండా ప్రజా నాయకుడిగా ప్రజల్లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్న విజయకాంత్ జీవిత విశేషాలు..



- విజయకాంత్ 1952 ఆగస్టు 25న మధురైలో జన్మించారు. ఆయన అసలు పేరు నారాయణన్ విజయరాజ్ అళగర్‌స్వామి. ఆయన నటించిన తొలి సినిమా 'ఇనిక్కుమ్ ఇలమై' (1979). ఈ సినిమాతో ఆయన ప్రతి నాయకుడిగా ప్రేక్షకులకు పరిచయం అయ్యారు.
- ఎస్.ఎ. చంద్రశేఖర్ దర్శకత్వం వహించిన 'దూరతు ఇడి ముళక్కం', 'సత్తం ఓరు ఇరుత్తరై' చిత్రాలు విశేష ప్రేక్షకాదరణ పొంది విజయకాంత్‌కు మంచి విజయాలను అందించాయి. 'కెప్టెన్ ప్రభాకర్' సినిమా అన్ని భాషల్లోనూ విజయం సాధించింది. 1979 నుంచి 2015వరకు ఆయన దాదాపు 150కి పైనే సినిమాల్లో నటించారు. 18 సినిమాలు కేవలం ఒకే ఏడాది(1984)లో రావడం ఓ విశేషమైతే, పోలీస్ అధికారిగా ఇరవైకి పైగా చిత్రాల్లో మెప్పించడం మరో విశేషం. ఆయన నటించిన ఆఖరి సినిమా 'సగప్తం' (2015). ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.
- విజయకాంత్ సినిమా అంటే కచ్చితంగా సందేశం ఉంటుంది. స్టార్ హీరో అయినప్పటికీ తన నిర్మాతలు ఆర్థికంగా నష్టాల్లో ఉంటే పారితోషికం తీసుకోకపోవడం విజయకాంత్ ప్రత్యేకత. 'విప్లవకళాకారుడు', 'కెప్టెన్ ప్రభాకరన్'గా అభిమానులు ముద్దుగా పిలుచుకునే విజయకాంత్ తన కెరీర్‌లో దర్శకత్వం వహించిన ఒకే ఒక చిత్రం 'విరుధగిరి'. తన బావ సుధీశ్‌తో కలిసి 'పల్లారసు', 'నరసింహ', 'సగప్తం' వంటి చిత్రాలను నిర్మించారు. 'సగప్తం' చిత్రంలో విజయ కాంత్‌తోపాటు ఆయన తనయుడు కూడా నటించారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో 2005లో డీఎండీకే పార్టీని స్థాపించారు. 2006, 2011 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు.

గొప్ప నటుడిని కోల్పోయాం

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్

వైవిధ్యమైన సినిమాలు, పాత్రలతో అలరించిన విజయ కాంత్ మృతి సినీ పరిశ్రమకు



తీరని లోటు, ఆయన మృతిపట్ల తెలుగు చిత్ర పరిశ్రమ సంతాపం వ్యక్తం చేస్తున్నట్టు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దిల్‌రాజు, కార్యదర్శి కె.ఎల్. దామోదర ప్రసాద్, తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ కార్యదర్శి టి.ప్రసన్న కుమార్, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మాదాల రవి తెలిపారు.

నవచిత్రం







వైష్ణవి చైతన్య

ఆశిష్ సరసన..

దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై శిరీష్ సమర్పణలో ఆశిష్ హీరోగా అరుణ్ భీమ వరపు దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోంది. హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మిస్తున్న ఈ చిత్రంలో హీరోయిన్‌గా 'బేబి' మూవీ ఫేమ్ వైష్ణవి చైతన్య నటిస్తున్నారని మేకర్స్ తెలిపారు.

ఆటలు

సఫారీకి దాసోహం

- ఇన్నింగ్స్ తేడాతో భారత్ పరాజయం
- తొలి టెస్టులో దక్షిణాఫ్రికా గెలుపు

మూడు రోజుల్లోనే ముగిసిన ముచ్చట

32 ఏండ్ల నిరీక్షణకు తెరదించే జట్టు అనుకుంటే.. మూడు రోజుల్లోనే చేతులెత్తేసింది. వర్షం అంతరాయం కలిగించిన మ్యాచ్‌లో ఆఖరు వరకైనా పోరాటం చేయకుండానే సఫారీకి సరెండర్ అయ్యింది. తొలి ఇన్నింగ్స్‌లో 163 పరుగుల లోటుతో రెండోసారి బ్యాటింగ్‌కు వచ్చిన రోహిత్‌సేన.. ఆ లోటూ భర్తీ చేయలేకపోయింది. 34.1 ఓవర్లలో 131 పరుగులకే కుప్పకూలింది. ఇన్నింగ్స్ 32 పరుగుల తేడాతో సెంచూరియన్ టెస్టులో దారుణ పరాజయం చవిచూసింది. రెండు మ్యాచుల టెస్టు సిరీస్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రెండో టెస్టు కేప్‌టౌన్‌లో జనవరి 3 నుంచి ఆరంభం కానుంది.

నవతెలంగాణ-సెంచూరియన్

సెంచూరియన్‌లో టీమ్ ఇండియా చేతులెత్తేసింది. పేస్ పిచ్‌పై నాణ్యమైన సఫారీ సీమర్లను ఎదుర్కొవటంలో దారుణంగా విఫలమైంది. వరుసగా రెండు ఇన్నింగ్స్‌ల్లో భారత బ్యాటర్లు వైఫల్యం చెందారు. సఫారీ పేసర్లు అంచనాల మేరకు చెలరేగటంతో తొలి టెస్టులో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో టీమ్ ఇండియా 34.1 ఓవర్లలోనే కుప్పకూలింది. 131 పరుగులకే ఆలౌటైన రోహిత్ సేన.. తొలి ఇన్నింగ్స్ లోటును సైతం అధిగమించలేదు. దక్షిణాఫ్రికా మరోసారి బ్యాట్ పట్టే అవసరం లేకుండానే పేసర్లు అపూర్వ విజయాన్ని అందించారు. విరాట్ కోహ్లి (76, 82 బంతుల్లో 12 ఫోర్లు, 1 సిక్స్) అర్థ సెంచరీతో మెరిసినా.. సహచర బ్యాటర్లు ఎవరూ సహకారం అందించలేదు. కెప్టెన్ రోహిత్ శర్మ (0), యశస్వి జైస్వాల్ (5), శ్రేయస్ అయ్యర్ (6), కెఎల్ రాహుల్ (4), అశ్విన్ (0)లు విఫలమయ్యారు. సఫారీ అరంగ్రేట పేసర్ బర్గర్ (4/33) నాలుగు వికెట్లతో చెలరేగాడు. తొలి ఇన్నింగ్స్ శతక హీరో డీన్ ఎల్గర్ (185, 287 బంతుల్లో 28 ఫోర్లు) మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు.



జాన్సెన్ మెరుపులు..: ఓవర్‌నైట్ స్కోరు 256/5తో మూడో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన సఫారీలు.. భారీ స్కోరు సాధించారు. డీన్ ఎల్గర్ (185) భారీ శతకంతో మెరువగా.. టెయిలెండర్లు భారత్‌కు అసలైన పంచ్ ఇచ్చారు. వికెట్ కీపర్ బ్యాటర్ డెవిడ్ (56, 87 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్థ సెంచరీతో కదం తొక్కాడు. బ్యాటింగ్ లైనప్ పెవిలియన్‌కు చేరినా.. టెయిలెండర్ మార్కో జాన్సెన్ (84 నాటౌట్, 147 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్) అజేయ అర్థ సెంచరీతో అదరగొట్టాడు. దీంతో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 408 పరుగులు చేసింది. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా (4/69) నాలుగు వికెట్లు పడగొట్టాడు. మహ్మద్ సిరాజ్ (2/91) రాణించాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 245 పరుగులు చేయగా.. సఫారీలు 163 పరుగుల భారీ ఆధిక్యం సాధించారు.

పేకమేడలా.. : రెండో ఇన్నింగ్స్‌లో భారత్ దారుణ వైఫల్యం చెందింది. కెప్టెన్ రోహిత్ (0), ఓపెనర్ యశస్వి (5)తో మొదలైన పతనం నిరాకంతంగా సాగింది. టాప్ ఆర్డర్‌లో శుభ్‌మన్ గిల్ (26), విరాట్ కోహ్లి (76) మినహా అందరూ తేలిపోయారు. శ్రేయస్ అయ్యర్ (4) సైతం పెవిలియన్‌కు చేరటంతో భారత్ 72/4తో కష్టాల్లో కూరుకుంది. కానీ కోహ్లికి తొలి ఇన్నింగ్స్ సెంచరీ స్టార్ రాహుల్ (4) తోడవటంతో భారత శిబిరంలో ఆశలు రేగాయి. రాహుల్ నిష్క్రమణ తర్వాత భారత పతనం వేగవంతమైంది. బర్గర్, జాన్సెన్, రబాడ దెబ్బకు భారత విలవిల్లాడింది. అశ్విన్ (0), ఠాకూర్ (2), బుమ్రా (0), సిరాజ్ (4)లు నిరాశపరిచారు. దీంతో మూడు రోజుల్లోనే భారత టెస్టు పోరాటానికి తెరపడింది.

స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్ : 245

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ : 408

భారత్ రెండో ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ (సి) వెర్రెనె (బి) బర్గర్ 5, రోహిత్ శర్మ (బి) రబాడ 0, శుభ్‌మన్ గిల్ (బి) జాన్సెన్ 26, విరాట్ కోహ్లి (సి) రబాడ (బి) జాన్సెన్ 76, శ్రేయస్ అయ్యర్ (బి) జాన్సెన్ 6, కెఎల్ రాహుల్ (సి) మార్క్‌రామ్ (బి) బర్గర్ 4, అశ్విన్ (సి) డెవిడ్ (బి) బర్గర్ 0, శార్దుల్ ఠాకూర్ (సి) డెవిడ్ (బి) రబాడ 2, జస్‌ప్రీత్ బుమ్రా రనౌట్ 0, మహ్మద్ సిరాజ్ (సి) వెర్రెనె (బి) బర్గర్ 4, ప్రసిద్ కృష్ణ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 8, **మొత్తం : (34.1 ఓవర్లలో ఆలౌట్) 131.**



వికెట్ల పతనం : 1-5, 2-13, 3-52, 4-72, 5096, 6-96, 7-105, 8-113, 9-121, 10-131.

బౌలింగ్ : కగిసో రబాడ 12-3-32-2, బర్గర్ 10-3-33-4, మార్కో జాన్సెన్ 7.1-1-36-3, జెరాల్డ్ కోయేట్జి 5-0-28-0.

ఫార్ములా ఈ రేసు లేనట్టేనా?!

- తెలంగాణ ప్రభుత్వంతో ఎఫ్ఐఏ ప్రతినిధుల చర్చలు
- షెడ్యూల్ ప్రకారం సాగటం కష్టమేనని అంచనా!



నవతెలంగాణ-హైదరాబాద్ : 2013 ఇండియన్ గ్రాండ్ ప్రీ రేసు అనంతరం భారత్‌లో జరిగిన ఏకైక ఎఫ్ఐఏ ఫార్ములా రేసు హైదరాబాద్ ఫార్ములా ఈ. హుస్సేన్ సాగర్ తీరాన స్ట్రీట్ సర్క్యూట్‌లో ఫార్ములా ఈ రేసును నిర్వహించారు. ఈ రేసు హైదరాబాద్ వాసులను సరికొత్త అనుభూతిని మిగిల్చగా.. నిర్వాహకులకు కాసుల పంట కురిపించింది. హైదరాబాద్ ఈ రేసు బిజినెస్‌పై ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆటోమోబైల్ అధికారికంగా ప్రకటన చేసింది. తొలుత ఎఫ్ఐఏ షెడ్యూల్‌లో హైదరాబాద్ ఈ రేసుకు చోటు దక్కలేదు. కానీ మాజీ ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ చొరవతో హైదరాబాద్ ఈ రేసును జాబితాలో చేర్చారు. షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 10న హైదరాబాద్ ఈ రేసు జరగాల్సి ఉంది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. కొత్త సర్కార్ ఇటీవల పంపిన ఓ లేఖతో హైదరాబాద్ ఈ రేసు నిర్వహణపై ఎఫ్ఐఏకు అనుమానాలు నెలకొన్నాయి. దీంతో దీనిపై స్పష్టత కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించింది.

స్పష్టత ఇవ్వండి! : 'ఫార్ములా ఈ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లు ఫిబ్రవరి 10, 2024న జరగాల్సిన హైదరాబాద్ ఈ రేసుపై 2023 అక్టోబర్ 30న రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాయి. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన సమాచారం ప్రకారం.. ఒప్పందం ప్రకారం రేసు సాగేందుకు అవకాశాలు ఉన్నాయా? లేదా? అనే అంశంపై ఎఫ్ఐఏ అత్యవసరంగా తెలుసుకోవాలని అనుకుంటుంది. లేఖలోని అంశాల ప్రకారం రేసు జరిపేందుకు ఏర్పాట్లు చేస్తారా? లేదా అనే అనుమానాలు ఉన్నాయి. ఎఫ్ఐఏ ప్రతినిధులు ఇటీవల కొత్త ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. దీనిపై చర్చలు కొనసాగుతున్నాయి' అని ఎఫ్ఐఓ ఓ ప్రకటనలో తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం ఈ రేసు నిర్వహణపై ఆసక్తి చూపకపోతే.. భారత్ ప్రతిష్టాత్మక ఎఫ్ఐఏ ఏటీబీ రేసు ఆతిథ్య హక్కులు చేజార్చుకునే ప్రమాదం ఉంది.



ఇంటర్ డిస్ట్రిక్ ఫెన్సింగ్ టోర్నీ

- జనవరి 7న రాష్ట్ర జట్టు ఎంపిక

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర 4వ సీనియర్ అంతర్ జిల్లాల ఫెన్సింగ్ చాంపియన్‌షిప్ జనవరి 7, 2024న జరుగనుంది. జనవరి 28 నుంచి గువహటి వేదికగా సీనియర్ నేషనల్ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్స్ జరుగనుండగా.. ఆ టోర్నీలో పాల్గొనే రాష్ట్ర జట్టును జనవరి 7న ఎంపిక చేయనున్నారు. శివరాంపల్లిలోని రాఘవేంద్ర మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు వేదికగా నిలువనుంది. 2014 జనవరి 1 తర్వాత జన్మించిన ఫెన్సర్లు (కనీస వయసు 13 ఏండ్లు) ఈ టోర్నీలో పాటీపడేందుకు అర్హులు. ఫెన్సర్లు వ్యక్తిగత ఫెన్సింగ్ కిట్‌తో పోటీలకు రావాలని తెలంగాణ ఫెన్సింగ్ సంఘం కోశాధికారి సందీప్ కుమార్ జాదవ్ తెలిపారు.

పట్టుబిగించిన ఆసీస్

ప్రస్తుత ఆధిక్యం 241 పరుగులు

మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా) : పాకిస్థాన్‌తో రెండో టెస్టులో ఆస్ట్రేలియా పట్టు బిగించింది. మిచెల్ మార్ష్ (96, 130 బంతుల్లో 13 ఫోర్లు), స్టీవ్ స్మిత్ (50, 176 బంతుల్లో 3 ఫోర్లు) అర్థ సెంచరీలతో మెరవటంతో ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 187/6తో కొనసాగుతుంది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 318 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. టాప్ ఆర్డర్‌లో డెవిడ్ వార్నర్ (6), ఉస్మాన్ ఖవాజ (0), మార్నస్ లబుషేన్ (4), ట్రావిశ్ హెడ్ (0)ల వైఫల్యంతో కంగారూలు కష్టాల్లో పడ్డారు. కానీ ఓ ఎండ్‌లో స్మిత్ వికెట్ల పతనానికి అడ్డుకట్ట వేయగా.. మరో ఎండ్‌లో మార్ష్ పరుగుల మోత మోగించాడు. 16/4తో ఉన్న ఆస్ట్రేలియా స్మిత్, మార్ష్ భాగస్వామ్యంతో కోలుకుంది. ఐదో వికెట్‌కు ఈ జోడీ 153 పరుగులు జత చేసింది. స్మిత్ మరీ నెమ్మదిగా ఆడినా.. మార్ష్ లెక్క సరి చేశాడు. సెంచరీ ముంగిట మార్ష్, అర్థ సెంచరీ అనంతరం స్మిత్ నిష్క్రమించినా.. అప్పటికే ఆస్ట్రేలియా మంచి స్థితిలో నిలిచింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ 241 పరుగుల ముందంజలో కొనసాగుతుంది. మరోవైపు పాకిస్థాన్ బ్యాటర్లు ఆకట్టుకునే ప్రదర్శన చేశారు. అబ్దుల్లా షఫీక్ (62, 109 బంతుల్లో 5 ఫోర్లు), షాన్ మసూద్ (54, 76 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), మహ్మద్ రిజ్వాన్ (42) రాణించటంతో తొలి ఇన్నింగ్స్‌లో 264 పరుగులు చేసింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ బ్యాటర్ అలెక్స్ కేరీ (16 బ్యాటింగ్) అజేయంగా క్రీజులో నిలిచాడు.



లిఫ్ట్‌లో ఇరుక్కున్న అంపైర్: ఆస్ట్రేలియా, పాకిస్థాన్ రెండో టెస్టు మూడో రోజు లంచ్ సెషన్ ఆట అనూహ్యంగా ఆలస్యంగా ఆరంభమైంది. లంచ్ విరామం అనంతరం పాక్ ఫీల్డర్లు, ఆసీస్ బ్యాటర్లు సహా ఫీల్డ్ అంపైర్లు గ్రౌండ్‌లోకి చేరుకున్నారు. కానీ ఫీల్డ్ అంపైర్లు ఆటను కాసేపు నిలిపివేశారు. ఎందుకంటే థర్డ్ అంపైర్ రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్ లంచ్ ముగించుకుని తన రూమ్‌కు వెళ్తుండగా.. లిఫ్ట్‌లో ఇరుక్కున్నాడు. ప్రసారదారు వ్యాఖ్యాత సైతం అందులోనే ఉండిపోయారు. ఈ అనూహ్య పరిణామంతో బౌండరీ లైన్ వద్ద ఉన్న ఫోర్త్ అంపైర్ ఫిల్ గిలెప్సీ హుటాహుటిన థర్డ్ అంపైర్ రూమ్‌కు వెళ్లి బాధ్యతలు చూసుకున్నాడు. దీంతో లంచ్ తర్వాత ఆట మొదలైంది. పది నిమిషాల అనంతరం లిఫ్ట్ నుంచి ఇల్లింగ్‌వర్త్ బయటపడ్డారు. ఈ విషయాన్ని సీఏ, ఎంసీజీలు సోషల్ మీడియాలో పంచుకున్నాయి.

తొలి దెబ్బ ఆసీస్‌దే

భారత్, ఆసీస్ మహిళల తొలి వన్డే

ముంబయి : టెస్టు సిరీస్ ఓటమి నుంచి పుంజుకున్న ఆస్ట్రేలియా అమ్మాయిలు వైట్‌బాల్ సిరీస్‌లో శుభారంభం చేశారు. గురువారం ముంబయిలో జరిగిన తొలి వన్డేలో ఆసీస్ అమ్మాయిలు 6 వికెట్ల తేడాతో గెలుపొందారు. తొలుత టీమ్ ఇండియా అమ్మాయిలు 50 ఓవర్లలో 8 వికెట్లకు 282 పరుగులు చేశారు. జెమీమా రొడ్రిగస్ (82, 77 బంతుల్లో 7 ఫోర్లు), పూజ (62, 46 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), యస్తికా భాటియా (49, 64 బంతుల్లో 7 ఫోర్లు) రాణించారు. ఆస్ట్రేలియా అమ్మాయిలు 46.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించారు. లిచ్‌ఫీల్డ్ (78), ఎలిసీ పెర్రీ (75), తహ్లియ మెక్‌గ్రాత్ (68), బెత్ మూనీ (42)లు ఛేదనలో మెరిశారు. మూడు మ్యాచుల వన్డే సిరీస్‌లో ఆసీస్ 1-0 ముందంజలో నిలిచింది.



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.